అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

జగిత్యాల - కరీంనగర్
రాజన్న సిరిసిల్ల

డాక్టర్స్ 'డే' ప్రత్యేక సంచిక

జగిత్యాల - కరీంనగర్ - రాజన్న సిరిసిల్ల

8 పేజీలు | సోమవారం 01 జులై 2024 | www.navatelangana.com

ప్రాణదాతలు

- పుట్టుక మొదలు చనిపోయేవరకూ ప్రాణాలు కాపాడేది వైద్యుడే
- నిరంతరమూ అందుబాటులో ఉంటున్న వైద్యులు
- కరోనా విజృంభించినప్పుడూ ప్రాణాలకు తెగించి వైద్య సేవలు
- వైద్యవృత్తిలో వ్యక్తిగత జీవితం, కుటుంబానికి కొందరు దూరమే!
- నేడు జాతీయ వైద్యుల దినోత్సవం

నవతెలంగాణ-కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి,కరీంనగర్

కన్ను తెరిస్తే జననం.. కన్ను మూస్తే మరణం.. జీవితం రెప్పపాటే అయినా మనిషి ఆయుష్షు వందేండ్లు. పుట్టుక మొదలు చనిపోయే వరకూ మనిషి ఎదుర్కొనే మానసిక, శారీరక ఇబ్బందులు అన్నీ ఇన్నీకావు. ప్రాణాలు కాపాడేది వైద్యం. అందుకే వైద్యం చేసేవారిని సాక్షాత్తు నారాయణుడితో పోలుస్తారు. ప్రాణదాతగా గౌరవిస్తారు. మృత్యుఒడిలోకి చేరే వారికి సైతం వైద్యులు ప్రాణం పోస్తారు. ఆధునిక వైద్యశాస్త్రంలో జరుగుతున్న నూతన ఆవిష్కరణలతో వైద్యులు ఎన్నో అద్భుతాలు చేస్తున్నారు. వైద్యం వ్యాపారంగా మారిపోయిన ఈ రోజుల్లో కూడా ఆదర్శప్రాయమైన డాక్టర్లు కూడా ఉన్నారు. నేడు వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం...

'వైద్యో నారాయణో హరి' వైద్యున్ని సాక్షాత్తు నారాయణ స్వరూపంగా భావించే సంస్కృతి మనది. కరోనా వైరస్ కట్టడిలో వైద్యులు అహర్నిశలు ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాటం చేస్తున్నారు. వారి విద్యుక్త ధర్మ నిర్వహణలో వారు కనిపించే దైవాలుగా, ప్రాణదాతలుగా ఇప్పుడు ఎందరికో అనుభవపూర్వకంగా బోధనపడుతున్నది. 1 జులై 1882లో జన్మించి 80వ ఏట అదే తేదీన తనువు చాలించిన సుప్రసిద్ధ వైద్యుడు డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ గౌరవార్థం 'వైద్యుల దినోత్సవం' దేశంలో 1991 నుంచి నిర్వహించుకుంటున్నాం. నిత్యం ప్రజల ఆరోగ్యం

మిగతా 2 లో...



వానకాలం.. జరభద్రం

- అప్రమత్తతోనే సీజనల్ వ్యాధులు దూరం
- ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సాయికుమార్

నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్

వేసవి నుంచి వర్షాకాలం వచ్చే సరికి వాతావరణ మార్పుల కారణంగా చిన్న పిల్లలు, వృద్ధులకు సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. వర్షాకాలంలో పిల్లలు అనారోగ్యం బారిన పడే అవకాశాలు ఎక్కువ కాబట్టి వారిని జాగ్రత్తగా చూసుకోవాలి. పిల్లలు తినే ఆహారం దగ్గర నుంచి వేసుకునే బట్టల వరకు పలు జాగ్రత్తలు తప్పనిసరి అని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. వర్షాకాలంలో నీటి కలుషితం, గాలి, దోమల బెడద కూడా పిల్లల అనారోగ్యానికి దారితీస్తుంది. జలుబు, ఫ్లూ, వైరల్ ఫీవర్, అతిసారం తదితర సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. డాక్టర్స్‌డే సందర్భంగా వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ తడక సాయికృష్ణతో నవతెలంగాణ ప్రత్యేక ఇంటర్వ్యూ..

సీజనల్ వ్యాధులు అంటే ఏమిటి?

సీజనల్ వ్యాధులు అనేది సంవత్సరంలో నిర్దిష్ట సమయాల్లో ప్రధానంగా సంభవించే అనారోగ్యాలు. వాతావరణం, ఉష్ణోగ్రత, తేమ, వైరస్, అలెర్జీ కారకాల వంటి వ్యాధి-కారకాల బారినపడి అనారోగ్యానికి గురవుతారు. ఉదాహరణకు వర్షాకాలంలో వైరల్ ఫీవర్‌లు, డెంగ్యూ, చికెన్ గున్యా కలరా తదితర రోగాలు వస్తుంటాయి..

వర్షాకాలంలో పిల్లల్లో సాధారణంగా వచ్చే వ్యాధులేమిటి?

దోమలు, గాలి, కలుషిత నీటి వల్ల వ్యాధులు వ్యాప్తి చెందుతాయి. వర్షాకాలంలో సాధారణంగా పిల్లల్లో వైరల్ ఫీవర్స్, నీటి కలుషితం వల్ల కలరా, టైఫాయిడ్, గ్యాస్ట్రోఎంటెరిటిస్, దోమల వ్యాప్తితో డెంగ్యూ మలేరియా, చికెన్ గునియా, అంతేగాక స్కిన్, కంటి ఇన్ఫెక్షన్లు సోకుతాయి.

వ్యాధులు ప్రబలకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

ఇన్ఫెక్షన్లను అరికట్టడంలో మొదటి అడుగు పిల్లలకు మంచి పరిశుభ్రత అలవాట్లను నేర్పాలి. ఎప్పటికప్పుడు చేతులు పరిశుభ్రంగా ఉంచే విధంగా చూడాలి. చుట్టూ ఉన్న పరిసరాల్లో దోమలు వ్యాప్తి చెందకుండా నీటి నిల్వలు లేకుండా చూడాలి. నీటిని ఎప్పటికప్పుడు వేడి చేసి తాగాలి. తీసుకునే ఆహారంలో కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలి. వర్షంలో బయటకు వెళ్లేటప్పుడు రైన్ కోట్ లాంటివి తీసుకెళ్లాలి. వ్యాధి బారిన పడిన పిల్లలను పాఠశాలకు పంపకుండా ఇంటి వద్దనే విశ్రాంతినివ్వాలి



అతిసార వ్యాది కలగడానికి గల కారణాలు ? లక్షణాలు ?

వర్షాకాలంలో తాగునీరు కలుషితమయ్యే అవకాశం ఎక్కువ, కలుషిత ఆహారం, నీరు తీసుకోవడం వలన అతిసార వ్యాధికి గురవుతారు. వ్యాధి లక్షణాలు వాంతులు, విరేచనాలు, తక్కువ ఉష్ణోగ్రతతో జ్వరం,రక్త విరేచనాలు, వికారం, అన్నహితం లేకపోవడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. మాములుగా ఈ జబ్బు 2-3 రోజులలో తగ్గిపోతుంది. అంతకంటే ఎక్కువగా తరచూ విరోచనాలు అయితే వైద్యున్ని సంప్రదించాలి.

మలేరియా, డెంగ్యూ జ్వరాల లక్షణాలు?

మలేరియా జ్వరం ప్లాస్మోడియం అనే మలేరియా పరాన్నజీవి వల్ల వస్తుంది. ఆడ ఎనాఫిలిస్ దోమల ద్వారా మనుషులకు వ్యాపిస్తుంది. జ్వరం, చలి విరోచనాలు, తలనొప్పి, వాంతులు తదితర లక్షణాలు కనిపిస్తాయి. డెంగ్యూ జ్వరం ఏడీస్ దోమల ద్వారా వ్యాప్తి చెందుతుంది. అధిక జ్వరం, తలనొప్పి, వాంతులు, కండరాలు, కీళ్ల నొప్పులు, చర్మపు దద్దుర్లు, రక్తస్రవం ఉంటాయి. ఆరోగ్యం మెరుగుపడటానికి సాధారణంగా రెండు నుండి ఏడు రోజులు పడుతుంది.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం..

- దోమలు కుట్టకుండా చూసుకోవాలి
- జమ్మికుంట, హుజురాబాద్ ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ అంకం సుధాకర్

నవతెలంగాణ - జమ్మికుంట



వర్షాకాలం మొదలైంది. దోమలు, ఈగలు విపరీతంగా వృద్ధి చెందే కాలమిది. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఇంటి పరిసర ప్రాంతంలో నీరు నిలువ లేకుండా చూసుకోవాలి. దోమల నివారణకు తగు చర్యలు చేపట్టాలి. ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై జమ్మికుంట, హుజురాబాద్ ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ అంకం సుధాకర్‌తో నవతెలంగాణ ప్రత్యేక ఇంటర్వ్యూ

నవతెలంగాణ : సాధారణంగా వర్షాకాలంలో వచ్చే వ్యాధులు?

ఐఎంఏ ప్రెసిడెంట్ : వర్షాకాలంలో దోమల పెరుగుదల, నీటి కాలుష్యం కారణంగా డెంగ్యూ, మలేరియా వస్తాయి. సాధారణ జలుబు, ఫ్లూ వంటి వైరల్ ఇన్ఫెక్షన్లు వ్యాధులు వస్తాయి. ఆకస్మికంగా వచ్చే ఉష్ణోగ్రతల మార్పుల కారణంగా తరచుగా వ్యాధులు వస్తాయి. బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్నవారు, ముఖ్యంగా పిల్లలకు ముక్కు కారటం, గొంతు నొప్పి, కళ్లలో నీరు కారడం, జ్వరం, చలి వంటి లక్షణాలు ఉంటాయి.

నవతెలంగాణ : ఎక్కడెక్కడ నుండి పేషెంట్లు వస్తారు?

ఐఎంఏ ప్రెసిడెంట్ : జమ్మికుంట మండలంతో పాటు పరిసర 100 గ్రామాల నుండి పేషెంట్లు వస్తుంటారు.

నవతెలంగాణ : ఈ వర్షాకాలంలో పిల్లలకు ఎలాంటి ఆహారం అందించాలి?

ఐఎంఏ ప్రెసిడెంట్ : పిల్లలకు చలి పదార్థాలు కాకుండా, వేడి వేడి ఆహారాన్ని తినిపించాలి. మినరల్ వాటర్ లేదా కాచి వడపోసిన నీటిని తాగాలి. ఆహార పదార్థాలపై ఈగలు వాడకుండా చూడాలి.

నవతెలంగాణ : అనారోగ్యానికి గురైతే?

ఐఎంఏ ప్రెసిడెంట్ : నిర్లక్ష్యం చేయకుండా వెంటనే దగ్గరలోని డాక్టర్‌ను సంప్రదించాలి. డాక్టర్ ఇచ్చిన సలహాలు, సూచనలు పాటించాలి.

నవతెలంగాణ : హుజురాబాద్, జమ్మికుంట పట్టణాలలో వ్యాధుల నిర్ధారణ పరీక్షలకు అధిక ధరలు?

ఐఎంఏ ప్రెసిడెంట్ : అలాంటిదేమీ లేదు. ప్రతి టెస్ట్‌కు ఒక రేటు ఉంటుంది అంతే తీసుకుంటారు తప్ప, ఎక్కువ తీసుకోవడానికి వీలు లేదు. తీసుకోరు.

నవతెలంగాణ : అవసరం లేకున్నా టెస్టులు చేస్తున్నారనే ఆరోపణ ఉంది?

ఐఎంఏ ప్రెసిడెంట్ : కొన్ని సందర్భాల్లో వ్యాధి నిర్ధారణ కానిదే మందులు రాయలేము. వ్యాధి నిర్ధారణ కాకుండానే మందులు రాయడం వల్ల కూడా సైడ్ ఎఫెక్ట్ వచ్చే ప్రమాదం ఉంది.

నవతెలంగాణ : తీసుకోవాల్సిన జాగ్రత్తలు?

ఐఎంఏ ప్రెసిడెంట్ : ఇతర సీజన్లతో పోలిస్తే వ్యాధులు వచ్చే అవకాశం రెట్టింపు ఉంటుంది. పెరిగిన గాలి తేమ బూజు, శిలీంద్రాలు, బ్యాక్టీరియాతో సహా సూక్ష్మజీవుల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. అలాగే ప్రమాదకరమైన సూక్ష్మజీవులు అనేక రకాల వ్యాధుల వ్యాప్తికి దారి తీస్తుంది. కాబట్టి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి. ఇంటి పరిసరాలు చుట్టూ నీటి నిలువ లేకుండా చూడాలి. దోమలు లేకుండా చూసుకోవాలి.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు

చొప్పదండి మండల వైద్యాధికారి సన్నీళ్ల రాజేష్

నవతెలంగాణ - చొప్పదండి



చొప్పదండి మండలంలో ప్రస్తుతం వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలను చేపడుతున్నాం. చొప్పదండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలను నిర్వహిస్తూ, ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమంతో అవగాహన కల్పిస్తున్నాం. ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలతో, ప్రజలకు ఇబ్బందులు లేకుండా వైద్య సేవలను అందిస్తున్నామని డాక్టర్ డే సంద ర్భంగా నవతెలంగాణకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చొప్పదండి మండల వైద్య అధికారి సన్నీళ్ల రాజేష్ తెలిపారు.

నవతెలంగాణ : సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు?

మండల వైద్యాధికారి : ప్రస్తుతం వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల మండలంలో ప్రతి మంగళవారం, శుక్రవారం ప్రత్యేకంగా డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, బ్లీచింగ్ పౌడర్ డ్రైనేజ్‌లపై చల్లుతూ, డ్రైనేజీలు శుభ్రం, నీళ్ల నిలువ ఉండకుండా చూడడం, పాత కుండలు, కొబ్బరి బొండాలు, పాత టైర్లు లేకుండా చేస్తూ ప్రత్యేక చర్యలతో ప్రజలకు వ్యాధులు ప్రబలకుండా చూస్తున్నాం. ప్రతి ఒక్కరు మరుగుదొడ్లు వాడాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచిస్తున్నాం.

నవతెలంగాణ : మందులు, సిబ్బంది కొరత ?

మండల వైద్యాధికారి : చొప్పదండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందులు, సిబ్బంది కొరత లేదు. ప్రజలకు వైద్య సేవలతో ఎప్పటికప్పుడు మందులను అందిస్తున్నాము.

నవతెలంగాణ : ఉచిత వైద్య శిబిరాలు?

మండల వైద్యాధికారి : మండలంలో ప్రతి గురువారం ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రాథమిక ఆరోగ్య సబ్ సెంటర్లలో, గ్రామపంచాయతీలో ప్రజలకు బిపి, షుగర్, చిన్నపిల్లలకు, గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నాం. మందులను పంపిణీ చేస్తూ, ప్రత్యేకమైన రోజులలో అవగాహన కార్యక్రమాలు ర్యాలీలు నిర్వహిస్తున్నాం.

నవతెలంగాణ : డెంగ్యూ, మలేరియా?

మండల వైద్యాధికారి : మండలంలో ఇప్పటివరకు డెంగ్యూ, మలేరియా, విషజ్వరాల కేసులు లేవు.

నవతెలంగాణ : కార్యక్రమాలు?

మండల వైద్యాధికారి : చొప్పదండి మండలంలో ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. 15 రోజులకు ఒకసారి హాస్పిటల్లో అన్ని రకాల వైద్య సేవల నిర్వహిస్తూ, డెంటల్, ఆయుర్వేద వైద్యాధికారి సేవలను అందిస్తున్నాం.

అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు

- గ్రామీణుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి
- వారానికి రెండు రోజులు డ్రై డేగా పాటించేలా అవగాహన
- మందుల కొరత లేకుండా వైద్య సేవలు

నవతెలంగాణ - మానకొండూరు

వర్షాకాలం వచ్చేసింది. ఈ సీజన్‌లో అంటువ్యాధులు ఎక్కువగా వచ్చే ప్రమాదం ఉంది. ప్రజలు రోగాల బారిన పడకుండా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ముందస్తు చర్యలు ప్రారంభించారు. అంటువ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అప్రమత్తమయ్యారు. ఇందుకు గ్రామాల్లో ప్రజలకు క్షేత్ర స్థాయిలో వైద్యాధికారులు అవగాహన కల్పిస్తున్నారు.

ప్రస్తుతం వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల మండలంలోని మానకొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రతి మంగళవారం, శుక్రవారం ప్రత్యేకంగా డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇంటి ఆవరణలో ఇండ్లు శుభ్రంగా ఉంచుకోవాలని, సరైన వెంటిలేషన్, ప్రతి ఒక్కరు మరుగుదొడ్లు వాడాలని, ఎప్పటికప్పుడు డ్రైనేజ్ లను శుభ్రం చేయాలని సూచిస్తున్నారు. జ్వరం, దగ్గు, జలుబుతో పాటు ఇతర అంటువ్యాధులు సోకినప్పుడు వెంటనే ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్లి వైద్యాధికారులు సూచన మేరకు మందులు వాడాలని సూచించారు. అలాగే అవసరమైన రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు.

- వేడి ఆహారపదార్థాలను మాత్రమే తీసుకోవాలి
- నిల్వ ఉంచిన పదార్థాలను తినొద్దు
- కాచి చల్లార్చిన నీటిని తాగడం ఉత్తమం
- చేతులను ఎప్పటికపుడు శుభ్రంగా కడుక్కోవాలి

అప్రమత్తంగా ఉండాలి..

డాక్టర్ అలేఖ్య, ఎంఎల్‌హెచ్‌పి అన్నారం



వర్షాకాలంలో వచ్చే వ్యాధుల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. చిన్న, చిన్న జాగ్రత్తలు పాటించి రోగాలు రాకుండా ఆరోగ్యం కాపాడుకోవచ్చు. ఇంటి పరిసర ప్రాంతాల్లో ఎక్కడ కూడా నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలి.

లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలి..

డాక్టర్ మైథిలి, ఎంఎల్‌హెచ్‌పి మానకొండూరు



ఎవరైనా అనారోగ్యానికి గురైతే వెంటనే ఆస్పత్రికి వచ్చి వైద్యులను సంప్రదించి తగు చికిత్సను తీసుకోవాలి. రోగ లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా సొంత వైద్యం కాకుండా వైద్యులను సంప్రదించి ముందస్తు చికిత్స తీసుకోవాలి.



వైద్య వృత్తి ఎంతో సంతృప్తినిస్తోంది

ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి తిరిగా ప్రాణం పోసే అరుదైన అవకాశం అందరికీ రాదు. అది మా డాక్టర్లకు మాత్రమే భగవంతుడు ఇచ్చాడు. ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంలోనే ఎంతో ఆనందం ఉంది. వైద్య వృత్తి ఎంతో సంతృప్తిని ఇస్తోంది. మళ్లీ జన్మంటూ ఉంటే వైద్యుడిగా పుట్టాలని కోరుకుంటున్నా.

డాక్టర్ జక్కని తిరుపతి, ఎండీ, జనరల్ మెడిసన్
- సురభి ప్రైమ్ హాస్పిటల్

వైద్య వృత్తి అనేది జీవితం ఇచ్చిన గొప్ప అవవకాశం



వైద్యో నారాయణో హరిః అన్నారు పెద్దలు మనిషి జీవితం చాలా విలువైనది. ఆ జీవితం సవ్యంగా గడపడానికి ఆరోగ్యం ముఖ్యం. అటువంటి ఆరోగ్యం అందించడానికి వైద్య వత్తి అనేది జీవితం ఇచ్చిన గొప్ప అవవకాశం. ఏ సమయంలో ఎవరికి ఏ అనారోగ్యమైనా వెంటనే వైద్యచికిత్సలు అందించి ప్రాణాలు నిలబెట్టేవారు వైద్యులు. ఇప్పుడు డాక్టర్లు మానవ జీవనంకోసం అహర్నిశలూ కష్టపడుతున్నారు. వ్యక్తిగత అనారోగ్యమే కాక సమాజంలో వ్యాపించే అనేక వ్యాధులను అరికట్టడానికి తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా శ్రమిస్తారు. డాక్టర్లందరికీ శుభాకాంక్షలు తెలుపడం మన కనీస ధర్మం. డాక్టర్ల సుదినం సందర్భంగా అందరికి శుభాకాంక్షలు.

డాక్టర్ బీయస్‌రావు, మాజీ ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు

వైద్యవృత్తి అంకితభావంతో కూడుకున్నది..



వైద్యవృత్తి ఎంతో అంకితభావంతో కూడుకున్నది. భారతదేశంలో వైద్యవృత్తికి ఆధ్యులు బీసీ.రాయ్. ఆయన వైద్యవృత్తిలో ఎంతో అంకితభావంతో పనిచేశారు. నిస్వార్థంగా రోగులకు సేవలు చేశారు. ఆయన ఆశయసాధనలో ఈ రోజు ప్రతి డాక్టర్ ఆయనను స్ఫూర్తిగా తీసుకోని ముందుకు వెళ్తున్నారు.

డాక్టర్ ఆర్.శివకుమార్-నరాలు,
మానసిక, సెక్స్ సమస్యల వైద్య నిపుణుడు

అరంభంలో గుర్తిస్తే ముప్పు తప్పినట్టే



కిడ్నీ వ్యాధులను ప్రారంభంలోనే గుర్తించి చికిత్స అందిస్తే నివారించవచ్చు. వేసవికాలంలో అధిక ఉష్ణోగ్రత వల్ల, కొన్ని సందర్భాల్లో ఫ్లోరైడ్ నీటిని దీర్ఘకాలికంగా తాగడంతో కిడ్నీలు చెడిపోయే అవకాశాలున్నాయి. జిల్లాలో 20శాతం మంది కిడ్నీ సంబధిత వ్యాధులతో బాధపడుతున్నారు. కిడ్నీల్లో రాళ్ల, మూత్ర సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారు. బీపీ, షుగర్‌ను నియంత్రిచకపోవడంతో కిడ్నీలపై ప్రభావం చూపుతాయి. బీపీ షుగర్‌తో బాధపడే వారు కిడ్నీ సంబంధిత రక్తపరీక్షలు చేయించుకోవాలి. ప్రతిరోజు ఐదు లీటర్ల కంటే ఎక్కువగా శుద్ధ నీటిని తాగాలి. ఇన్‌పుట్ పేషేంట్‌తో 24గంటలు వైద్య సేవలు, డయాలసిస్ సౌకర్యం నిర్ధారణ పరీక్షలు అందుబాటులో ఉంటాయి.

శరత్‌కుమార్‌రెడ్డి-నెఫ్రాలాజిస్టు, అక్షయ ఆస్పత్రి కరీంనగర్

రోగులు వైద్యుడిపై నమ్మకం ఉంచాలి



ఎంతో ఇబ్బందిగా ఉంటేనే రోగులు ఆస్పత్రికి వస్తారు. వారిని ప్రేమతో పలకరిస్తే వైద్యుడిపై భరోసా కలుగుతుంది. వారు వాడే మందుల కంటే చూసే డాక్టర్‌పై నమ్మకం ఏర్పడితే సగం వ్యాధి దూరమైనట్లే. అప్పుడే ఆస్పత్రికి వచ్చిన రోగులు పూర్తి ఆరోగ్యవంతులుగా మారి ఇంటికి వెళ్తారు.

డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎండీ జనరల్ ఫిజీషియన్, దీపిక హాస్పిటల్

నిజమైన హీరోలు వైద్యులే..



ప్రతి ఒక్కరి జీవితంలో వైద్యులు ఎల్లప్పుడూ కీలకం. మన ఆరోగ్యానికి సహాయం అవసరమైనప్పుడల్లా డాక్టర్ వద్దకు వెళ్తాము. వైద్యులు సమాజానికి అందించే సేవల గురించి ఇటీవల ప్రపంచం తెలుసుకున్నది. మేము ఐసోలేషన్‌లో ఉన్నప్పుడు, బాధిత రోగుల జీవితాల కోసం వైద్యులు పోరాడడం ఎప్పుడూ ఆపలేదు. మహమ్మారిని ఎదుర్కోవడానికి రోగులు కోలుకోవడంలో సహాయపడే ప్రయత్నంలో, వైద్యులు తమ అన్నింటినీ అందిస్తున్నారు. నిస్సందేహంగా అన్ని కాలాల్లోనూ గొప్ప హీరో వైద్యుడే.

డాక్టర్ ఎల్.రవికాంత్, ఎంఎస్ ఈఎన్‌టీ, సాయి శరణ్య & మెటా హాస్పిటల్

వైద్య సేవలు అమూల్యమైనవి..



ప్రజలకు వైద్య సేవలు అందించడంలో వైద్యులు అంకింత భావంతో పనిచేస్తారు. రోగులకు శ్రేయస్సును వైద్యులు కోరుకుంటారు. నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో వైద్యులు ముందుంటారు. ఆస్పత్రికి వచ్చిన రోగికి చికిత్స అందించి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేవరకు వైద్యులు అందించే సేవలు అమూల్యమైనవి.

ఎల్.శేషశైలజ, ఎండీ కన్సల్‌టెంట్,
డయాబెటిక్ కేర్ ఫీజిషయన్ - సాయి శరణ్య హస్పిటల్

దేశానికి ఆదర్శపాయుడు బీసీ.రాయ్



దేశంలో ఎంబీబీఎస్, పీజీ పూర్తిచేసిన మొదటివ్యక్తిగా బీసీ.రాయ్ పేరుగాంచారు. ఐఎంఏ, మెడికల్ కౌన్సిల్‌ఆఫ్ ఇండియా ఏర్పాటు చేయడంలో ప్రముఖపాత్ర పోషించారు. ఇప్పటికీ డాక్టర్ బీసీ రాయ్‌నే ఆదర్శంగా తీసుకుంటూ వైద్యవృత్తిని కొనసాగిస్తున్నాం. ఆయన పుట్టినరోజు, మరణించిన రోజు ఒకేరోజు కావడం అదే రోజున జాతీయవైద్యుల దినోత్సవం నిర్వహించుకోవడం సంతోషంగా ఉంది.

డాక్టర్ రఘురామన్, ప్రముఖ ఫిజిషియన్

పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలి



సీజనల్ వ్యాధుల రాకుండా పిల్లల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి. పీడియాట్రిక్స్, నేనటాలజీ, పీడియాట్రిక్ ఐసీయూ నెఫ్రాలజీ, యూరాలజీ వంటి చికిత్సలు అందుబాటులో ఉన్నాయి.

డాక్టర్ సతీష్‌రెడ్డి, ఎండి చిన్న పిల్లల
వైద్య నిపుణుడు, సాయి సింధు హాస్పిటల్

వైద్యం అందినప్పుడే సార్థకత



వైద్యవృత్తి ఎంతో గౌరవప్రదమైనది. ప్రతి ఉద్యోగికీ ఉద్యోగ విరమణ ఉంటుంది. కానీ వైద్యుడికి మాత్రం ఉండదు. తాను చనిపోయే వరకు వైద్యం అందిస్తూనే ఉంటారు. ప్రతి వైద్యుడు సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలి. డాక్టర్ బీసీ రాయ్‌ని ఆదర్శంగా తీసుకొని నా హాస్పిటల్‌కు వచ్చిన వారికి సేవలు అందిస్తున్నాను. అలాగే నేను పుట్టి పెరిగిన గ్రామాన్ని దత్తత తీసుకోని వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సేవలు అందించడం సంతృప్తిగా ఉంది.

డాక్టర్ వెంకట్‌రెడ్డి, ఐఎంఏ కార్యదర్శి, ప్రముఖ ఫిజిషియన్ సిటీ హాస్పిటల్

సేవచేసే అదృష్టం అందరికి రాదు



రోగులకు సేవ చేసే అదృష్టం అందరికి రాదు. వైద్య వృత్తికి ఒక ప్రత్యేక రోజు ఉండడం చాలో సంతోషకరం. ప్రజలకు ఎలాంటి వ్యాధులు వచ్చినా వైద్యం అందించి వారిని పూర్తి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడంలో వైద్యులు పాత్ర ఎనలేనిది.

డాక్టర్ సురేష్‌కుమార్ - అనస్తీషియా,
ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్ ఫిజీషియన్, కెల్విన్ హాస్పిటల్ కరీంనగర్

మానవసేవే.. మాధవ సేవ



ప్రజలకు సేవచేస్తే మాధవుడికి చేసినట్లుగా భావిస్తున్న. పేదలకు వైద్యసేవలు అందించే డాక్టర్ వృత్తిని ఎంచుకోవడం ఎంతో ఆనందంగా ఉన్నది. ఆదర్శంగా పేదలకు వైద్య సేవలు అందించేందుకు వైద్యులు ముందుకు రావాలి. బీసీరాయ్ స్ఫూర్తితోనే పనిచేసి వైద్య వృత్తికి గుర్తింపు తీసుకురావాలి. ఓ డాక్టర్‌గా కుటుంబసభ్యులకు దూరంగా ఉంటూ రోగులకు ఉత్తమ సేవలు అందిస్తున్న.

ప్రముఖ లేజర్ లాప్రోస్కోపి సర్జన్ డాక్టర్. సురేష్‌కుమార్, సన్‌షైన్ హాస్పిటల్

కేరళ ఆయుర్వేదిక్ సేవలు అందిస్తున్నాం



ప్రసిద్ధ వైద్యుడు, పశ్చిమ బెంగాల్ రెండవ ముఖ్యమంత్రి డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జయంతి, వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం ఈ రోజును జరుపుకుంటారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకోని వైద్య వృత్తి కేరళలో ఆయుర్వేదం నేర్చుకొని మా వద్ద కేరళ ఆయుర్వేద మసాజ్‌తో పాటు, నడుము నొప్పి, మోకాళ్ల నొప్పులు, పక్షవాతం, షుగర్, థైరాయిడ్, హర్మోన్స్, పిరియడ్స్‌కు ఆయుర్వేద చికిత్స అందిస్తున్నాం. ఫిజీయోథెరఫీ సేవలు కూడా అందిస్తున్నాం.

యమున, ఓం కాలబైరవ
కేరళ ఆయుర్వేదిక్ క్లినిక్

వైద్యవృత్తి చాలా గొప్పది..



కరోనా వైరస్ సోకిన వారిని వాచికి చికిత్స అందించాలంటే ఎన్ని జాగ్రత్తలు తీసుకోవాలో వైద్యులకు కత్తిమీద సాములాంటింది. ఇలాంటి పరిస్థితిల్లో వైద్యులు ముందుండి సేవలు చేశారు. ప్రాణాలు కాపాడే వైద్య వృత్తి చాలా గొప్పది.

డాక్టర్ ఎనమల శ్రీదేవి, ప్రసూతి,
స్త్రీల వైద్య నిపుణురాలు రోహన్ ఆస్పత్రి

వైద్యంతోపాటు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు..



వైద్యంతో పాటు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టడం ఆనందంగా ఉంది. ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాం. వైద్య వృత్తిలో ఉండి ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నాం. ఆదర్శంగా పేదలకు వైద్య సేవలు అందించేందుకు వైద్యులు ముందుకు రావాలి. బీసీరాయ్ ఆశయసాధనలో ఈ రోజు ప్రతి డాక్టర్ ఆయనను స్ఫూర్తిగా తీసుకోని ముందుకెళ్లాలి.

పోలాస రాంకిరణ్- ఐఎంఏ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు, సాయిరాజ్ దయాగ్నోస్టిక్ సెంటర్

వ్యాధుల కాలం.. అప్రమత్తంగా ఉండాలి

- **పరిశుభ్రత ఎంతో ముఖ్యం..**
- **అనారోగ్యానికి గురైతే వైద్యుడిని సంప్రదించాలి**
- **జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సుజాత**

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

వర్షాకాలంలో డెంగ్యూ మెదడువాపు, మలేరియా జ్వరం, తదితర వ్యాధులు భయపెడుతుంటాయి. కలుషితమైన నీరు, దోమలు, అపరిశుభ్రమైన వాతావరణం వల్ల వ్యాధులు ప్రబలుతాయి. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్న వ్యాధులు ప్రభలే అవకాశముంది. ఆకుకూరలు శుభ్రంగా ఉండేవి కొనండి. నీళ్లతో బాగా కడగండి. చేతుల శుభ్రత అతి ముఖ్యం. ఇంటి పరిసరాలలో దోమలు ఉత్పత్తి కాకుండా నిల్వనీరు ఉండనీయొద్దు. ఉదయం, సాయంత్రం దోమల ఉధృతి అధికంగా ఉంటుంది. అవి ఇంట్లోకి రాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాలి. చిన్నపాటి జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చని కరీంనగర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత అన్నారు. సీజనల్ వ్యాధులపై డాక్టర్ సుజాతతో నవతెలంగాణ ఇంటర్వ్యూ.



నవతెలంగాణ : జిల్లాలో ఎన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయి?

డీఎంహెచ్‌ఓ : జిల్లాలో 18 ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, అర్బన్‌లో 6, ఉప కేంద్రాలు 139 ఉన్నాయి. వీటి ద్వారా గ్రామీణ, పల్లె ప్రజలతో పాటు పట్టణ ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నాం.

నవతెలంగాణ : జిల్లాలో 24 గంటల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఎన్ని ఉన్నాయి.?

డీఎంహెచ్‌ఓ : జిల్లాలో 7 ప్రాథమిక కేంద్రలు 24/7 సేవలు అందిస్తున్నాయి. చల్లూరు, గంగాధర, గుండి, శంకరపట్నం, వెల్ది, వావిలాల, వీణవంకలో ఉన్నాయి.

నవతెలంగాణ : కరీంనగర్‌లో ఆరోగ్య కేంద్ర వివరాలు ?

డీఎంహెచ్‌ఓ : కరీంనగర్ నగరంలో కట్టారాంపూర్, సప్తగిరి కాలనీ, బుట్టిరాజారామ్ కాలనీ, విద్యానగర్, మోహతాజుఖాన్, హౌసింగ్ బోర్డు కాలనీలో ప్రాథమిక పట్టణ ఆరోగ్య కేంద్రాలున్నాయి. వీటి ద్వారా వందలాది మంది ఆరోగ్య సేవలు పొందుతున్నారు.

నవతెలంగాణ : ఆస్పత్రుల్లో ప్రసవాలు?

డీఎంహెచ్‌ఓ : జిల్లా కలెక్టర్ ప్రతి శుక్రవారం జిల్లాలోని వైద్య అధికారులు, ఐసీడీఎస్ అధికారులు, పర్యవేక్షక సిబ్బందితో సంయుక్త సమావేశాలు నిర్వహిస్తున్నారు. మాతా శిశు సంరక్షణకు, సిజేరియన్ కాన్పులకు తగ్గించుటకు కృషి చేస్తున్నారు. గతేడాది 2023 మార్చి నుంచి ఈ ఏడాది మే వరకు ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రుల్లో 17087 ప్రసవాలు జరిగాయి. ప్రభుత్వ ఆస్పుత్రుల్లో 10733 ప్రసవాలు జరగగా నార్మల్ డెలివరీలు 3689 చేశారు.

నవతెలంగాణ : సీజినల్ వ్యాధులు రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు?

డీఎంహెచ్‌ఓ : ప్రతి శుక్రవారం డ్రైడేగా నిర్వహించి పారుశుధ్య పనులు చేపడుతున్నాం. మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు రాకుండా చర్యలు చేపడుతున్నాం. దోమలతో డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా, ఫైలేరియా, జికా వైరస్, మెదడువాపు తదిదర వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. దోమల నివారణ, నిల్వనీటిలో సంతానోత్పత్తి నిరవాణకు మందులు పిచికారీ చేయిస్తాం. స్థానిక సంస్థల అధికారులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతాం. ఎవరికివారు తమ ఇంటి ఆవరణ, పరిసరాలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. కొబ్బరి చిప్పలు, ఇనుప డబ్బాలు, పగిలిన పూలకుండీలలో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

నవతెలంగాణ : ప్రజలకు సూచనలు?

డీఎంహెచ్‌ఓ : ఎలాంటి జ్వరమైనా అశ్రద్ధ చేయకుండా ముందుగా వైద్యుడిని సంప్రదించాలి. దోమల నివారణకు కాయిల్స్, లిక్విడ్ వేపరైజర్ల కన్నా దోమ తెరలను వినియోగిస్తే మంచి ఫలితం ఉంటుంది. పరిసరాలను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. వానకాలంలో అప్రమత్తంగా ఉండాలి.



Happy Doctor's Day
వైద్యులకు, వైద్య సిబ్బందికి
జాతీయ వైద్య దినోత్సవ
శుభాకాంక్షలు
ఏ రోజు అయితే
ఎవరికీ సహాయం చేయమో
ఆ రోజు వృధా
DAY SPENT IN NOONES HELP IS DAY WASTED
మీ శ్రేయోభిలాషి-కరీంనగర్



1st JULY
ఆపద సమయంలో కూడా నిస్వార్ధంగా సేవలందిస్తూ తమ ప్రాణాలను
పణంగా పెట్టి మరీ భాధ్యత నిర్వర్తిస్తున్న ప్రాణదాతలు
డాక్టర్లందరికీ
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
మీ శ్రేయోభిలాషి - కోరుట్ల, జగిత్యాల జిల్లా



డాక్టర్స్ 'డే' శుభాకాంక్షలతో..
డా॥ జడల శ్రీనివాస్
Orthopaedic surgeon
జమ్మికుంట, కరీంనగర్ జిల్లా
డా॥ జడల శ్రీదేవి
Gynaecologist
జమ్మికుంట, కరీంనగర్ జిల్లా



దేవుడు తరువాత దేవుడు
డాక్టర్ అంటారు
అలాంటి డాక్టర్స్ అందరికీ
డాక్టర్స్ 'డే'
శుభాకాంక్షలతో..
డా॥ ఈదులకంటి అనిల్‌కుమార్
వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, రామడుగు
కరీంనగర్ జిల్లా


1 JULY
తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, విపత్కర పరిస్థితుల్లో
వైద్య సేవలు అందిస్తూ, ప్రజల ప్రాణాలను కాపాడేందుకు కృషిచేస్తున్న
వైద్యులందరికి డాక్టర్స్ డే
సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ,
మీ శ్రేయోభిలాషి-మెట్‌పల్లి
జగిత్యాల జిల్లా


డాక్టర్స్ 'డే' శుభాకాంక్షలు
Happy Doctor's Day
వైద్యం అంటే ఒక వృత్తిగా కాకుండా
మనుషుల్ని బ్రతికించే ఓ మహాశక్తిగా
ప్రజలకు సేవ చేస్తున్న వైద్యులకు
డాక్టర్స్ 'డే' శుభాకాంక్షలు
మీ శ్రేయోభిలాషి
కథలాపూర్, జగిత్యాల జిల్లా


#NationalDoctorsDay
కరోనా విపత్తులో ముందుండి
పోరాడిన వైద్యులను గౌరవిద్దాం, వారికి సహకరిద్దాం.
వైద్యులందరికీ జాతీయ వైద్యుల దినోత్సవ
శుభాకాంక్షలు
మీ శ్రేయోభిలాషి-జగిత్యాల


డాక్టర్స్ డే
శుభాకాంక్షలు!
జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా
ప్రజలకు వైద్య సేవలందిస్తోన్న
డాక్టర్లకు డాక్టర్స్ 'డే' శుభాకాంక్షలు
NATIONAL
DOCTORS'
DAY
మీ శ్రేయోభిలాషి
జగిత్యాల


Wishing all doctors a
very happy
National
DOCTOR'S
DAY
వైద్యం అంటే ఒక వృత్తిగా కాకుండా
మనుషుల్ని బ్రతికించే ఓ మహాశక్తిగా
ప్రజలకు సేవ చేస్తున్న వైద్యులకు
డాక్టర్స్ 'డే' శుభాకాంక్షలు
మీ శ్రేయోభిలాషి జగిత్యాల

నవతెలంగాణ

ప్రాణం పోస్తున్న డాక్టర్‌కి సెల్యూట్

నవతెలంగాణ-రాయికల్

మీరు గుండె మీద స్టెత్ పెట్టినప్పుడు మందు చీటీ రాసినప్పుడు, సూది మందు వేసినప్పుడు, ఎక్స్-రేని చూసినప్పుడు, ఆపరేషన్ బల్ల మీద మరేం పర్వాలేదు అన్నప్పుడు డిశ్చార్జ్ అవుతుండగా జాగ్రత్తగా ఉండు అని ఇతవు చెప్పినప్పుడు పెద్దలు వైద్యం నారాయణం హరి అని ఎందుకన్నారో అర్థమవుతుంది. దేవుడు కరుణ మాత్రమే చూపుతాడు, వైద్యం మాత్రం మీరే చేసి ప్రాణం పోయాలి. గత కరోనా కాలంలో మనుషుల కోసం ప్రాణాలు అర్పించిన డాక్టర్లను తలచుకుంటూ ప్రాణం పోస్తున్న డాక్టర్లకు సెల్యూట్ చెబుతూ థాంక్యూ డాక్టర్..

ఇవాళ మనమందరం తిరుగుతున్నామన్న ప్రాణాలతో ఉన్నామన్న ఈ క్షణాన నవతెలంగాణ పేపర్ చదువుతున్నామన్న మనకు ఎవరో ఒక డాక్టర్ జన్మించడానికి సహాయం చేయడం వల్లే, బాల్యంలో, ఎదిగిన వయసులో జ్వరాలు వచ్చిన, వాంతులు వచ్చిన, విరేచనాలు అయినా, ఆడుకుంటూ కింద పడ్డ, బండి మీద నుంచి పడి కాలు విరిగగొట్టుకున్న, కంటి నొప్పి వచ్చినా, పంటి నొప్పి వచ్చినా, ఒంటిమీద ఏదో మచ్చ వచ్చిన డాక్టర్ మనకు మందు చీటీ రాసి ఆ సమస్యను దూరం చేయడం వల్లే...

మనలో కొందరు నాస్తికులుగా ఉండవచ్చు, జీవితంలో ఒక్కసారి కూడా గుడి, మసీదు, చర్చి మెట్లు కూడా ఎక్కలేకపోయి ఉండవచ్చు... కానీ ఆ నాస్తికులు కూడా ఏదో ఓ సందర్భంలో హాస్పిటల్ మెట్లు ఎక్కకుండా జీవితాన్ని దాటలేరు. వైద్యుడు లేని చోటును చప్పున వదిలిపెట్టాలని శతకకారుడు చెప్పాడు. మనిషి నివసించాలంటే వైద్యులు ఉండాలి మంచి వైద్య సదుపాయం అందుబాటులో ఉన్న ఊరే అభివృద్ధి చెందే ఊరు ప్రజలు వచ్చి స్థిరపడే ఊరు. నేడు డాక్టర్స్ డే సందర్భంగా పలువురు వైద్యులు తమ మనోభావాలను నవతెలంగాణతో పంచుకోవడం జరిగింది.

సామాజిక సేవలో నేటికీ ముందుంటాను

డాక్టర్ తేజస్విని, ఎం.బి.బి.ఎస్,ఎం.ఎస్ (సివిల్ అసిస్టెంట్ సర్జన్, ప్రభుత్వ ఆసుపత్రి,రాయికల్)



మాది మధ్యతరగతి కుటుంబం, అమ్మ గృహిణి, నాన్న గోల్డ్ స్మిత్ 01 జనవరి 2023లో రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రిలోనే నా మొదటి పోస్టింగ్.

వైద్యురాలిగా ఎక్కువగా పాయిజనింగ్, పాము, తేలు కాటు కలిగిన రోగులకు మనోధైర్యాన్ని కల్పిస్తూ చికిత్స అందించాల్సి ఉంటుంది. ఇలాంటి కేసుల్లో సాధ్యమైనంత త్వరగా ఆసుపత్రికి చేరుకుంటే చికిత్స అందించి ప్రాణాపాయం నుండి కాపాడగలిగిన వారము అవుతాము. రోగుల ప్రాణాలను కాపాడిన సందర్భాల్లో ఉన్న ఆనందం కంటే ఆసుపత్రికి ఆలస్యంగా చేరుకొని ప్రాణాలు కోల్పోయిన సందర్భాల్లో చాల బాధ కలుగుతుంది.

మా నాన్నే నా రోల్ మోడల్

డా. అందె ఉదయ్ కుమార్,ఎం.బి.బి.ఎస్ (సివిల్ అసిస్టెంట్ సర్జన్ -ప్రభుత్వ ఆసుపత్రి,రాయికల్)



మాది మధ్యతరగతి కుటుంబం అమ్మ గృహిణి, నాన్న ఆర్.ఎం.పీ, నా చిన్నతనంలో నాన్న చేసిన సేవలను రోగుల బంధువులు నాతో పంచుకునే వారు.చిన్న తనంలోనే నన్ను అందరూ డాక్టర్ ఉదయ్ అని పిలిచే వారు. సమాజంలో నాన్నకు ఇస్తున్న గౌరవన్ని చూసి నేను కూడా డాక్టర్ కావాలనే లక్ష్యంతో 2020 సంవత్సరంలో చదువు పూర్తి చేసుకుని.2021 సంవత్సరంలో మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగం సాధించాను.అక్కడ విధి నిర్వహణలో భాగంగా 15 రోజులు 24 గంటలు రోగులకు అందుబాటులో ఉంటూ ఆక్సిడెంట్, పక్షవాతం, షుగర్, బి. పి,పాయిజన్, పలు శస్త్ర చికిత్సల వంటి కేసుల్లో రోగులకు దగ్గరుండి జాగ్రత్తగా వైద్య సేవలు అందిచేవాడిని.గత సంవత్సర కాలంగా రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు అందిస్తూ,ఉద్యోగ సమయం పూర్తి అవగానే శ్రీ సత్య ఆసుపత్రిలో మండల ప్రజలకు అందు బాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్నాను.

ఏ రోజు మనోధ్యైర్యాన్ని కోల్పోలేదు

డా.సి.హెచ్. రమేష్ (ఈ.ఎన్.టి-ప్రత్యేక వైద్యులు,ప్రభుత్వ ఆసుపత్రి రాయికల్)

తల్లి: సత్తమ్మ

తండ్రి: భీమయ్య



మాది పేద కుటుంబం, తండ్రి సెంట్రింగ్ పని, తల్లి బీడీలు చుడుతుండేది నేను ఇంటర్ చదువుతుండగానే చెల్లెలు ఆక్సిడెంట్‌లో చనిపోయింది. ఎం.బి.బి.ఎస్ చదివేప్పుడు అక్కయ్య అనారోగ్యంతో మరణించింది.నా చిన్నతనం నుండి ఆర్థిక ఇబ్బందులు అడ్డువచ్చిన మా నాన్న కోరికతో డాక్టర్ చదవాలని 2002 సంవత్సరంలో ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఫ్రీ సీటు సాధించాను. పట్టుదలతో .ఎం.బి.బి.ఎస్ పూర్తి చేసాను. 2018 సంవత్సరంలో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ.ఎన్.టి వైద్యులుగా ఉద్యోగం సాధించాను. కరోనా కష్టాల్లో సైతం రోగులకు బ్లాక్ ఫంగస్ వంటి ఆపరేషన్‌లు చేశాను. పేద రోగులకు సేవ అందించాలనే ఉద్దేశ్యంతో సొంత ఖర్చుతో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి ఎండోస్కోపి కెమెరా, పరికరాలు అందించాను.వైద్యులుగా ప్రస్తుతం రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు కొనసాగిస్తున్నాను.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- **మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం**

వైద్యాధికారి మౌనిక



నవతెలంగాణ-మల్యాల

వాతావరణంలో మార్పులు చెందడం వల్ల ఇన్ని రోజులు వేడి నుంచి ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల వాతావరణ మార్పులతో ఎక్కువ శాతం జబ్బుల బారిన పడే అవకాశం ఉంది కనుక ప్రతి ఒక్కరూ తీసుకోవలసిన జాగ్రత్తలను మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మౌనిక తెలిపారు.

డాక్టర్స్ డే సందర్భంగా వారు నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదముంది. వాతావరణ మార్పుల వల్ల వివిద రకాల వైరస్లు విజంభిస్తాయి. వర్షాలు కురియగానే కొత్తనీరు పాత నీరు కలుస్తాయి. పరిసరాలు అపరిశుభ్రంగా మారడం వల్ల ఈగలు, దోమలు, ఇతర క్రిమికీటకాలు వ్యాప్తి చెందుతాయి. ముఖ్యంగా నీరు నిల్వ ఉండడం వల్ల దోమల లార్వా ద్వారా దోమలు పునరుత్పత్తి జరుగుతుంది. దోమల వల్ల మెదడువ్యాపుతో పాటు డెంగ్యూ జ్వరం వస్తుంది. డెంగ్యూ జ్వరం వచ్చేందుకు కారకమైన దోమల్ని నివారించడానికి చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా పట్టణాలు, గ్రామాల్లో పరిసరాల్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి. చెత్తచెదారం నిల్వ ఉండకుండా శుభ్రం చేసు కోవాలి. మురుగునీరు నిల్వ ఉండడం వల్ల దోమలు వృద్ధి చెందుతాయి. మురికికాల్వల్ని ఎప్పటికప్పుడు శుభ్రపర్చుకోవాలి. నీటి తొట్లు, కొబ్బరిబొండాలు, ఇతర పాత్రల్లో నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు వాటి గుడ్లు పెడతాయి. వాటికి అవకాశం ఇవ్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. దోమల నివారణ కోసం తరచూ మందుల్ని పిచికారి చేసుకోవాలి. తాగేనీరు కూడా కలుషితం అవుతుంది. అందుకే తాగేనీటిని వేడి చేసుకొని తాగడం మంచిది. ఆహార పదార్థాలపై పైకప్పు ఉండేలా చూడాలి. వేడి వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలి. కూరగాయలు, ఇతర ఆహార పదార్థాలను శుభ్రంగా కడుకొని వండుకోవాలి.ఇంట్లో తీసుకునే ఆహారమే కాకుండా బయట తినే ఆహార పదార్థాల విషయంలోనూ జాగ్రతలు పాటించాలి. హోటళ్ళ,ఇతర వీధి వ్యాపారాల వల్ల పానీపూరి, మిర్చి ఇతర తినుబండారాలను తీసుకోకుండా ఉంటే మంచిది. వర్షాకాలంలో ఆహార పదార్థాల తయారీలో శుభ్రమైన రక్షిత మంచినీటిని వినియోగించే అవకాశాలుండవు. కలుషితమైన ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల జీర్ణకోశపరమైన వ్యాధులు వస్తాయి. డయేరియా, వాంతులు ప్రబలుతాయి. అనారోగ్యకరమైన సమస్య తలెత్తిన వెంటనే వైద్యుల్ని సంప్రదించాలి. వైద్యులు సూచనల మేరకు తగిన జాగ్రతలు తీసుకోవడం పాటు మందులు వాడాలి. ముఖ్యంగా డెంగ్యూ విషయంలో దోమల నివారణ కోసం తగిన జాగ్రతలు తీసుకునే విషయంలో వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సామూహికంగా జాగ్రతలు పాటించాలి. డెంగ్యూ జ్వరం వస్తే లక్షణాలు కనిపించడానికి నాలుగైదు రోజులు పడుతుంది. అశ్రద్ధ చేయడం మంచిదికాదు. వెంటనే వైద్యుల్ని సంప్రదించి వైద్యం పొందాలి. లేదంటే ప్లేట్లెట్స్ పడిపోయి ప్రాణాప్రాయ పరిస్థితి ఏర్పడే అవకాశాలున్నాయి. చిన్న పిల్లలు, వద్దులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారి విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలి. డెంగ్యూ దోమ కాటుకు గురవ్వడం జరిగితే శరీరంలో ఇతర అవయవాళ్లపై ప్రభావం పడుతుంది.

రోగికి వైద్యంపై నమ్మకం కలిగించాలి



ఆస్పత్రికి వచ్చిన రోగిని డాక్టర్ పరీక్షించి ధైర్యం చెప్పాలి. అప్పుడే అతనికి ఏం కాదనే నమ్మకం కలుగుతుంది. మనిషికి పునర్జన్మ ప్రసాదించే వైద్యుడిని భగవంతుడిలా భావిస్తారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా సేవాభావంతో పనిచేయాలి. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను నెరవేరిస్తే చాలు అందరికీ మేలు జరగుతుంది.

-డాక్టర్ జి నవీన్ కుమార్
ఎమ్మెస్ ఆర్థోపెడిక్ సర్జన్

ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన సేవలు



ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలందుతున్నాయని ఎం.డి.డెర్మటాలజిస్ట్, వైద్య, ఆరోగ్య శాఖ జగిత్యాల జిల్లా ఉప వైద్యాధికారి డా.ఎన్.శ్రీనివాస్ అన్నారు. డాక్టర్స్ దినోత్సవం సందర్భంగా వారు నవతెలంగాణతో మాట్లాడుతూ జిల్లాలో మెరుగైన అత్యాధునిక వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఆస్పతుల్ని ఆధునీకరించిందన్నారు. జిల్లా కేంద్ర, నియోజకవర్గ కేంద్రాల్లోని ఆస్పత్రులతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కూడా ప్రభుత్వం అత్యాధునిక వైద్య సేవలు అందించేలా తీర్చిదిద్దబడ్డాయన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు వైద్య సేవలు అందుతున్నాయన్నారు.

డెంగ్యూ జ్వరంతో జర జాగ్రత్త

డెంగ్యూ జ్వరం అనేది బాధాక రమైన, బలహీనపరిచే దోమల ద్వారా సంక్రమించే వ్యాధి. రెండవ సారి డెంగ్యూ వైరస్ సోకిన వ్యక్తు లు తీవ్రమైన వ్యాధిని అభివృద్ధి చేసే ప్రమాదం చాలా ఎక్కువ. డెం గ్యూ జ్వరం లక్షణాలు అధిక జ్వ రం, దద్దుర్లు, తలనొప్పి, కండ రాలు, కీళ్ల నొప్పులు.. కొన్ని తీవ్ర మైన కేసులు రక్తస్రావం, షాక్కు దారితీస్తాయి.ఇది ప్రాణాంతక‌మవుతుంది.

డెంగ్యూ జ్వరంకు కారణం...

డెంగ్యూ జ్వరం నాలుగు దగ్గరి సంబంధం ఉన్న డెంగ్యూ వైరస్ లలో ఏదైనా ఒక దాని వల్ల వస్తుంది. ఈ వైరస్‌లు వెస్ట్ నైల్ ఇన్ఫెక్షన్ మరియు ఎల్లో ఫీవర్‌కి కారణమయ్యే వైరస్ లకు సంబంధించినవి.డెంగ్యూ సోకిన వ్యక్తి చుట్టూ ఉండటం ద్వారా మీరు డెంగ్యూ జ్వరం పొందలేరు. డెంగ్యూ జ్వరం దోమల కాటు ద్వారా వ్యాపిస్తుంది. డెంగ్యూ సోకిన వ్యక్తిని కుట్టిన దోమ మరొక వ్యక్తిని కుట్టినప్పుడు, వైరస్ ఆ వ్యక్తి రక్తప్రవాహంలోకి ప్రవేశించి ఇన్ఫెక్షన్ కలిగిస్తుంది. మీరు డెంగ్యూ జ్వరం నుండి కోలుకున్న తర్వాత, మీకు సోకిన వైరస్‌కు దీర్ఘకాలిక రోగనిరోధక శక్తి ఉంటుంది. భవిష్యత్తులో ఇతర మూడు రకాల వైరస్ ద్వారా మళ్లీ సోకవచ్చును దీని అర్థం. మీకు రెండవ, మూడవ లేదా నాల్గవ సారి డెంగ్యూ జ్వరం ఉంటే, తీవ్రమైన డెంగ్యూ జ్వరం వచ్చే ప్రమాదం పెరుగుతుంది.

డెంగ్యూ జ్వరం లక్షణాలు

లక్షణాలు, సాధారణంగా సంక్రమణ తర్వాత నాలుగు నుండి ఆరు రోజుల నుండి ప్రారంభమై పది రోజుల వరకు ఉంటాయి:

ఆకస్మిక అధిక జ్వరం(105 డిగ్రీలు), తీవ్రమైన తలనొప్పి, కళ్ళు వెనుక నొప్పి, తీవ్రమైన ఉమ్మడి మరియు కండరాల నొప్పి ,అలసట,వికారం,వాంతులు అవుతున్నాయి,అతిసారం, చర్మంపై దద్దుర్లు(ఇది జ్వరం ప్రారంభమైన రెండు నుండి ఐదు రోజుల తర్వాత కనిపిస్తుంది)తేలికపాటి రక్తస్రావం (ముక్కు రక్తస్రావం, చిగుళ్లలో రక్తస్రావం లేదా సులభంగా గాయాలు వంటివి) కొన్నిసార్లు డెంగ్యూ జ్వరం లక్షణాలు తేలికపాటివి, ఫ్లూ లేదా ఇతర వైరల్ సంక్రమణ లక్షణాలు కావచ్చు. డెంగ్యూ హెమరేజిక్ జ్వరం, అధిక జ్వరం, శోషరస మరియు రక్త నాళాలు దెబ్బతినడం, ముక్కు, చిగుళ్ల నుండి రక్తస్రావం, కాలేయం పెద్దదిగా మారడం, రక్త ప్రసరణ వ్యవస్థ వైఫల్యం వంటి అరుదైన సమస్యలు ఇందులో ఉన్నాయి. లక్షణాలు భారీ రక్తస్రావం, షాక్ మరణంగా మారవచ్చు. దీన్నే డెంగ్యూ షాక్ సిండ్రోమ్ అంటారు. బలహీనమైన రోగనిరోధక వ్యవస్థలు ఉన్న వ్యక్తులు, రెండవ లేదా వచ్చే డెంగ్యూ ఇన్ఫెక్షన్లు ఉన్న వ్యక్తులు డెంగ్యూ హెమరేజిక్ ఫీవర్లు అభివృద్ధి చేసే ప్రమాదం ఎక్కువగా ఉన్నట్లు భావిస్తున్నారు. రక్తనాళాలు దెబ్బతిన్నప్పుడు, లీకేజీ అయినప్పుడు తీవ్రమైన డెంగ్యూ వస్తుంది. మీ రక్తప్రవాహంలో గడ్డకట్టే కణాల సంఖ్య (ప్లేట్లెట్స్) తగ్గి స్ట్రోక్, అంతర్గత రక్తస్రావం, అవయవ వైఫల్యం మరియు మరణానికి కూడా దారితీస్తుంది. తీవ్రమైన డెంగ్యూ జ్వరం యొక్క హెచ్చరిక సంకేతాలు, ఇది త్వరగా అభివృద్ధి చెందగల ప్రాణాంతక అత్యవసర పరిస్థితి. హెచ్చరిక సంకేతాలు సాధారణంగా మీ జ్వరం తగ్గిన తర్వాత ఒకటి లేదా రెండు రోజులు ఉండవచ్చు.

తీవ్రమైన కడుపు నొప్పి, తరచుగా వాంతులు, చిగుళ్లు లేదా ముక్కు నుండి రక్తస్రావం, మూత్రం, మలం లేదా వాంతిలో రక్తం, చర్మం కింద రక్తస్రావం, ఇది గాయం లాగా ఉండవచ్చు, శ్వాస ఆడకపోవడం (కష్టం లేదా వేగవంతమైన శ్వాస)ఇటీవల డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్న ప్రాంతాన్ని సందర్శించినట్లయితే, జ్వరం వచ్చినప్పుడు, పైన పేర్కొన్న హెచ్చరిక లక్షణాలు ఏవైనా ఉంటే, వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. తీవ్రమైన డెంగ్యూ జ్వరం అవయవాలు దెబ్బతినడం, అంతర్గత రక్తస్రావం కలిగిస్తుంది. రక్తపోటు ప్రమాదకరమైన స్థాయికి పడిపోతుంది, ఇది షాక్కు కూడా దారి తీస్తుంది. కొన్ని సందర్భాల్లో తీవ్రమైన డెంగ్యూ జ్వరం మరణానికి కూడా దారి తీస్తుంది. గర్భధారణ సమయంలో డెంగ్యూ జ్వరం వచ్చిన స్త్రీలు డెలివరీ సమయంలో శిశువుకు వైరస్‌ను ప్రసారం చేయగలరు. అదనంగా, గర్భధారణ సమయంలో డెంగ్యూ జ్వరం వచ్చిన స్త్రీల శిశువులు ప్రీమెచ్యూరిటీ, తక్కువ బరువుతో లేదా పిండం బాధకు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

సీజనల్ వ్యాధులపై సమరం

- గ్రామాల్లో వైద్య సిబ్బంది ద్వారా అవగాహన కల్పిస్తున్నాం
- ప్రజలు ఇంటి పరిసరాలను శుభ్రం ఉంచుకోవాలి
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సమీయుద్దీన్



నవతెలంగాణ-జగిత్యాల

జిల్లాలో వర్షాలు ప్రారంభం అవడంతో సీజనల్ వ్యాధుల పట్ల వైద్య ఆరోగ్య శాఖ యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టింది. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతోపాటు, వివిధ శాఖల సహకారంతో వ్యాధుల నుంచి ప్రజలను కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ సమీయుద్దీన్ తెలిపారు. నేడు డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణ ఇచ్చిన ఇంటర్వ్యూలో సమగ్రంగా వివరించారు.

నవతెలంగాణ: సీజనల్ వ్యాధుల నుంచి ప్రజలను రక్షించేందుకు తీసుకుంటున్న ముందు జాగ్రత్త చర్యలు ఏమిటి?

డీఎంహెచ్‌వో : వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలడానికి ఆస్కారం ఉంటుంది. అయితే ముందస్తు జాగ్రత్తలతో వ్యాధులను కట్టడి చేసేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నాం. ఇందులో భాగంగా ముందస్తుగానే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించడం, వ్యాధి నిర్ధారణ చేయడం, ఏమైనా వ్యాధి లక్షణాలు కన్పిస్తే త్వరితగతిన చికిత్స అందించడం వంటివి చేస్తున్నాం. వైద్య సిబ్బందిని సైతం అందుబాటులో ఉండాలని చెప్పాం. జిల్లాలో ఇప్పటివరకు ఎలాంటి జ్వరాలు లేవు. మలేరియా కేసులు లేదు. 201 జ్వర కేసులు, వైరల్ జ్వరాలు ఉన్నాయి.

నవతెలంగాణ: జిల్లాలో ఎన్ని రాపిడ్ రెస్పాండ్ టీంలు పనిచేస్తున్నాయి.?

డీఎంహెచ్‌వో : జిల్లాలోని ప్రతి పిహెచ్‌సిలో రాపిడ్ రెస్పాండ్ టీంలు పని చేస్తున్నాయి. క్షేత్రస్థాయిలో టీంలు వెళ్లి చికిత్సలు అందిస్తాయి. నీళ్ల స్టోరేజీ లేకుండా చూడడం, చేతులను పరిశుభ్రతగా కడుక్కోవడం, దోమల వల్ల జ్వరాలు రాకుండా తగు జాగ్రత్తలు ఇస్తుంటారు.

నవతెలంగాణ: 18 సంవత్సరాల వారికి బీసీజీ టీకా ఇవ్వాలి అంటున్నారు. దీనిపై మీ అభిప్రాయం ఏమిటీ?

డీఎంహెచ్‌వో : 18 సంవత్సరాల లోపు వారికి బీసీజీ టీకా ఇవ్వడానికి సంబంధించి సర్వే చేస్తున్నాం. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పనిచేస్తాం.

నవతెలంగాణ: బస్తీ దావఖనాల్లో ఖాళీలు ఎన్ని ఉన్నాయి?

డీఎంహెచ్‌వో : బస్తీ దావఖానాల్లో కొన్ని ఖాళీలు ఉన్నాయి. వాటిని ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం భర్తీ చేస్తాం.

నవతెలంగాణ: జిల్లాలోని పలు ప్రైవేట్ హాస్పిటల్లో రిజిస్ట్రేషన్ ఒకరి పేరు పైన హాస్పిటల్స్‌లో ప్రాక్టీస్ మరొక డాక్టర్ చేస్తున్నారు దీనిపై మీరు తీసుకుంటున్న చర్యలు?

డీఎంహెచ్‌వో: జిల్లాలోని పలు ప్రయివేట్ హాస్పిటల్స్‌లలో అలా జరుగుతున్నట్టు మా దృష్టికి వచ్చింది. దానికి సంబంధించి మేము ఆయా ప్రైవేట్ హాస్పిటల్స్ కు నోటీసులు జారీ చేస్తాం.

నవతెలంగాణ: జిల్లాలోని పలు స్కానింగ్ సెంటర్లలో సంబంధిత డాక్టర్లు లేకున్నా స్కానింగ్ లు చేస్తున్నారు ?

డీఎంహచ్‌వో : ఆయా స్కానింగ్ సెంటర్లను ఆకస్మిక తనిఖీలు చేసి చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకుంటాం.

నవతలెంగాణ: జిల్లాలో ఆరోగ్యమేల అమలుకు సంబంధించి తీసుకుంటున్న చర్యలు?

డీఎంహెచ్‌వో: జిల్లాలో ప్రతి మంగళవారం 8 హాస్పిటల్స్‌లలో 8 రకాల జబ్బులకు సంబంధించి చూస్తుంటారు. ఇది ప్రజలకు ఉపయోగపడే మంచి కార్యక్రమం.

నవతెలంగాణ: వ్యాధుల తీవ్రతపై పల్లెలు, పట్టణాల్లో గతానికి, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల మాటేమిటి?

డిఎంహెచ్‌వో : ఒకప్పుడు వానాకాలం వచ్చిందంటే గిరిజన ప్రాంతాలు, మారుమూల ఆవాసాల్లోని ప్రజానీకం సీజనల్ వ్యాధులతో అల్లాడిపోయేవారు. రోజులకు రోజులు మంచం పట్టే పరిస్థితులుండేవి. పెద్దసంఖ్యలో క్యాంపులు ఏర్పాటుచేసి వైద్యం అందించాల్సి వచ్చేది. ప్రస్తుతం పరిస్థితులు గతంలో మాదిరిగా లేవు. ప్రభుత్వ వైద్యం పల్లె ప్రజలకు చేరువైంది. వైద్య సిబ్బందే ఇంటింటికి వెళ్లి మందులను అందజేస్తున్నారు. గతంతో పోలిస్తే మలేరియా, డెంగీ, డయేరియా వంటి కేసులు గణనీయంగా తగ్గాయి. ఎక్కడైనా ఒకటీ రెండు కేసులు నమోదుకాగానే ఆప్రాంతంపై ప్రత్యేక దష్టిపెట్టి వ్యాధుల నివారణకు చర్యలు చేపడతాం. అసరమైతే ప్రత్యేక క్యాంపులు కూడా ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నాం.

నవెలంగాణ: వ్యాధుల పట్ల ప్రజలకు మీరు ఇచ్చే సలహాలు, సూచనలు ఏమిటి ?

డిఎంహెచ్‌వో : ఇంటి పరిసరాల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. ముఖ్యంగా పరిశుభ్రతను పాటించాలి. పరిశుభ్రమైన ఆహారంతోపాటు కాచి వడబోసిన నీటినే తాగాలి. మందుల కొరత లేదు. అవసరమైన వారు కేంద్రాలకు వచ్చి మందులను తీసుకెళ్లవచ్చు. వైద్య సిబ్బంది ఇంటికి వచ్చినప్పుడు అడిగినా.. అవసరమైన మందులను ఇస్తారు. ఏవైనా టెస్టులు అవసరమైతే ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచితంగానే చేయించుకునే అవకాశం ఉంది. పీహెచ్‌సీ సెంటర్లలో సంబంధిత నమూనాలను ఇస్తే పరీక్షల నిమిత్తం వాటిని జిల్లా కేంద్రంలోని ఏరియా దవాఖానకు పంపించి వ్యాధి నిర్ధారణ అయిన తర్వాత అవసరమైన మందులను అందజేస్తారు.

నవతెలంగాణ: ఈ సీజన్‌లో ఏయే వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. నివారణ చర్యలేమిటి?

డీఎంహెచ్‌వో : మలేరియా, డెంగీ, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంది. గతంతో పోలిస్తే ఈ తరహా వ్యాధులు నియంత్రణలోనే ఉన్నాయి. ఇప్పటివరకు ఎక్కడా సీజనల్ వ్యాధులకు సంబంధించి కేసులు నమోదు కాలేదు. ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత లోపించడం, దోమలు, ఈగలు వ్యాప్తిచెందడం కారణంగా వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు, ఈగలు వృద్ధి చెంది అంటు వ్యాధులకు కారణమవుతున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుధ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. ఇందుకు స్థానిక సంస్థల అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారాన్ని తీసుకుంటున్నాం. వర్షపు నీటి గుంతల్లో, మురుగు కాల్వల్లో, తడిసిన చెత్త కుప్పల్లో, ఇతర నీటి గుంతల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. దీనిపై అవగాహన కల్పించేందుకు ప్రతి శుక్రవారం డ్రైడేను నిర్వహిస్తున్నాం.

సంపూర్ణ ఆరోగ్యంతో సంతోష జీవనం



ప్రజలు శారీరకంగా, మానసికంగా, సాంఘీకంగా, ఆధ్యాత్మికంగా ఆరోగ్యంగా ఉంటేనే సంపూర్ణ ఆరోగ్యం కల్గుతుంది. లక్ష మందికి ఒక వైద్యుడు అవసరం అనే నినాదంత్వరలో నేరవేరనుంది. ఇండియాలో వేలాది మెడికల్ సీట్లు ఉన్నాయని ప్రతి ఏడాది వేలాది మంది వైద్య పట్టా తీసుకుంటున్నారు. వైద్యుల పై దాడులు సరికావు. పోస్టు కోవిడ్ సమస్యలతో ప్రజల ఇబ్బందులు పడుతున్నారు. పోస్టు కోవిడ్ సమస్యలు ఉన్న వారు వైద్యులను సంప్రదించి వైద్యు సలహలు తీసుకోవాలి.

– డాక్టర్ రాజేంద్రప్రసాద్
ఎండి జనరల్ ఫిజీషియన్

అంకితభావం ఎంతో అవసరం



వైద్య వృత్తిలో అకింత భావం ఎంతో అవసరం. సేవా దృకృథం ఉంటేనే ఈ రంగంలో గుర్తింపు ఉంటుంది. వైద్యులు అందుబాటులో ఉంటే రోగులకు అదే పది వేలు. నిస్వార్థంతో సేవానిరతి కలిగి ఉంటే ఆ వైద్యుడిని నారాయణడితో సమానంగా భావిస్తారు. రోగులకు సేవ చేయడం అదృష్టంగా భావించాలి.

– డాక్టర్ నితిన్ రావు, ఎండి బియ్యం కార్డియాలజిస్ట్

రోగులకు వైద్యుడిపై భరోసా కల్పించాలి



ఎంతో ఇబ్బందిగా ఉంటేనే రోగులు ఆస్పత్రికి వస్తారు. వారిని ప్రేమతో పలకరిస్తే వైద్యుడిపై భరోసా కలుగుతుంది. వారు వాడే మందుల కంటే చూసే డాక్టర్‌పై నమ్మకం ఏర్పడితే సగం వ్యాధి దూరమైనట్లే. అప్పుడే ఆస్పత్రికి వచ్చిన రోగులు పూర్తి ఆరోగ్యవంతులుగా మారి ఇంటికి వెళ్లారు.

– డాక్టర్ వీరేందర్ , ఎంబీబీఎస్ డిఎన్బి

ప్రభుత్వాస్పత్రిలో మెరుగైన సేవలు

మండల వైద్యాధికారి డాక్టర్ హరీశ్

నవతెలంగాణ- ఇబ్రహీంపట్నం

ప్రజలు ఆరోగ్య పరంగా ఏ చిన్న సమస్య వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించాలి. అప్పుడే వ్యాధి త్వరగా నయం చేసు కోవచ్చు. లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తోంది. ముఖ్యంగా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వస్తుంటాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెబుతున్న ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ హరీష్‌తో ప్రత్యేక ఇంటర్వ్యూ..

నవతెలంగాణ: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు ఏ జాగ్రత్తలు తీసుకోవాలి?

డాక్టర్ : గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ప్రజలు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి. గ్రామాల్లో వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యటించి వాటర్ స్టోర్ కాకుండా చర్యలు తీసుకుంటున్నారు. అంతేకాకుండా నీరు నిల్వ ఉన్న చోట ఆయిల్ బాల్స్ వేయడం వల్ల దోమలు వృద్ధి చెందకుండా ఉంటాయి. నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో చిన్న చిన్న క్రిమి కిటకాలు, పెరుగుతాయి. అట్లాగే ప్రతి శుక్రవారం డ్రైడేను నిర్వహించి ఆశలు, ఏఎన్ఎంలతో ఇంటింటికీ వెళ్లి డబ్బాల్లో నీరు నిల్వకుండా చూస్తున్నారు.

నవతెలంగాణ: ఆరోగ్య ఉప కేంద్రాలు ఎక్కడెక్కడ, ఎన్ని ఉన్నాయి?

డాక్టర్: ఆరోగ్య ఉప కేంద్రాలు 10 ఉన్నాయి. అవి ఇబ్రహీంపట్నంలో రెండు, మేడిపల్లిలో ఒకటి, బండలింగాపూర్‌లో ఒకటి, డబ్బాలో ఒకటి, వర్ష కొండలో ఒకటి. ఎర్దండి లో ఒకటి. వేముల కుర్తిలో ఒకటి. యామాపూర్లో ఒకటి. గోధుర్లో ఒకటి. ఉన్నాయి ఇందులో



ఐదు ఉప కేంద్రాలలో స్టాప్ నర్సులు అందుబాటులో ఉంటారు.

నవతెలంగాణ: ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్కువ ఎలాంటి రోగులకు వైద్యం అందిస్తారు?

డాక్టర్: అన్ని రోగాలకు ఆసుపత్రిలో వైద్యం అందిస్తాం. జ్వరం, లివర్‌కు ఇన్ఫెక్షన్, టీబీ, లెప్రసీ. ఇలా వివిధ రోగాలకు వైద్యం అందిస్తాం.

నవతెలంగాణ: ఆస్పత్రిలో ఇప్పటివరకు ఎన్ని ప్రసవాలు జరిగాయి?

డాక్టర్: ఇబ్రహీంపట్నం ఆరోగ్య ప్రాథమిక కేంద్రంలో ఇప్పటి వరకు 149 శాతం ప్రసవాలు చేశాం. లాస్టు నాలుగు నెలలు 232 టార్గెట్ ఇవ్వగా 345 ప్రసవాలు చేశాం.



నవతెలంగాణ: గర్భిణులకు ఎలాంటి ఆహారం తీసుకోవాలని సూచిస్తున్నారు?

డాక్టర్: మన ప్రాంతంలో గర్భిణులు తక్కువ ఉన్నారు. వారికి ఆకుకూరలు, గుడ్లు, పాలు, వివిధ రకాలు ఆకుకూరలు తినడం వల్ల హిమోగ్లోబిన్ పెరుగుతుంది. గర్భిణులకు టెన్ గ్రామ్ రక్తమే ఉంటుంది. మనిషికి ఉండవలసిన రక్తం 12 గ్రాముల కంటే ఎక్కువ ఉండాలి. అందు కోసం గర్భిణులకు ఐరన్ టాబ్లెట్లు మల్టీ విటమిన్ టాబ్లెట్లు ఇస్తూ ఉంటాం.

నవతెలంగాణ: ఇప్పటివరకు మీరు సాధించిన ప్రగతి ఏమిటి?

డాక్టర్: ఇంతకుముందు ఆరోగ్య ప్రాథమిక కేంద్రంలో ఎన్ని డెలివర్లు అయ్యేవి కావు ప్రత్యేక చొరవ తీసుకొని అందుబాటులో ఉండి డెలివరీ ఎక్కువ కావడానికి ప్రోత్సహిస్తున్నాం. ఆశాలు ఏఎన్ఎంలు అందరి సమిష్టి కృషి ఫలితంగా డెలివరీ ఎక్కువ చేస్తున్నాం. అంతే కాకుండా అన్ని వ్యాధుల పట్ల ప్రత్యేక చొరవ తీసుకొని సముష్టిగా కృషి చేస్తున్నాం.



సేవ చేసే అదృష్టం అందరికి రాదు



కరోనా విపత్కర సమయంలో రోగులకు సేవ చేసే అదృష్టం అందరికి రాదు. కరోనా వైరస్ లక్షణాలున్న వారికి సేవ చేయడం కత్తి మీద సామే. ఏ చిన్న పొరపాటు జరిగినా తిరిగి మనకు సోకే ప్రమాదం ఉంది. అయినా సేవలు అందించడంతో ఎంతో గర్వంగాఉంది. ఈ అవకాశం దక్కడం అదృష్టంగా భావిస్తున్నాం. వైద్య వృత్తికి ఒక ప్రత్యేక రోజు ఉండడం చాలో సంతోషకరం.

డాక్టర్ కలువ లీలా శర్వాణి, రేడియోలజిస్ట్ చందాన్యూరో, ట్రామా కేర్ సెంటర్ కరీంనగర్

మా బాధ్యతలను నెరవేరుస్తున్నాం..



ఆస్పత్రికి వచ్చిన రోగిని డాక్టర్ పరీక్షించి ధైర్యం చెప్పాలి. అప్పుడే అతనికి ఏం కాదనే నమ్మకం కలుగుతుంది. పునర్జన్మ ప్రసాదించే భగవంతుడిలా వైద్యుడిని భావిస్తారు. ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా సేవా భావంతో పనిచేయాలి. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను నెరవేరిస్తే చాలు అందరికీ మేలు జరుగుతుంది.


డాక్టర్ చంద శ్రీనివాస్‌రావు, ఎంఎస్ న్యూరో సర్జన్

రోగుల దీవెనలు మాకు సంతృప్తినిస్తాయి



అనారోగ్య సమస్యలతో తమ వద్దకు వచ్చే రోగులు చికిత్స తీసుకుని, నయం అయిన అనంతరం తిరిగి వెళ్ళేప్పుడు తమకు అందించే దీవెనలు మాకెంతో సంతృప్తినిస్తాయి. తమ కష్టానికి తగిన ప్రతిఫలం వారు ఇవ్వకున్నా, తమ పట్ల వారి వారి ప్రాంతాల్లో గొప్పగా చెప్పుకోవటం మాకెంతో ఆనందం కలుగుతుంది. ఎంతో మంది క్యాన్సర్ రోగులకు చికిత్స అందించడం సంతృప్తినిస్తుంది.

డాక్టర్ వంశీచేతన, ప్రముఖ మెడికల్ అంకాలజీ (ఏబీఎంఎస్) వైద్యురాలు



















అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

పెద్దపల్లి

సమగ్ర తెలుగు దినపత్రిక

8 పేజీలు | సోమవారం 01 జూలై 2024 | www.navatelangana.com

డాక్టర్స్ 'డే' ప్రత్యేక సంచిక

పెద్దపల్లి జిల్లా

NATIONAL DOCTOR'S DAY

గర్భిణులకు నాణ్యమైన ప్రభుత్వ వైద్యం



- గర్భం దాల్చింది మొదలు కాన్పు వరకు మెరుగైన సంరక్షణ
- అవసరం మేరకు పరీక్షలు, మందుల వినియోగం
- సాధారణ ప్రసవాలు పెంచేందుకు కృషి
- ప్రభుత్వ ప్రసవాలపై ప్రజల్లో పెరిగిన విశ్వాసం

2లో...

పురుడు పోసేది... పునర్జన్మనిచ్చేది "వైద్యుడు"

నేడు వైద్యుల దినోత్సవం



6లో...

గర్భిణులకు నాణ్యమైన ప్రభుత్వ వైద్యం

- గర్భం దాల్చింది మొదలు కాన్పు వరకు మెరుగైన సంరక్షణ
- అవసరం మేరకు పరీక్షలు, మందుల వినియోగం
- సాధారణ ప్రసవాలు పెంచేందుకు కృషి
- ప్రభుత్వ ప్రసవాలపై ప్రజల్లో పెరిగిన విశ్వాసం



రామగుండం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్



నవతెలంగాణ - రామగుండం:
ఒకప్పుడు ప్రభుత్వ ఆసుపత్రి అంటే అందరిలో ఒకరకమైన అపనమ్మకం ఉండేది. కానీ ప్రస్తుతం అది సడిలిపోతోంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో నాణ్యమైన వైద్యం లభించడమే అందుకు కారణం. ముఖ్యంగా గర్భిణుల విషయంలో ప్రైవేటు ఆస్పత్రుల కంటే కూడా ప్రజలు ప్రభుత్వ ఆస్పత్రుల వైపు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. దీనికి ప్రధాన కారణం మెరుగైన వైద్య సేవలు, నాణ్యమైన వైద్యపరీక్షలు, అవసరం మేరకు మందుల వినియోగంతో పాటు ప్రధానంగా సీజెరియన్ కాన్పులు కాకుండా తల్లికీ బిడ్డకు రక్షణ కల్పించేలా సుఖ ప్రసవాలను ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రోత్సహించడం. ఈ నేపథ్యంలో ప్రభుత్వ వైద్యులకు ఆదరణ పెరుగుతోంది. ప్రభుత్వం అందించే సంక్షమ పథకాల్లో భాగంగా గర్భిణులకు న్యూట్రిషన్ కిట్, బేబీ కిట్‌లు, వైద్య ఖర్చుల కింద రూ.12 వేలు అందిస్తుండడంతో ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే వారి సంఖ్య పెరుగుతోంది. దీంతో వైద్య అధికారులు సైతం నాణ్యమైన సేవలందించేలా కృషి చేస్తున్నారు.డాక్టర్స్ డే సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సేవలందిస్తున్న వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు..

ఆశావర్కర్లతో అవగాహన...
రామగుండం అర్బన్‌లోని 24 ఏరియాల్లో ఉన్న ఆశావర్కర్లు వారి పరిధిలోని ప్రజల సమాచారాన్ని సేకరిస్తారు. అవసరం ఉన్న వారికి కావాల్సిన మందులు వైద్యంపై ఆస్పత్రికి వెళ్లేలా అవగాహన కల్పిస్తారు. ఎలిజిబుల్ కపుల్స్‌కు గర్భధారణపై అవగాహన కల్పించి వారికి కావాల్సిన ప్రెగ్నెన్సీ నిర్ధారణ కిట్లను అందజేస్తారు. గర్భం దాల్చిన వారిని ఏఎన్‌ఎం సమక్షంలో రామగుండంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి అక్కడ డాక్టర్ సమక్షంలో మరోసారి ప్రెగ్నెన్సీ పరీక్ష నిర్వహిస్తారు. ప్రెగ్నెన్సీ అయినట్లు గుర్తిస్తే ఆమెకు సంబంధించి ఒక్క ఏఎన్‌ఎం 13 రికార్డులను నిర్వహించి సంబంధించిన అన్ని వివారాలను పొందుపరుస్తుంది.

ఉచిత పరీక్షలు..
గర్భిణులకు ఎమ్‌సీపీ కార్డు అందజేసి వారి ఆరోగ్య రికార్డును నమోదు చేసి ఏఎన్‌సీ ప్రొఫైల్ కింద పలు పరీక్షలను పూర్తి ఉచితంగా నిర్వహించి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుంటారు. కావాల్సిన మందులు అందజేస్తారు. 12 వారాల త్వరాత గర్భస్థ శిశువు పెరుగుదలకు అనుగుణంగా తల్లికి మందులు, టీకాలు ఇస్తారు. సహజ ప్రక్రియకు సక్రమమైన రీతిలో ఐదు నెలలవరకు రామగుండం అర్బన్ ప్రాథమిక హెల్త్ సెంటర్‌లో వైద్యం అందించి అనంతరం ఆరో నెల నుంచి గోదావరిఖనిలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి ఏఎన్‌ఎం, ఆశావర్కర్ల సాయంతో పంపిస్తారు. దీంతో పాటు ప్రతీ మంగళవారం మహిళలందరికీ ఆరోగ్యమహిళా పథకం కింద రక్త పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రతీ శనివారం మెడికల్ క్యాంపు నిర్వహించి మందులు అందిస్తున్నారు. గర్భిణులకు ఆరో నెల నుంచి అవసరమైన టిఫా, స్కానింగ్, అల్ట్రా సౌండ్, ఇతర పరీక్షలు నిర్వహించి కాన్పు అయ్యే వరకు సంరక్షిస్తారు.

ఎమెర్జెన్సీ సేవలు..
ఇరవై నాలుగు గంటల్లో గర్భిణులకు ఎలాంటి వైద్య సేవలు అవసరం ఉన్నా ఆశవర్కర్లు అందుబాటులో ఉండి వారిని ఆస్పత్రికి తరలిస్తారు. నెలలు నిండిన వారిని 102 ప్రత్యేక వాహనం ద్వారా ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలిస్తారు. ప్రసవం అయ్యే వరకు ఏఎన్‌ఎం, ఆశావర్కర్లు గర్భిణి వెంటే ఉండి ఆమె ఆరోగ్య సంరక్షణకు కృషి చేస్తున్నారు. ప్రసవం అయిన తర్వాత పిల్లలకు తగిన వైద్య సదుపాయాలు కల్పించి మాతా శిశు సంరక్షణ చేపడుతున్నారు.

ప్రభుత్వ వైద్య సేవలు వినియోగించుకోవాలి

- డాక్టర్ చంద్రశేఖర్, రామగుండం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి



గర్భం దాల్చింది మొదలు ప్రసవమయ్యే వరకు నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందిస్తున్నాం. ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో సాధ్యమైనంత వరకు సాధారణ కాన్పులే చేస్తున్నాం. సిటీ, టిఫా, అల్ట్రా స్కాన్ పరికరాలు అందు బాటులో ఉన్నాయి. ఉచితంగా రక్తపరీక్షలు చేస్తున్నాం. నవజాత శిశువుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఇంక్యుబెటర్‌లు ఇతర వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. పెరిగే పిల్లలకు వారి వయస్సుల ఆధారంగా టీకాలు ఉచితంగా అందిస్తున్నాం. అవసరం ఉన్న వారు ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి.

పేదవాడికి అందుబాటులో ఉండే డాక్టర్స్ ఆర్ఎంపీ, పీఎంపీలు



నవతెలంగాణ-సుల్తానాబాద్
ప్రతి పేదవాడికి అలసట వచ్చినా... ఓంట్లో బాగోలేకపోయినా... ముందుగా గుర్తుకు వచ్చేది గ్రామంలో ఉన్న ఆర్ఎంపీలు మాత్రమే.. పెద్ద పెద్ద కార్పోరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేసుకునే స్థోమత లేని పేదవాడికి ఆర్ఎంపీ, పీఎంపీలనే దేవుళ్లుగా భావిస్తారు. ప్రతి గ్రామంలో ఎర్ర బస్సులు కూడా పోలేని కొన్ని గ్రామాలలో అలాగే ఎలాంటి వెహికల్స్ పోలేని... మారుమూల ప్రాంతాలలో సైతం గ్రామ ప్రజలను కాపాడడానికి మేమున్నామంటూ ఆర్ఎంపీ, పీఎంపీలు ముందుకు వస్తారు. ఆర్ఎంపీలు, దావఖానాలలో సేవలు చేసి వారు నేర్పిన విద్యా, వైద్యాన్ని జీవనోపాధిగా మలుచుకొని గ్రామాలలోకి పట్టణాలలో మారుమూల ప్రాంతాలైన ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీలు మధ్యతరగతి కుటుంబాలబస్తీ వాసాలలో వీరు నివాసం ఏర్పాటు చేసుకొని పేద ప్రజలకు ఏలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చినా మేమున్నామంటూ ముందుకు వస్తారు. పేషెంట్ కండీషన్‌ను బట్టి తనకు అవసరమైన చికిత్సను అందిస్తారు. పేషెంట్ పరిస్థితి విషమిస్తే హస్పిటల్‌కు వెళ్లాలని సూచిస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ ప్రజలను ఆరోగ్యాలను కాపాడడంలో ఆర్ఎంపీ, పీఎంపీల పాత్రే కీలకం...

డాక్టర్లకే డాక్టర్‌ను..

అందరికీ వైద్యం చేసే డాక్టర్లకు సైతం నేను డాక్టర్‌ను.. రసాయన మందుల వినియోగం, సైడ్ ఎఫెక్టులు లేని చికిత్స నాది.. మానసికం, శారీరకం.. రోగమేదైనా ఇట్టే నయం చేస్తా.. పేద, ధనిక బేదాలు లేవు నాకు.. ఆసక్తి, ఓపిక ఉంటే చాలు మీకు.. జీవితాంతం మీకు అందిస్తా సురక్షా.. లేకుంటే తప్పదు మీకు అనారోగ్య శిక్ష.. నేను సైతం నిత్యం సూర్యుడి చుట్టు ప్రదక్షిస్తా.. మీరు నా చుట్టు తిరిగితే అదే మీకు పెద్ద రక్ష.. ఇంతకీ నేను ఏ డాక్టర్‌ను అని ఆలోచిస్తున్నారా.. నేను..మీ గ్రౌండ్ డాక్టర్‌ను.. ఈ డాక్టర్ వద్ద ఎక్సర్‌సైజ్ అనే మందును మీరు పొందితే మీ ఆరోగ్యం పదికాలాల పాటు పదిలంగా ఉంటుంది.

- నవతెలంగాణ, కోల్‌సిటీ

మెడిసిన్‌లు లేకుండానే చికిత్స

- మానసికం, శారీరకం ఏ రోగమైనా నయం చేస్తా
- ధనికా, పేద ఎవరికైనా నేను ఇస్తా రక్ష
- నిత్యం నా దర్శనమే...మీకు సురక్ష
- మీకు ఒపిక లేకుంటే పడుతుంది శిక్ష



జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం

చికిత్స కంటే నివారణ మంచిది

ఈ రోజు ప్రజలకు మోయలేని భారం ఏదైనా ఉందంటే అది వైద్యమే. అందుకే మనిషి వైద్యానికి భయపడినంతగా వేరే వాటికి భయపడడు. ఈ రోజుల్లో నాణ్యమైన వైద్యం కావాలంటే లక్షల్లో మాటే. భారతదేశంలో సగటు వ్యక్తి సంపాదన అతి తక్కువ కావడంతో ఖరీదైన వైద్యాన్ని పొందలేకపోతున్నాడు. పాశ్చత్యా దేశాల్లో నాణ్యమైన వైద్యం కావాలంటే ఆరోగ్య బీమా పథకాలు తప్పనిసరిగా ఉండాలి. లేదంటే ఇల్లు, ఆస్తులు అమ్ముకోవాల్సిన పరిస్థితి. ఇంతటి ప్రాధాన్యం ఉన్న వైద్యాన్ని గ్రౌండ్ అనే డాక్టర్ ఎక్సర్‌సైజ్ అనే రూపంలో అతి నాణ్యంగా ఇస్తుంటే ఎందుకు కాదు అనాలి. ముందస్తు చికిత్సగా ప్రతీ ఒక్కరూ వ్యాయమం అనేమందును వినియోగిస్తే ఏరోగం దరిచేరదు.

దేశజనాభాలో సగం మందికి వ్యాయమం లేదు

దేశజనాభాలో కనీస వ్యాయామం చేయని వారు సగం మంది ఉన్నారని ఇటీవలే ఓ ప్రపంచ ఆరోగ్య అధ్యయనంలో తేలింది. వయోజనులు శరీరానికి కావాల్సినంత శ్రమను అందించడం లేదని, ఇందులోనూ మహిళలు మరింత వెనకబడి ఉన్నారని పేర్కొంది. మహిళల్లో 57 శాతం మంది కనీస శారీరక శ్రమకు దూరంగా ఉండగా పురుషుల్లో అది 42 శాతంగా ఉంది. వ్యాయామాలు చేయని వారి సంఖ్య ప్రతీ సంవత్సరానికి ఒక శాతంగా పెరుగుతునే ఉంది. 2030 నాటికి కనీస శారీరక శ్రమ చేయని వారి సంఖ్య60 శాతానికి చేరిపోతుందని ఈ అధ్యయనంలో తెలిపారు. శారీరక శ్రమ లేకపోవడం మధుమేహం, గుండెపోటు వంటి ముప్పులకు దారి తీస్తుందని ఈ అధ్యయనం వివరించింది. ప్రస్తుతం వ్యాయామం చేసే వారు తగ్గిపోవడంతో ఈ జబ్బుల బారిన పడుతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరు గుతోందని, ఫలితంగా దేశం రోగాల భారత్‌గా పేరొంది.. ప్రభుత్వాలకు మోయలేని బడ్జెట్ బారమవు తుందని డబ్ల్యూహెచ్‌వో పేర్కొంది. ఈ నేపథ్యంలో గ్రౌండ్ అనే డాక్టర్ వద్ద ఎక్సంసైజ్‌అనే మందును పొందితే మీఆరోగ్యం బాగుంటుంది.

నడకే మంచి మెడిసిన్..

ప్రతి రోజూ ఏదో ఒక సమయంలో కనీసం 30 నిమిషాలు నడక సాగించకపోతే మధ్య వయసులోనే అనారోగ్య సమస్యలు చుట్టుముడతాయి. ఉదయం, సాయంత్రం ఏ సమయంలో వీలైతే నడవడం ఆరోగ్యానికి మంచింది. ఉదయం శారీరక వ్యాయమం, నడక ద్వారా ఆ రోజు మొత్తం చురుకుగా ఉంటారు. నడక ఒక సహజ చర్య, ఎలాంటి ఖర్చులేనిది. మన జీవన విధానంలో నడక నిత్యకృ త్యమై, రోజూ కనీసం 30 నిమిషాలు నడిస్తే గుండె సంబంధిత, శ్వాసకోశ వ్యాధులు, ఆందోళన, ఒత్తిడిని అధిగమించవచ్చు. బరువు తగ్గించుకోవచ్చు. ఇన్సులిన్ నియంత్రణలో ఉంటుంది. చక్కెర అదుపులో ఉంటుంది. కొవ్వు పేరుకుపోకుండా నియంత్రణలో ఉంటుంది. నడకతో 18 నుంచి 20 ఏళ్లు అదనంగా జీవించే అవకాశముంది. రోజూ వాకింగ్ చేస్తే క్రమశిక్షణతోపాటు మానసిక స్థితి మెరుగుపడుతుంది. బహిరంగ ప్రదేశాల్లో నడిస్తే శరీరానికి సూర్యరశ్మి తగిలి విటమిన్ డి లభిస్తుంది. పేగుల్లోని బ్యాక్టీరియాపై ప్రభావం చూపుతుంది. జీర్ణశక్తి, రోగనిరోధక శక్తి పెరుగుతాయి. రాత్రి పూట భోజనం తర్వాత కనీసం 10 నిమిషాలు నడిస్తే ఆహారం తేలికగా జీర్ణమవుతుంది.

చిన్న పనికైనా వాహనమే..

నేటి యువతలో కొందరు చిన్న పనికే వాహ నాలను ఆశ్రయిస్తున్నారు. నాలుగు అడుగులు వేయ డానికి ఇబ్బంది పడుతున్నారు. పక్కన ఉన్న దుకా ణానికి వెళ్లాలన్నా.. తల్లిదండ్రులు చిన్న పని చెప్పినా వాహనం తీసుకెళ్తున్నారు. చాలామంది ఈ విషయాన్ని పట్టించుకోవడంలేదు. శారీరక శ్రమ లేకపోతే, నడవకపోతే... ముస్ముందు వచ్చే ఇబ్బందులను గమనించడంలేదు. ఇటీవల గుండెపోటు మరణాలు సాధారణమైపోయాయి. ఒకప్పుడు 50 ఏళ్లు దాటిన వారిలో గుండె జబ్బులు వస్తే.. నేడు 20-30 ఏళ్ల వయసు నుంచే వస్తున్నాయి. వీటన్నింటికీ కారణం శారీరక శ్రమ లేక పోవడమే. పని ఒత్తిడితో మానసికంగా కుంగిపో వడం గుండెజబ్బులకు ప్రధాన కారణం. ఒకప్పుడు 50 ఏళ్లు దాటినవారికి మధుమేహం వచ్చేది. ఇప్పుడు 20-30 ఏళ్ల వారికీ వస్తుంది. ఆటలకు, శారీరక శ్రమకు దూరంగా ఉన్న వారికి ఈ సమస్య ఎక్కువ కనిపిస్తోంది. చిన్నప్పటి నుంచే పిల్లలను నడక వైపు మళ్లించాలి.

జీవనశైలి మారాలి..

డాక్టర్ ఉదయ్‌కిరణ్, అంతర్గాం
ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్



పదేళ్ల క్రితం ఎక్కువగా అంటువ్యాధులు ప్రబలేవి. వాటిని నివారించేందుకు ప్రభుత్వ పరంగా , వ్యక్తి గతంగా శ్రద్ధ తీసుకునేవారు. వీటి నివారణకు యాంటీ బయోటిక్స్‌తో పాటు పలు రకాల వ్యాక్సిన్లు అందుబాటులోకి తెచ్చారు. 5 నుంచి 6 రోజుల సమయంలో యాంటి బయోటిక్స్ వాడి అంటువ్యాధుల బారి నుంచి బయటపడవచ్చు. కానీ ఈ పదేళ్లలో అతి ప్రమాదకరంగా చాపకింద నీరులా డయాబెటిక్, కేన్సర్, బీపీ, పక్షవాతం లాంటి వ్యాధులు ఎక్కువయ్యాయి. దీనికి ప్రధాన కారణం మన జీవన శైలియే. ఆల్కహాల్ ఇతర మాంస పదార్థాల కారణంగా యూరిక్ యాసిడ్ లెవల్స్ పెరిగి అనారోగ్యం బారిన పడుతున్నారు. వీటి నుంచి కాపాడుకునేందుకు ప్రతీ ఒక్కరికీ వ్యాయమం అవసరం.

ముందస్తు జాగ్రత్తలు పాటించాలి

డాక్టర్ అనిల్‌కుమార్ ఎం.ఎస్ (జనరల్),
ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రామగుండం అధ్యక్షుడు



గతంతో పోలిస్తే ప్రస్తుతం నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. కాని ముందస్తు జాగ్రత్తలతోనే రోగాల బారిన పడకుండా కాపాడుకోవచ్చు. ప్రస్తుతం అందరి ఆహారపు అలవాట్లు మారిపోయాయి. ప్రాసెస్డ్, జంక్ ఫుడ్, ఇన్‌స్టాంట్ ఫుడ్‌కు అలవాటు పడిపోయారు. వీటిలో అధిక శాతం కేలరీలు ఉంటున్నాయి. మనం తినే ఆహారానికి శారీరక శ్రమకు పొంతన ఉండడం లేదు. దీంతో మనుషులు పలు రకాల రోగాల బారిన పడుతున్నారు. అత్యధిక శాతం డయాబెటిక్, బీపీ లాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు. వీటితో పాటు ఒత్తిడి కారణంగా మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నారు. వ్యాయమం చేయడం ద్వారా మానసిక ప్రశాంతత చేకురుతుంది. ఎండలో సూర్యరశ్మి సోకేలా వ్యాయామాలు చేయడం, క్రమశిక్షణతో కూడిన జీవన విధానంతో రోగాల బారిన పడకుండా మనలను మనం కాపాడుకోవచ్చు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం


- సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు
- డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రమోద్ కుమార్



నవతెలంగాణ-పెద్దపల్లి

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలందుతున్నాయని జిల్లా వైద్యాధికారి డా. ప్రమోద్ కుమార్ అన్నారు. డాక్టర్స్ దినోత్సవం సందర్భంగా డీఎంహెచ్ఓ డా. ప్రమోద్ కుమార్ నవతెలంగాణతో మాట్లాడుతూ జిల్లాలో మెరుగైన అత్యాధునిక వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం అస్నతుల్ని ఆధునీకరించిందన్నారు. జిల్లా కేంద్ర, నియోజకవర్గ కేంద్రాల్లోని ఆస్పత్రులతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కూడా ప్రభుత్వం అత్యాధునిక వైద్య సేవలు అందించేలా తీర్చిదిద్దబడ్డాయన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు వైద్య సేవలు అందుతున్నాయన్నారు. 4 బస్తీ దవాఖానాలు, 66 పల్లె దవాఖానాలు పెట్టిన తర్వాత స్థానికంగానే,ప్రజలకు వైద సేవలు అందుతున్నాయన్నారు. ప్రసూతి సేవల్ని మెరుగుపర్చడం ద్వారా జిల్లాలో సాధారణ ప్రసవాలు పెరిగాయన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో 133 సాధారణ ప్రసవాలు జరిగాయన్నారు. ప్రయివేట్ ఆస్పత్రుల్లోకి వెళ్లి ఇబ్బంది పడే అవకాశం లేకుండా స్థానికంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సేవలందిస్తున్నామన్నారు. మాతృ మరణాల రేటు (ఎంఎంఆర్) గణనీయంగా తగ్గిందన్నారు. జిల్లాలో శిశు మరణాల రేటు (ఐఎంఆర్) కూడా గణనీయంగా తగ్గిందన్నారు. జిల్లాలో 56 ఆరోగ్య కేంద్రాల భవనాలు మంజూరయ్యాయని తెలిపారు. సీజనల్ వ్యాధుల ప్రబలకుండా ముందస్తు జాగ్రతలు తీసుకునే విధంగా ప్రజల్లో అవగహన పెంచేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. గ్రామాల్లో హెల్త్ వర్కర్లు, ఆశాలు, అంగన్వాడీల ద్వారా అవగహన కార్యక్రమాలు చేపడుతూ, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడడమే కాకుండా ఎక్కడైనా వ్యాధులు విజృంభిస్తే అరికట్టేందుకు వీలుగా ముందస్తు యాక్షన్ ప్లాన్‌తో ముందుకెళ్తున్నామని అన్నారు. మెడికల్ క్యాంపులు పెట్టడం, వ్యాధుల్ని అరికట్టేందుకు తగిన వైద్య సేవల్ని అందించడం జరుగుతుందన్నారు. గ్రామ పంచాయతీలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది సమన్వయంతో పరిసరాల పరిశుభ్రతపై చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జిల్లాలో 20234 మందికి మధుమేహం,48088 మందికి రక్తపోటు, 4 మందికి క్యాన్సర్ ఉన్నట్లు గుర్తించామన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారందరిని గుర్తించి రెగ్యులర్‌గా వారికి మందులను అందజేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. వ్యాధి నిరోధక టీకాల్ని ఎప్పటికప్పుడు స్థానికంగానే ఆశా వర్కర్లు, అంగన్‌వాడీల ద్వారా స్థానిక పల్లెదావాఖానాలు, పీహెచ్‌సీ సెంటర్లల్లో వేయించే ఏర్పాట్లు చేశామన్నారు.

బస్తీ దవాఖానాలు- 4
పల్లె దవాఖానాలు- 66
పీహెచ్‌సీలు- 18
యూపీహెచ్‌సీ-7
సాధారణ ప్రసవాలు- 133
నూతన భవనాల మంజూరు- 56
మధుమేహం ఉన్నవారు- 20234
రక్తపోటు ఉన్నవారు- 48088
క్యాన్సర్ ఉన్నవారు - 4


డాక్టర్స్ 'డే' శుభాకాంక్షలు
వైద్యం అంటే ఓ వృత్తిగా కాకుండా మనుషుల్ని
బ్రతికించే మహాశక్తిగా కరోనా లాంటి
భయంకరమైన వైరస్ విజృంభిస్తున్న తరుణంలో
ప్రజలకు, నిత్యం సేవలు అందించిన వైద్యులకు, వైద్య సిబ్బందికి
డాక్టర్స్ డే
శుభాకాంక్షలు
ప్రాథమిక పశు వైద్య కేంద్రం

డెంగ్యూ జ్వరంతో జర జాగ్రత్త



నవతెలంగాణ-పెద్దపల్లి

డెంగ్యూ జ్వరం అనేది బాధాక రమైన, బలహీనపరిచే దోమల ద్వారా సంక్రమించే వ్యాధి. రెండవ సారి డెంగ్యూ వైరస్ సోకిన వ్యక్తు లు తీవ్రమైన వ్యాధిని అభివృద్ధి చేసే ప్రమాదం చాలా ఎక్కువ. డెం గ్యూ జ్వరం లక్షణాలు అధిక జ్వ రం, దద్దుర్లు, తలనొప్పి, కండ రాలు, కీళ్ల నొప్పులు.. కొన్ని తీవ్ర మైన కేసులు రక్తస్రావం, షాక్కు దారితీస్తాయి. ఇది ప్రాణాంతక`మవుతుంది.

డెంగ్యూ జ్వరంకు కారణం...

డెంగ్యూ జ్వరం నాలుగు దగ్గరి సంబంధం ఉన్న డెంగ్యూ వైరస్ లలో ఏదైనా ఒక దాని వల్ల వస్తుంది. ఈ వైరస్‌లు వెస్ట్ నైల్ ఇన్ఫెక్షన్ మరియు ఎల్లో ఫీవరికి కారణమయ్యే వైరస్ లకు సంబంధించినవి. డెంగ్యూ సోకిన వ్యక్తి చుట్టూ ఉండటం ద్వారా మీరు డెంగ్యూ జ్వరం పొందలేరు. డెంగ్యూ జ్వరం దోమల కాటు ద్వారా వ్యాపిస్తుంది. డెంగ్యూ సోకిన వ్యక్తిని కుట్టిన దోమ మరొక వ్యక్తిని కుట్టినప్పుడు, వైరస్ ఆ వ్యక్తి రక్తప్రవాహంలోకి ప్రవేశించి ఇన్ఫెక్షన్ కలిగిస్తుంది. మీరు డెంగ్యూ జ్వరం నుండి కోలుకున్న తర్వాత, మీకు సోకిన వైరస్‌కు దీర్ఘకాలిక రోగనిరోధక శక్తి ఉంటుంది. భవిష్యత్తులో ఇతర మూడు రకాల వైరస్ ద్వారా మళ్లీ సోకవచ్చని దీని అర్థం. మీకు రెండవ, మూడవ లేదా నాల్గవ సారి డెంగ్యూ జ్వరం ఉంటే, తీవ్రమైన డెంగ్యూ జ్వరం వచ్చే ప్రమాదం పెరుగుతుంది.

డెంగ్యూ జ్వరం లక్షణాలు

లక్షణాలు, సాధారణంగా సంక్రమణ తర్వాత నాలుగు నుండి ఆరు రోజుల నుండి ప్రారంభమై పది రోజుల వరకు ఉంటాయి:

ఆకస్మిక అధిక జ్వరం(105 డిగ్రీలు), తీవ్రమైన తలనొప్పి, కళ్ళు వెనుక నొప్పి, తీవ్రమైన ఉమ్మడి మరియు కండరాల నొప్పి ,అలసట,వికారం, వాంతులు అవుతున్నాయి,అతిసారం, చర్మంపై దద్దుర్లు(ఇది జ్వరం ప్రారంభమైన రెండు నుండి ఐదు రోజుల తర్వాత కనిపిస్తుంది)తేలికపాటి రక్తస్రావం (ముక్కు రక్తస్రావం, చిగుళ్ళలో రక్తస్రావం లేదా సులభంగా గాయాలు వంటివి) కొన్నిసార్లు డెంగ్యూ జ్వరం లక్షణాలు తేలికపాటివి, ఫ్లూ లేదా ఇతర వైరల్ సంక్రమణ లక్షణాలు కావచ్చు. డెంగ్యూ హెమరేజిక్ జ్వరం, అధిక జ్వరం, శోషరస మరియు రక్త నాళాలు దెబ్బతినడం, ముక్కు, చిగుళ్ల నుండి రక్తస్రావం, కాలేయం పెద్దదిగా మారడం, రక్త ప్రసరణ వ్యవస్థ వైఫల్యం వంటి అరుదైన సమస్యలు ఇందులో ఉన్నాయి. లక్షణాలు భారీ రక్తస్రావం, షాక్ మరణంగా మారవచ్చు. దీన్నే డెంగ్యూ షాక్ సిండ్రోమ్ అంటారు. బలహీనమైన రోగనిరోధక వ్యవస్థలు ఉన్న వ్యక్తులు, రెండవ లేదా పదేపదే డెంగ్యూ ఇన్ఫెక్షన్లు ఉన్న వ్యక్తులు డెంగ్యూ హెమరేజిక్ ఫీవర్ను అభివృద్ధి చేసే ప్రమాదం ఎక్కువగా ఉన్నట్లు భావిస్తున్నారు. రక్తనాళాలు దెబ్బతిన్నప్పుడు, లీకేజీ అయినప్పుడు తీవ్రమైన డెంగ్యూ వస్తుంది. మీ రక్తప్రవాహంలో గడ్డకట్టే కణాల సంఖ్య (ప్లేట్లెట్స్) తగ్గి స్ట్రోక్, అంతర్గత రక్తస్రావం, అవయవ వైఫల్యం మరియు మరణానికి కూడా దారితీస్తుంది. తీవ్రమైన డెంగ్యూ జ్వరం యొక్క హెచ్చరిక సంకేతాలు, ఇది త్వరగా అభివృద్ధి చెందగల ప్రాణాంతక అత్యవసర పరిస్థితి. హెచ్చరిక సంకేతాలు సాధారణంగా మీ జ్వరం తగ్గిన తర్వాత ఒకటి లేదా రెండు రోజులు ఉండవచ్చు.

తీవ్రమైన కడుపు నొప్పి, తరచుగా వాంతులు, చిగుళ్ళు లేదా ముక్కు నుండి రక్తస్రావం, మూత్రం, మలం లేదా వాంతిలో రక్తం, చర్మం కింద రక్తస్రావం, ఇది గాయం లాగా ఉండవచ్చు, శ్వాస ఆడకపోవడం (కష్టం లేదా వేగవంతమైన శ్వాస)ఇటీవల డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్న ప్రాంతాన్ని సందర్శించినట్ల యితే, జ్వరం వచ్చినప్పుడు, పైన పేర్కొన్న హెచ్చరిక లక్షణాలు ఏవైనా ఉంటే, వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. తీవ్రమైన డెంగ్యూ జ్వరం అవయవాలు దెబ్బతినడం, అంతర్గత రక్తస్రావం కలిగిస్తుంది. రక్తపోటు ప్రమాదకరమైన స్థాయికి పడిపోతుంది, ఇది షాక్కు కూడా దారి తీస్తుంది. కొన్ని సందర్భాల్లో తీవ్రమైన డెంగ్యూ జ్వరం మరణానికి కూడా దారి తీస్తుంది. గర్భధారణ సమయంలో డెంగ్యూ జ్వరం వచ్చిన స్త్రీలు డెలివరీ సమయంలో శిశువుకు వైరస్‌ను ప్రసారం చేయగలరు. అదనంగా, గర్భధారణ సమయంలో డెంగ్యూ జ్వరం వచ్చిన స్త్రీల శిశువులు ప్రీమెచ్యూరిటీ, తక్కువ బరువుతో లేదా పిండం బాధకు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

పురుడు పోసేది... పునర్జన్మనిచ్చేది " వైద్యుడు"

నేడు వైద్యుల దినోత్సవం





నవతెలంగాణ-పెద్దపల్లి

జన్మను ప్రసాదించేది అమ్మ. ప్రాణాపాయంలో ఉన్నవారికి పునర్జన్మనిచ్చే వాడు వైద్యుడు. సృష్టికి ప్రతి సృష్టి చేసేవారుగా వైద్యులను చెప్పవచ్చు. ఆరోగ్య సమస్యలు తలెత్తినా వెంటనే అందరి మదిలో మెలిగేవాడు డాక్టరే. ప్రాణాపాయంలో ఉన్నవారి బాధను, కుటుంబ సభ్యుల ఆవేదనను తమ భుజ స్కందాలపై మోస్తూ రక్షణే ధ్యేయంగా సాహసంతో వైద్యులు చేసే కృషి మాటల్లో చెప్పలేనిది. ఆపరేషన్ విజయవంతం అయితే వైద్యుల కళ్లల్లో కనిపించే ఆనందమే వారికి కొండంత బలం, ప్రాణాలను కాపాడిన వైద్యులు దైవ సమానులు అంటారు. ఇంతటి ప్రాముఖ్యత గల వైద్యుల గొప్పతనాన్ని గుర్తు చేసుకునేందుకు ప్రతి ఏటా జూలై1వ తేదీన జాతీయ వైద్యుల దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. వైద్య వృత్తికి గర్వకారణంగా నిలిచిన రాయ్ 1882లో బీహార్ రాష్ట్రంలోని పాట్నా జిల్లా బాకీంపూర్లో జన్మించారు. ప్రాథమిక విద్యను స్థానికంగానే పూర్తి చేసి, ఇంగ్లాండులో ఉన్నత విద్యను అభ్యసించారు. 1911లో ఇండియాకు తిరిగి వచ్చి కోల్‌కత్తా మెడికల్ కళాశాలలో అధ్యాపకునిగా కొంతకాలం పనిచేశారు. తర్వాత కాలంలో జాదవ్‌పూర్ టిబి ఆసుపత్రి, ఆర్.జి.కార్ మెడికల్ కళాశాల, కమల నెహ్రూ ఆసుపత్రి, చిత్తరంజన్ క్యాన్సర్ ఆస్పత్రిని నెలకొల్పారు. ఒకవైపు వైద్యుడిగా సేవలు అందిస్తూనే.. 1925 సంవత్సరంలో రాజకీయంలోకి అడుగుపెట్టారు. ఈ రంగంలోనూ అంచెలంచెలుగా ఎదుగుతూ 1948లో పశ్చిమబెంగాల్ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిని అధిష్టించారు. సీఎంగా పనిచేసిన సమయంలోనూ తీరిక దొరికినప్పుడు పేదలకు స్వయంగా వైద్య సేవలను అందించేవారు. తన ఆస్తిపాస్తులతో పాట్నాలో ఒక ట్రస్టును ఏర్పాటుచేసి సామాజిక సేవకు అంకితం అయ్యారు. ప్రముఖ వైద్యుడిగా, గొప్ప సంఘసంస్కర్తగా. విద్యా వేత్తగా, ఆధ్యాపకుడిగా, నిరుపేదల పెన్నిధిగా, ప్రజా ప్రతినిధిగా సమాజానికి ఎనలేని సేవలను అందించిన వైద్యుడిగా బిధాన్ చంద్ర రాయ్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఈయన జన్మదిన సందర్భంగా ఏటా జూలై 1న డాక్టర్స్ డే నిర్వహిస్తున్నారు.

భారతరత్న పురస్కారంతో సత్కారం

భారతరత్న పురస్కారంతో సత్కారం బీసీ రాయ్ పలు రంగాల్లో చేసిన విశేష కృషికి గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయనను 1961లో ఫిబ్రవరి 4న భారతరత్న పురస్కారంతో సత్కరించింది. వైద్య రంగంలో ఆయన అందించిన సేవలకు గుర్తుగా ఆయన జన్మదినాన్ని డాక్టర్స్ డే నిర్వహించాలని నిర్ణయించారు. 1962 సంవత్సరం నుంచి డాక్టర్స్ డే నిర్వహిస్తున్నారు. వైద్య రంగంలో విశేష సేవలందించిన వారికి 1976 నుంచి బి.సి.రాయ్ పేరిట అవార్డులను ప్రధానం చేస్తున్నారు.

వైద్యవృత్తి పవిత్రమైంది

వైద్య వృత్తి అత్యంత పవిత్రమైంది. వృత్తిపట్ల నిబద్ధత, త్యాగనిరతి, సేవా తత్పరత ఉంటేనే వైద్యులకు మంచి గుర్తింపు సమాజంలో లభిస్తుంది. లాభాపేక్షతో కాకుండా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడడానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చే వైద్యులు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు. సహనం, ఓర్పు, దయాగుణం, సేవా లక్షణం ఉంటేనే ఈ వృత్తిలో రాణించగలుగుతారు. కేవలం డబ్బు సంపాదనే ధ్యేయంగా పని చేసే వైద్యులకు సమాజంలో తగిన గౌరవం ఉండదన్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

ఏఐఆర్ ధర్మాలను పాటించాలి

ఉత్తమ వైద్యుడు ఏఐఆర్ అనే మూడు ధర్మాలను తప్పనిసరిగా పాటించాలి.

ఏ అంటే అవైలబిలిటీ(అన్ని వేళలా రోగులకు అందుబాటులో ఉండాలి)

ఐ అంటే ఇంట్రెస్ట్(వృత్తిపై అభిరుచి, నమ్మకం కలిగి ఉండాలి)

ఆర్ అంటే రెగ్యులారిటీ(విధులను క్రమపద్ధతితో నిర్వహించాలి)

వైద్యుడి సేవ చాలా గొప్పది

డా. రేగల్ల రమాకాంత్,
సూపరింటెండెంట్,
ప్రభుత్వ ఆసుపత్రి, పెద్దపల్లి



వైద్యుడి సేవ చాలా గొప్పది. అనారోగ్యంతో ఉన్న రోగికి వైద్యులు చేసే సేవ సమాజంలో గొప్పది. అనారోగ్యం బారిన పడిన వారికి నిరంతరం వైద్యం అందిస్తూ వారి ప్రాణాలు కాపాడుతున్నారు. ప్రతి ఒక్కరూ వైద్యుల సూచనలు పాటిస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.

నవతెలంగాణ

వర్షాకాలంలో పిల్లలకు వచ్చే
వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

డా. రాజేష్ కొక్కుల,సిద్దార్థ పిల్లల హాస్పిటల్,పెద్దపల్లి



వర్షాకాలంలో పిల్లలకు వచ్చే వ్యాధుల పట్ల తల్లిదండ్రులు అప్రమ త్తంగా ఉండాలని పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ రాజేష్ కొక్కుల అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. వర్షాకాలంలో సాధారణంగా పిల్లలకు జలుబు, విరేచనాలు, చర్మ సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఇది కాకుండా తలనొప్పి, జ్వరం, మలబద్దకం, ఆకలి మందగించడం వంటి అనేక లక్షణాలు పిల్లల్లో కనిపిస్తాయి. డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా కేసులు కూడా వర్షాకాలంలోనే ఎక్కువగా నమోద వుతున్నాయి. పిల్లల్లో ఈ లక్షణాలు కనిపిస్తే తల్లిదండ్రులు అజాగ్రత్తగా ఉండకూడదు, వైద్యులను సంప్రదించి వెంటనే చికిత్స తీసుకోవాలి. వర్షాకాలంలో చిన్నారులకు ఫ్లూ, వైరల్ ఫీవర్, డయేరియా, టైఫాయిడ్, హెపటైటిస్, జాండిస్ (కామెర్లు) శరీర నొప్పి సర్వసాధారణం. వర్షాకాలంలో దోమలు, ఈగలు పెరుగుతాయి. ఇవి ఆహారం మీద వాలడం వల్ల అనేక వ్యాధులు వ్యాపిస్తాయి. వర్షాకాలంలో తేమ కారణంగా వైరస్‌లు, బ్యాక్టీరియాలు కూడా వృద్ధి చెందుతాయి. దీని వల్ల ఫ్లూ, ఆస్తమా,అలర్జీ, ఆస్తమా వచ్చే అవకాశం ఉంది. ఈ వ్యాధుల నుంచి పిల్లలను ఎలా రక్షించాలి. వర్షం పడిన తర్వాత చాలా చోట్ల మురికి నీరు పేరుకు పోతుంది. పిల్లలు నీటికి ఎక్కువగా ఆకర్షితులవు తుంటారు. చిన్న పిల్లలు దేనినైనా, ఎక్కడైనా ముట్టుకుని, అదే చేతి వేళ్లను నోటిలో పెట్టుకుం టారు.అటువంటి పరిస్థితిల్లో, వారు అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లలను మురికి నీటిలో ఆడుకోనివ్వకూడదు. ఇంటి చుట్టూ మురికి నీరు చేరకుండా చూసుకోవాలి. పిల్లలకు బయటి ఆహారం తినిపించకండి. పిల్లలు ఆడుకోవడానికి బయటకు వెళ్లినప్పుడల్లా నిండు చేతుల దుస్తులు ధరించాలి. తద్వారా దోమలు కుట్టవు. బట్టలు తడిస్తే వెంటనే మార్చుకోవాలి. స్విమ్మింగ్ పూల్లో పిల్లలను ఆడుకోనివ్వకూడదు. దీనితో పాటు, పిల్లల నోటిలో వేళు పెట్టకుండా ప్రయత్నించండి. ఇంట్లో లేదా బయట పిల్లలను నీటికి దూరంగా ఉంచండి. పిల్లలు తడి బట్టలు అస్సలు ధరించకూడదు. పిల్లలకి ఏదైనా సమస్య ఉంటే, అస్సలు అజాగ్రత్తగా వహించకుండా వైద్యుడిని సంప్రదించండి.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

• డా. గంప రోహిత్



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ జనరల్ ఫిజీషియన్ డా.గంప రోహిత్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదముంది. వాతావరణ మార్పుల వల్ల వివిధ రకాల వైరస్సు విజృంభిస్తాయి. వర్షాలు కురియగానే కొత్తనీరు పాత నీరు కలుస్తాయి. పరిసరాలు అపరిశుభ్రంగా మారడం వల్ల ఈగలు, దోమలు, ఇతర క్రిమికీటకాలు వ్యాప్తి చెందుతాయి. ముఖ్యంగా నీరు నిల్వ ఉండడం వల్ల దోమల లార్వా ద్వారా దోమలు పునరుత్పత్తి జరుగుతుంది. దోమల వల్ల మెదడువ్యాపుతో పాటు డెంగ్యూ జ్వరం వస్తుంది. డెంగ్యూ జ్వరం వచ్చేందుకు కారకమైన దోమల్ని నివారించడానికి చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా పట్టణాలు, గ్రామాల్లో పరిసరాల్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి. చెత్తచెదారం నిల్వ ఉండకుండా శుభ్రం చేసుకోవాలి. మురుగునీరు నిల్వ ఉండడం వల్ల దోమలు వృద్ధి చెందుతాయి. మురికికాల్వల్ని ఎప్పటికప్పుడు శుభ్రపర్చుకోవాలి. నీటి తొట్లు, కొబ్బరిబొండాలు, ఇతర పాత్రల్లో నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు వాలి గుడ్లు పెడతాయి. వాటికి అవకాశం ఇవ్వకుండా తగిన జాగ్రతలు తీసుకోవాలి. దోమల నివారణ కోసం తరచూ మందుల్ని పిచికారి చేసుకోవాలి. తాగేనీరు కూడా కలుషితం అవుతుంది. అందుకే తాగేనీటిని వేడి చేసుకొని తాగడం మంచింది. ఆహార పదార్థాలపై పైకప్పు ఉండేలా చూడాలి. వేడి వేడి ఆహార పదార్ధాలను తీసుకోవాలి. కూరగాయలు, ఇతర ఆహార పదార్థాలను శుభ్రంగా కడుకొని వండుకోవాలి.ఇంట్లో తీసుకునే ఆహారమే కాకుండా బయట తినే ఆహార పదార్థాల విషయంలోనూ జాగ్రతలు పాటించాలి. హోటళ్ల,ఇతర వీధి వ్యాపారాల వల్ల పానీపూరి, మిర్చి ఇతర తినుబండారాలను తీసుకోకుండా ఉంటే మంచింది. వర్షాకాలంలో ఆహార పదార్థాల తయారీలో శుభ్రమైన రక్షిత మంచినీటిని వినియోగించే అవకాశాలుండవు. కలుషితమైన ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల జీర్ణకోశపరమైన వ్యాధులు వస్తాయి. డయేరియా, వాంతులు ప్రబలుతాయి. అనారోగ్యకరమైన సమస్య తలెత్తిన వెంటనే వైద్యుల్ని సంప్రదించాలి. వైద్యులు సూచనల మేరకు తగిన జాగ్రతలు తీసుకోవడం పాటు మందులు వాడాలి. ముఖ్యంగా డెంగ్యూ విషయంలో దోమల నివారణ కోసం తగిన జాగ్రతలు తీసుకునే విషయంలో వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సామూహికంగా జాగ్రతలు పాటించాలి. డెంగ్యూ జ్వరం వస్తే లక్షణాలు కనిపించడానికి నాలుగైదు రోజులు పడుతుంది. అశ్రద్ధ చేయడం మంచిదికాదు. వెంటనే వైద్యుల్ని సంప్రదించి వైద్యం పొందాలి. లేదంటే ప్లేట్లెట్స్ పడిపోయి ప్రాణాప్రాయ పరిస్థితి ఏర్పడే అవకాశాలున్నాయి. చిన్న పిల్లలు, వృద్దులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారి విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలి. డెంగ్యూ దోమ కాటుకు గురవ్వడం జరిగితే శరీరంలో ఇతర అవయవాళ్లపై ప్రభావం పడుతుంది.

సమాజంలో వైద్యుల పాత్ర కీలకం

డా.రాజు,
రాజు ఆర్థో హాస్పిటల్,
పెద్దపల్లి



సమాజంలో వైద్యుల పాత్ర ఎంతో గొప్పనైనది. వ్యాధి నుండి వేగంగా కోలువకోవడంలో వారి జీవన ప్రమాణాలు పెంచడంలో వైద్యుల పాత్ర ఎనలేనిది. ప్రజలకు సేవలందించడం అదృ ష్టంగా బావిస్తారు. వ్యాధుల నుండి రక్షించ డంలో వైద్యుల కృషి, విజయాలను సూచిస్తుంది. వైద్యులందరికి జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు.

ఆరోగ్యవంతమైన దేశాన్ని తయారు చేయడంలో
వైద్యుల పాత్ర గొప్పది

డా. ప్రణీత్, ప్రణీత్ పిల్లల హాస్పిటల్, పెద్దపల్లి



వైద్యులు తమ నిస్వార్థ సేవ వల్ల దేవుళ్లుగా బావి స్తారు. రోగులకు వెనుకాడకుండా 2 4 పనిచేసేవారు వైద్యులు. ఆరోగ్యవంతమైన దేశాన్ని తయారు చేయడంలో వైద్యులు చేస్తున్న కృషి ఎనలేనిది. వైద్యులు తమ జీవితాలను రోగుల శ్రేయస్సు కోసం అంకితం చేస్తారు.

పిల్లల ఆరోగ్యం పట్ల
జాగ్రత్తలు పాటించాలి

డా. ఉదయ్, ఉదయ్ పిల్లల హాస్పిటల్, పెద్దపల్లి



సీజనల్ వ్యాధుల రాకుండా పిల్లల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ సీజన్లో పిల్లలకు సోకే సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, ఫ్లూ చికెన్ గున్యా వంటి రుగ్మతలను త్వరగా గుర్తించి చికిత్స తీసుకోవాలి. పీడియాట్రిక్స్, నేనటాలజీ, పీడియాట్రిక్ ఐసీయూ నెఫ్రాలజీ, యూరాలజీ వంటి చికిత్సలు అందుబాటులో ఉన్నాయి.

"వైద్యరంగ ఆణిముత్యం డాక్టర్ బీసీ.రాయ్"

"వైద్యో నారాయణో హరి" అన్నారు మన పెద్దలు. వైద్యుడు అన్న మాటకు 'నయంచేసేవాడు' అని అర్థం. తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యుడు మనకి పునర్జన్మని ఇస్తాడు. అందుకే వైద్యుడు భగవంతుడుతో సమానం. కనిపెంచిన తల్లిదండ్రుల తర్వాత, విద్యాబుద్దులు నేర్పే గురువు తర్వాత దేవుడుగా భావించేది వైద్యుడినే. తమ వఅత్తి పట్ల అంకిత భావంతో, చిరునవ్వుతో వైద్యం అందించాలనే తపనతో ఉంటారు డాక్టర్లు. ప్రతి వృత్తికి ఒక టైం అంటూ ఉంటుంది. కానీ కొన్నింటికి అసలు టైమింగ్స్ ఉండవు. అలాంటిదే వైద్య వృత్తి. ఇలా 24/7 రోజులు పని చేయడంలో డాక్టర్లు ముందువరుసలోఉంటారు. ఇలా ముందు వరుసలో ఉండే డాక్టర్లలో కూడా మొట్టమొదటి డాక్టర్‌గా డాక్టర్ బిదాన్ చంద్ర రాయ్ (డాక్టర్ బి.సి.రాయ్)ని చెప్పుకోవచ్చు. వీరు ప్రముఖ భారతీయ వైద్యులు. అద్వితీయ సేవలతో భారతీయ వైద్య రంగానికి విశిష్టమైన గుర్తింపు తీసుకువచ్చారు. వీరి పుట్టిన రోజు, చనిపోయిన రోజు ఒకే రోజు అయిన జులై 1వ తేదీని ప్రభుత్వం "జాతీయ వైద్యుల దినోత్సవం"గా ప్రకటించి వారి సేవలకు సముచితమైన గుర్తింపు గౌరవాన్ని ఇచ్చింది. వీరు వైద్యశాలే దేవాలయంగా, రోగులే దేవుడిగా భావించి అద్భుతమైన వైద్య సేవలను అందించి వైద్య రంగానికి వన్నె తెచ్చిన మానవత్వం మూర్తీభవించిన జాతిరత్నం డాక్టర్ బిదాన్ చంద్ర రాయ్.

డాక్టర్ బి.సి.రాయ్ 1882 జూలై ఒకటవ తేదీన బీహార్ రాష్ట్రం పాట్నా జిల్లా బద్దెపూడిలో జన్మించారు. హైస్కూల్ చదువు వరకు పాట్నా జిల్లాలో పూర్తిచేశారు. ఇంగ్లాండు వెళ్ళి ఎంబిబిఎస్, ఎమ్ఆర్సిపి, ఎఫ్ఆర్సిఎస్ లు అత్యధిక మార్కులతో విజయవంతంగా పూర్తిచేశారు. 1911లో వీరు తిరిగి స్వదేశానికి వచ్చి కలకత్తా మెడికల్ కాలేజీలో అధ్యాపకుడిగా జీవితం ప్రారంభించారు. వైద్యుడికి వైద్యం అందించగల శక్తిసామర్థ్యాలు, నేర్పరితనంతో పాటు ఎదుటి వారి సామాజిక స్థితిని కూడా అర్థం చేసుకోగల గొప్ప నేర్పరితనం ఉండాలని బలంగా నమ్మి ఈ సిద్ధాంతం తోనే వైద్య రంగానికి విశిష్ట సేవలను అందించి వైద్య రంగానికే వన్నె తెచ్చిన ఆణిముత్యం డాక్టర్ బీసీ.రాయ్

ఒక సామాన్య మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన వీరు వైద్య రంగంలో సేవలు అందిస్తూనే 1928లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యునిగా, 1937లో కలకత్తా నగరం మేయరుగా, 1943లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఎంసీఐ అధ్యక్షుడిగా వైద్య రంగంలో అనేక మార్పులు తీసుకువచ్చారు. అలాగే మేయరుగా స్థానిక పరిపాలన లో కీలక సంస్కరణలు తీసుకు వచ్చి ఆ నగరాన్ని రాష్ట్రంలోనే ప్రథమంగా నిలిపారు. నిబద్ధత, త్యాగ నిరతి అనే పదాలకు నిలువెత్తు నిదర్శనం. ఇంకా వీరు కలకత్తా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా విశిష్ట సేవలందించారు. ఇలా అంచలంచలుగా ఎదిగి 1948లో పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రి అయ్యారు. ముఖ్యమంత్రిగా వీరు అనేక సంస్కరణలు చేపట్టి పేద, మధ్య తరగతి వర్గాల అభ్యున్నతికి కృషి చేసి ఆ పదవికే వన్నె తెచ్చారు. ఇలా ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే అనేక వైద్య సంస్థల ఏర్పాటులో కీలకపాత్ర పోషించారు. "జాదవుపూర్ టీబీ ఆసుపత్రి చిత్తరంజన్ సేవాసదన్, కమల నెహ్రూ మెమోరియల్ హాస్పిటల్, విక్టోరియా ఇన్స్టిట్యూషన్, చిత్తరంజన్ క్యాన్సర్ హాస్పిటల్, చిత్తరంజన్ సేవాసదన్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్" లాంటి అనేక కీలక వైద్య విభాగాలన్నీ వీరి చేతుల మీదుగా నిర్మించబడ్డాయి. ఇంకా మహిళలకు సామాజిక సేవ, నర్సింగ్ శిక్షణ ఇప్పించడానికి ఆయన ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు.

ఇలా అన్నీ తానై అన్నిటా తానై అన్ని రంగాల్లో మీరు అందిస్తున్న సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 1961 ఫిబ్రవరి 4న భారతరత్న పురస్కారాన్నిచ్చి వీరి సేవలను వినువీధుల్లో ఎగుర వేసింది. వీరు 1962 ఫిబ్రవరి 1న మృతిచెందారు. వైద్య వృత్తిని పరమ పవిత్రంగా భావించి అద్భుతమైన సేవలను అందించిన డాక్టర్ బి.సి.రాయ్ ని డాక్టర్ల దగ్గర నుంచి ప్రతి ఒక్కరూ దేవుడిగా ఆరాధిస్తారు. వీరి సేవలను, ఆశయాల్ని ఆదర్శంగా తీసుకొని ఈతరం డాక్టర్లంతా కూడా వీరి బాటలోనే పయనిస్తు తమ లక్ష్యాన్ని మర్చిపోకుండా విశిష్టమైన సేవలందిస్తూ సమాజంలో వైద్యవృత్తికి గౌరవం, ప్రత్యేకమైన గుర్తింపుని తెస్తున్నారు. వీరి మీద ఉన్న గౌరవంతో అనేక సరికొత్త ప్రయోగాలు చేస్తున్నారు డాక్టర్లు. ఇలా వైద్యరంగం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరింత అభివృద్ధి చెందింది. మన శరీరంలోని ప్రధాన అవయవాలు కొన్నింటిని ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి మార్చి వైద్యరంగంలో అద్భుతాలు సృష్టిస్తూ ఎంతోమందికి పునర్జన్మనిస్తున్నారు ఈ తరం డాక్టర్లు.

ప్రపంచాన్ని అట్టుడికినట్టు ఉడికిస్తూ యావత్ ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కరోనా మహమ్మారిపై పోరాటం చేశారు..చేస్తున్నారు డాక్టర్లు. తమ ప్రాణాలను పణంగా పెట్టి మరీ కోట్లాదిమంది ప్రాణాలు కాపాడారు. తాము అనారోగ్యం పాలవుతామని తెలిసినా కూడా తమ ప్రాణాలను పణంగా పెట్టి వైద్యం అందిస్తూ కరోనా మహమ్మారితో యుద్ధం చేస్తూ ఎంతోమందికి పునర్జన్మనందించారు. పీపీఈ కిట్లతో వొళ్ళంతా ఉక్కిపోతున్నా, మాస్కుతో ఊపిరాడకున్నా, శానిటైజర్ వల్ల చేతులకు ఎలర్జీ సోకుతున్నా తమ వృత్తి పట్ల అంకితభావంతో రోగుల పట్ల ప్రేమ, జాలి, దయ, కరుణ రసాత్మక హృదయంతో రోగులకూ కనీవినీ ఎరుగని రీతిలో అద్భుతంగా సేవలనందిస్తూ కరోనా భూతానికి చెక్ పెడుతున్నారు. అందుకే నేను కనిపించే దైవం డాక్టర్ అంటాను. ఇంకా వీరు హెల్త్ చెకప్ లు రోగ నిర్ధారణ చికిత్స వంటి విషయాల మీద అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరిలో వైద్య వృత్తి పట్ల, వైద్యుని పట్ల నమ్మకం ఆసక్తి కలిగేలా చేస్తారు. ఇంకా "చికిత్స కంటే నివారణే మంచిదనే" కాన్సెప్టుతో ప్రజల్లో చక్కని అవగాహన కలిగిస్తున్నారు. ఆరోగ్య రక్షణకు సంబంధించిన విధి విధానాలను రూపొందించడంలో డాక్టర్ల పాత్ర అద్భుతం, అమోఘం. ఇలా పవిత్రమైన వైద్యవృత్తిని అంతే పవిత్రంగా నిర్వహిస్తూ పేదల ఆరోగ్యమే మహాభాగ్యంగా భావించే డాక్టర్లందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు.

- పింగళి భాగ్యలక్ష్మి, 9704725609



శ్రీ సిద్దార్థ హాస్పిటల్‌లో మహిళలకు ప్రత్యేక వైద్య సేవలు

డా.భార్గవి సుంకి, గైనకాలజిస్టు,పెద్దపల్లి

మహిళల కోసం శ్రీ సిద్దార్థ హాస్పిటల్ లో ప్రత్యేక వైద్య సేవలు అందిస్తు న్నాము. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు.

సీజనల్ గా వచ్చే అనారోగ్య సమస్యలను అదిగమించడం కోసం వర్షా కాలంలో కాచి వడబోసిన నీటిని తాగడం శ్రేయస్కరం. వర్షాకాలంలో వేడిగా వండుకున్న ఆహారాన్ని భుజించాలి.

ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఇంటి పరిసరాల్లో మురికి నీరు నిలువకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కరీంనగర్
సోమవారం జులై 01, 2024 www.navatelangana.com

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

కేంద్రమంత్రి బండి సంజయ్



మన్ కీ బాత్ వీక్షిస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్

నవతెలంగాణ - తిమ్మాపూర్

భారత ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ సందర్భంగా పర్యావరణం, మొక్కలు నాటడంపై ప్రధానంగా మాట్లాడారని, తల్లికి ఉన్న అత్యున్నత స్థానాన్ని గొప్పగా వివరించారని , అమ్మ పేరు మీద ఓ చెట్టు నాటాలని ప్రధాని పిలుపునిచ్చిన నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా తల్లి పేరిట ఓ మొక్క నాటాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం కేంద్రమంత్రి బండి సంజయ్ తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని స్థానిక నోముల వీరేశం ఇంట్లో వీక్షించారు. మన్ కీ బాత్ ప్రోగ్రాంను ఉద్దేశించి బండి సంజయ్ కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వరచారి, ఇనుకొండ నాగేశ్వర్‌రెడ్డి, కళ్యాణచంద్ర, తాళ్లపల్లి రాజు గౌడ్, చింతం శ్రీనివాస్, కిన్నెర అనిల్, గడ్డం అరుణ్ పాల్గొన్నారు.

సెక్యూరిటీ గార్డ్స్‌కు, వాచ్‌మెన్, స్వీపర్స్‌కు

వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

- తెలంగాణ ప్రయివేట్ సెక్యూరిటీ గార్డ్స్ రాష్ట్ర కన్వీనర్ యాటాల సోమన్న

నవతెలంగాణ - కరీంనగర్



మాట్లాడుతున్న రాష్ట్ర కన్వీనర్ యాటాల సోమన్న

కేంద్ర ప్రభుత్వం సెక్యూరిటీ గార్డ్స్‌కు, వాచ్‌మెన్, స్వీపర్స్‌కు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రయివేట్ సెక్యూరిటీ గార్డ్స్ రాష్ట్ర కన్వీనర్ యాటాల సోమన్న అన్నారు. ఆదివారం కరీంనగర్ జిల్లాలో ప్రయివేటు సెక్యూరిటీ గార్డ్స్ అలైడ్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పున్నం రవి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రయివేట్ సెక్యూరిటీ గార్డ్స్ రాష్ట్ర కన్వీనర్ యాటాల సోమన్న మాట్లాడుతూ.. దేశంలో 22000 కంటే ఎక్కువ ప్రయివేట్ సెక్యూరిటీ ఏజెన్సీ సేవలు పని చేస్తున్నాయని, సుమారు కోటిమంది సెక్యూరిటీ గార్డులు, హౌస్ కీపింగ్ కార్మికులు వివిధ సంస్థలలో పని చేస్తున్నారని అన్నారు. ఈ కంపెనీలు జీ-4, సెక్యూరిటీస్ జాబ్, బ్రింక్స్ ఆర్య, ఏపీ సెక్యూరిటీస్, ఎస్ఐఎస్ ఎస్బీఐ క్యాష్, సేఫ్, స్టార్ సెక్యూరిటీ సర్వీసెస్, ఒరాకిల్, ఎస్ఎఫ్ఎల్, ప్రో ఇంటరాక్టివ్, ఇండియన్ నార్త్ ఈస్ట్ తదితర పేర్లతో సేవలను నడుపుతున్నాయని అన్నారు. భద్రతా విభాగాలు చాలా వరకు మూలాధారంగా ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ, ప్రయివేట్ రంగ పరిశ్రమలు/సంస్థలు, ఈ ఏజెన్సీలకు చెందిన వేలాది మంది గార్డులు ప్రభుత్వ, ప్రయివేట్ రంగ బ్యాంకింగ్, ఆర్థిక సంస్థల్లో ఏటీఎం నిర్వహణ, నగదు నింపడంలో పని చేస్తున్నారని అన్నారు. ప్రత్యేకించి వాణిజ్య సముదాయాలు, కార్పొరేట్ ఆస్పత్రులు, యూనివర్సిటీలు, షాపింగ్ మాల్స్, మెట్రో స్టేషన్లు, రెసిడెన్షియల్ కమ్యూనిటీలు, హోటళ్లు, రెస్టారెంట్లు, పార్కులు, ప్లే గ్రౌండ్‌లు తదితర పబ్లిక్ ఏరియాలు, ఈ పనులన్ని ఈ సెక్యూరిటీ వర్కర్లు, ప్రయివేట్ సెక్యూరిటీ కంపెనీలు నియమించాయని తెలిపారు. ఈ సర్వీసెస్‌లో పని చేసే వారిలో ఎక్కువ మంది మ్యాన్‌గార్డింగ్ చేస్తున్నారు అని, ఈ సేవలు దేశ ఖజానాకు పెద్ద సహకారం అందిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ విధానాల వల్ల నిత్యావసర వస్తువులైన బియ్యం, గోధుమలు, పప్పులు, పప్పులు, తినుబండారాలు, వంటగ్యాస్, కూరగాయల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని అన్నారు. 2017 నుంచి జీఓఐ పెరుగుతున్న ధరల ప్రకారం కనీస వేతనాలను సవరించలేదని, దీంతో కార్మికుల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయి అని తెలిపారు. ప్రయివేట్ సెక్యూరిటీలలో నిమగ్నమైన కార్మికులు కేవలం రూ.7000ల నుంచి రూ.10000 నెలకు, విరామం లేకుండా 12 గంటల పని, రెట్టింపు వేతనం సాధారణం కాదు, భద్రతా సిబ్బంది నియామకం కోసం పీఎస్ఆర్ఏ చట్టం 2005 ప్రకారం, యజమాని తప్పనిసరిగా అపాయింట్‌మెంట్ లెటర్స్, ఫోటో గుర్తింపు కార్డులు, యూనిఫాం, షూ, ఇతర రక్షణ పరికరాలను అందించాలన్నారు. కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్, గ్రాట్యుటీ, లీవ్‌లు, విశ్రాంతి గదులు, తాగునీరు తదితరాలను అమలు చేయాలన్నారు. కేంద్ర చట్టం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు నిబంధనలను రూపొందించి కనీస వేతనాలు నిర్ణయించి అమలు చేయాలన్నారు. దేశ వ్యాప్తంగా చాలా ప్రభుత్వాలు ప్రయివేట్ సెక్యూరిటీ ఏజెన్సీల (నియంత్రణ) చట్టం 2005ని సరిగ్గా అమలు చేయడం లేదు అని, సెక్యూరిటీ ఏజెన్సీలు కార్మికులను పెద్దఎత్తున దోపిడీ చేస్తున్నాయి అని, సామాజిక భద్రత ప్రయోజనాలు సక్రమంగా అమలు కావడం లేదు అన్నారు. ఈపీఎఫ్‌లో యజమాని వాటా కూడా కార్మికుల వేతనాల నుంచి మినహాయించబడుతోందని తెలిపారు. కొన్ని చోట్ల యూనిఫాం, షూ ఇచ్చేందుకు కార్మికుల జీతాల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని, కొన్ని ఏజెన్సీల్లో కొత్తగా టెండర్లు వేసిన ప్రయివేట్ సెక్యూరిటీ ఏజెన్సీలు ప్రస్తుతం ఉన్న సిబ్బందిని తొలగిస్తున్నాయి అని తెలిపారు. పని ప్రదేశాల్లో గంటల తరబడి నిల్చోవడం, తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడంతో అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వాలు, కార్మిక శాఖ ఈ ఏజెన్సీల అక్రమాలను నియంత్రించడంలో విఫలమవుతున్నాయని అన్నారు. ఈ సమస్యలపై జోక్యం చేసుకుని ప్రయివేట్ సెక్యూరిటీ గార్డులు, హౌస్ కీపింగ్ కార్మికుల సంక్షేమం కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ మాట్లాడుతూ.. ప్రయివేట్ సెక్యూరిటీ ఏజెన్సీల (నియంత్రణ) చట్టం 2005ని అన్ని రాష్ట్రాలు. యూటీలలో సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు సెక్యూరిటీ, హౌస్ కీపింగ్ కార్మికులకు నైపుణ్యం ప్రకారం 45వ ఐఎల్‌సీ ఏకాభిప్రాయ సిఫార్సు ప్రకారం కనీస వేతనాలను నిర్ణయించాలన్నారు. 8 గంటల డ్యూటీ అమలు చేసి పూర్తి పరిహారం అందించాలన్నారు. బోనస్, వార్షిక సెలవులు, ప్రసూతి ప్రయోజనం, గ్రాట్యుటీ, కార్మికులతో సహా భద్రతా ఏజెన్సీలు అందించే అన్ని రకాల కార్మికులు తప్పనిసరిగా ఈపీఎఫ్, ఈఎస్ఐ చట్టం పరిధిలోకి రావాలన్నారు. కార్మికులకు సామాజిక భద్రత కల్పించేందుకు జాతీయ స్థాయి సెక్యూరిటీ, హౌస్ కీపింగ్ వర్కర్స్ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయండి అన్నారు. కార్మిక వ్యవస్థను బలోపేతం చేసి దోపిడీని అరికట్టాలన్నారు. ప్రయివేట్ సెక్యూరిటీ ఏజన్సీస్ రెగ్యులేషన్స్ యాక్ట్-2005ని విపరీతంగా ఉల్లంఘించే సెక్యూరిటీ ఏజెన్సీలను శిక్షించాలన్నారు. సెక్యూరిటీ ఏజెన్సీల ద్వారా నిమగ్నమైన కార్మికులందరికీ తప్పనిసరిగా అపాయింట్‌మెంట్ లెటర్స్, ఫోటో గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. పని ప్రదేశాలలో త్రాగునీరు, విశ్రాంతి గదులు, తగినంత నీటి సరఫరాతో శుభ్రమైన మరుగుదొడ్లు తదితర ప్రాథమిక సౌకర్యాలను అందించాలన్నారు. భద్రతా సిబ్బంది అందరికీ భద్రతా పరికరాలు, టార్చ్ లైట్లు, టోపీ, యూనిఫాం, వాషింగ్ అలవెన్స్ ఉచితంగా అందించాలని తెలిపారు. పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా అంతర్గత కమిటీలను ఏర్పాటు చేయాలని, పని ప్రదేశాలలో విశ్రాంతి గదులను ఏర్పాటు చేయాలన్నారు. నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ఏజెన్సీలు మారినప్పటికీ సెక్యూరిటీ గార్డులను కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు కామాద్రి ఆంజనేయులు, ఉట్ల ప్రభాకర్, సహాయ కార్యదర్శులు నోముల జగన్, తాళ్ల కుమార్, కోశాధికారి సండే సారీ ప్రసాద్, మెరుగు శివకుమార్, చొక్కా రావు, తాండ్ర కొమురయ్య, తూటి సత్తయ్య, బెజ్జంకి బాబు, గంగిపల్లి మధు, శంకర్ పాల్గొన్నారు.

ముగురు నీటితో తిప్పలు

నవతెలంగాణ - తిమ్మాపూర్



కాలనీలో నిలిచిన మురుగు నీరు

మండలంలోని మల్లాపూర్ గ్రామం ఐదవ వార్డులో నాలా కనెక్షన్ లేకుండానే వ్యవసాయ భూమిని భూయజమానులు ప్లాట్లుగా విక్రయించారు. దీంతో ఓపెన్ ప్లాట్లు కొనుగోలు చేసిన కొనుగోలుదారుల ప్లాట్‌లన్ని కూడా రోడ్డుకు చాలా లోతుగా ఉండటం వలన మట్టితో పూడ్చడం వలన మురుగు కాలువ, వర్షం ద్వారా వచ్చే నీరు వెళ్లడానికి అడ్డుకట్టలా మారింది. అలా మారడం వలన నెలల తరబడి నీరు నిలువ నిలిచి తీవ్ర దుర్గంధం, దోమలతో కాలనీవాసులకి డెంగ్యూ మలేరియా లాంటి విష జ్వరాలు వస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. కాలనీవాసుల ఇండ్లలోకి పాములు, కప్పలు, చెత్త కూడా రావడం వలన భయభ్రాంతులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్లాట్‌లకు కింది వైపునకు పూర్వం నుండి ఉన్న వరద కాలువ కూడా ఆక్రమించారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి మురుగు నీరు నిలువ లేకుండా చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

ఎమ్మెల్యే సత్యం సతీమణి రూపదేవి సంతాప సభ

నవతెలంగాణ - చొప్పదండి



చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూపదేవి అకాల మృతిపట్ల, మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం మండలంలోని కాట్నపల్లి ఎంపీటీసీ కట్టెకోల తారాలక్ష్మణ్ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రూపదేవి చిత్రపటానికి ఎంపీటీసీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో సునీల్, వేణు, కృష్ణ, నవీన్, దేవేందర్, కె.గంగరాజు, శ్రీనివాస్, ప్రభాకర్ పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

నవతెలంగాణ - శంకరపట్నం



శంకరపట్నం మండలం ముత్తారం వెళ్లే ప్రధాన రహదారిలో కరీంనగర్ సీపీ ఆదేశాల మేరకు ఆదివారం ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెంబర్ ప్లేట్ లేని వాహనాలను, ట్యాంపరింగ్ చేసిన, సగం నెంబర్ ప్లేట్ కలిగి ఉన్న వాహనదారులపై క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే ఇతరుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందన్నారు. మైనర్లు వాహనాలు నడిపి ఏదైనా ప్రమాదం జరిగితే క్రిమినల్ కేసులు తప్పవని ఎస్సై అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

డెయిరీ అధ్యక్షుడిగా రాజిరెడ్డి



నవతెలంగాణ - శంకరపట్నం

శంకరపట్నం మండలం కన్నాపూర్ పాల డెయిరీ అధ్యక్షుడిగా పిన్‌రెడ్డి రాజిరెడ్డిని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా పిన్‌రెడ్డి తిరుపతిరెడ్డి, పిన్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సాగర్‌రెడ్డి, నూనె ఐలయ్య గోపు వీరారెడ్డి, పిన్‌రెడ్డి తిరుపతిరెడ్డి, నాయిని నాగరాజు, కాటం కోమల్‌రెడ్డి, కొమరయ్యను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పాల ఉత్పత్తిదారులు, రైతులు పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ - చొప్పదండి



ఎంపీపీ ని సన్మానిస్తున్న అధికారులు

చొప్పదండి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఎంపీపీ చిలుక రవీందర్ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం పూర్తిస్థాయిలో మండలంలోని సమస్యలు లేవనెత్తకుండానే సాదాసీదాగా ముగించారు. వర్షాకాలం సీజన్లో మండలంలోని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని శాఖల అధికారులు కొన్ని సమావేశాలుగా రాలేకపోయినా వారిపైన చర్యలు తీసుకోవడంలో ఉన్నతాధికారులు విఫలమయ్యారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. అనంతరం ఎంపీటీసీల పదవి జులై మూడుతో ముగుస్తుండటంతో అధికారులు ఎంపీపీతోపాటు ఎంపీటీసీ లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జక్కని నరేందర్, ఎంపీడీవో వేణుగోపాలరావు, ఎంపీఓ రాజగోపాల్‌రెడ్డి, పీఆర్ ఏఈ విజయసారథి, ఎంపీటీసీలు బత్తుల లక్ష్మీనారాయణ, తోట కోటేష్ పటేల్, గోపు మంగమ్మనరేందర్‌రెడ్డి, గొల్ల సునందగట్టయ్య, కట్టెకోల తారాలక్ష్మి, సూపరిండెంట్ శ్రవణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ నరోత్తంరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ హరికృష్ణ, టైపిస్ట్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

టీ20 వరల్డ్ కప్ విజయం దేశానికి గర్వకారణం..

అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ - కరీంనగర్



కేక్ కట్ చేస్తున్న నరేందర్‌రెడ్డి

టీ20 వరల్డ్ కప్ ఫైనల్ చాలా ఉత్కంఠగా కొనసాగిందని, చివరికి టీం ఇండియా చారిత్రాత్మక విజయం సాధించడం దేశానికే గర్వకారణమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అన్నారు. టీం ఇండియా చారిత్రాత్మక విజయం సాధించడం పట్ల ఆదివారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉత్కంఠభరితంగా కొనసాగిన మ్యాచ్‌లో ప్రతి బాల్‌కి మ్యాచ్ మలుపు తిరిగిందని, భారత్ బౌలర్లు బుమ్రా, హార్దిక్ పాండ్య, అక్షర్ కీలక సమయలో వివిధ రకాలుగా బౌలింగ్ చేసి వికెట్లు తీసి భారత్‌కు చారిత్రాత్మక విజయం అందించారని చెప్పారు. ఈ విజయం భారతదేశానికి అంకితం చేయడం చాలా ఆదర్శనీయమైని చెప్పారు. రోహిత్ శర్మ చాలా చక్కటి ప్రణాళికలతో జట్టు సభ్యులను సమన్వయపరుస్తూ ప్రత్యర్థి జట్టు మీద పై చేయి సాధించడమే కాకుండా నియంత్రించడం చాలా స్ఫూర్తిదాయకమని చెప్పారు. అనంతరం ఆనోందోత్సాహన్ని విద్యార్థులు కేక్ కట్ చేసుకొని రెట్టింపు చేశారు. కార్యక్రమంలో వివిధ క్యాంపస్‌ల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. మ్యాచ్ అనంతరం విద్యార్థులు జయహో భారత్ నినాదాలు చేసి వారి అభినందనలు తెలియజేశారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

నవతెలంగాణ - గన్నేరువరం



గన్నేరువరంలో..

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని, ప్రతి ఒక్కరూ తమవంతుగా మొక్కలు నాటి సంరక్షించాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ పురస్కరించుకొని బీజేపీ మండల అధ్యక్షుడు నగునూరి శంకర్ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం మండల కేంద్రంలోని 192వ పోలింగ్ బూత్‌లో ప్రధానమంత్రి మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. కార్యక్రమంలో నాయకులు మచ్చ బాలరాజు, జాలి శ్రీనివాస్‌రెడ్డి, కుర్ర హరీష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ - చొప్పదండి

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ఎంతగానో దోహదం చేస్తాయని బీజేపీ చొప్పదండి పట్టణ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్ అన్నారు. పట్టణంలో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్‌ను పురస్కరించుకొని 156వ బూత్ అధ్యక్షుడు చల్ల అనూష్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో నాయకులు జిట్టా కుమార్, జాగిరి రాజేందర్, ఆకాష్, నిఖిల్, రవి, మనోహర్ పాల్గొన్నారు.



చొప్పదండిలో..

రామడుగు పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలి


తెలంగాణ మానవహక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.తిరుపతయ్య

నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెలిచాల గ్రామానికి చెందిన కూతాడి కనకయ్యను పోలీసులు చిత్రహింసలు పెట్టిన కేసులో మానవ హక్కుల వేదిక, దళిత లిబరేషన్ ఫ్రంట్ కలిసి ఉమ్మడిగా నిజనిర్ధారణ జరిపాయని తెలంగాణ మానవహక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.తిరుపతయ్య తెలిపారు. బృందంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.తిరుపతయ్య, కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు న్యాయవాది సలపాల రమేష్, దళిత లిబ్రేషన్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు మార్వాడి సుదర్శన్, కుల వివక్ష పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు టి.సురేష్ ఉన్నారని తెలిపారు. తమ విచారణలో భాగంగా బాధితుడి, అతని కుటుంబ సభ్యులను కలిసి వివరాలు సేకరించామని అన్నారు. అలాగే రామడుగు మండలం ఎస్సై సురేందర్ బాబుతోనూ ఫోన్‌లో మాట్లాడామని తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతయ్య మాట్లాడుతూ.. వెలిచాల గ్రామానికి చెందిన గొర్రెల వ్యాపారం చేసే ఒక వ్యక్తి తనకు చెందిన ఆరు గొర్రెలు ఎవరో ఎత్తుకెళ్లారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏప్రిల్ 22న గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేసినట్టు కేసు నమోదైందన్నారు. రెండు నెలల అనంతరం రామడుగు పోలీసులు ఈ నెల 11న వెలిచాల గ్రామానికే చెందిన కనకయ్యను ఉదయం నాలుగు గంటలకు ఇంటిలో నుంచి నిద్రలేపి పోలీస్ స్టేషన్‌కి తీసుకెళ్లి విపరీతంగా కొట్టారని అన్నారు. అక్కడ నుంచి కరీంనగర్ జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్‌లోని క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఉంచి వరుసగా రెండు రోజులు కొట్టిన తర్వాత 12వ తేదీ రాత్రి, లేవలేని స్థితిలో ఉన్న కనకయ్యను వారి బంధువులకు అప్పగించారని తెలిపారు. మరుసటి రోజు ఉదయం కూడా పోలీస్ స్టేషన్‌కు పిలిపించుకొని కొట్టాలని చూశారు అయితే, అప్పటికే విపరీతమైన జ్వరంతో బాధపడుతున్న కనకయ్యను ఇంటికి పంపించి తాము పిలిచినప్పుడు మళ్లీ రావాలని బెదిరించి పంపారు అని అన్నారు. 13 రోజుల గ్యాప్ అనంతరం 26న సాయంత్రం నాలుగు గంటలకు మళ్లీ పిలిపించుకొని ఎనిమిది మంది కానిస్టేబుళ్లు, ఎస్సై కలిసి రెండు దఫాలుగా కనుకయ్యను పోలీస్ స్టేషన్‌లో విపరీతంగా కొట్టారు అని చెప్పారు. గొర్రెల దొంగతనం తానే చేశానని ఒప్పుకోవాలని కొట్టారని బాధితుడు చెప్తున్నాడు అని తెలిపారు. తాను దొంగతనం చేసినట్టు ఒప్పుకోకపోతే ఇలాగే కొడుతూ చంపి వేస్తామంటూ పోలీసులు కొట్టారని కనకయ్య చెప్పాడు. ఆరోజు ఒక పేపర్‌పై సంతకం చేయించుకుని కనకయ్యను రాత్రి 10గంటలకు వదిలిపెట్టారు అని, 28వ తేదీ స్థానికంగా చికిత్స చేయించుకున్న కనకయ్య 29న కరీంనగర్ జిల్లా ఆస్పత్రికి వచ్చి అడ్మిట్ అయ్యాడు అని, ఇప్పుడింకా కరీంనగర్ జిల్లా ఆస్పత్రిలోనే చికిత్స పొందుతున్నాడని తెలిపారు. కరీంనగర్ జిల్లాలోని పోలీసులు లాఠీ, బెల్టులను నమ్ముకున్నంతగా రాజ్యాంగాన్ని నమ్ముకోవడం లేదు అని విమర్శించారు. అలాగే కరీంనగర్ జిల్లాలో కొంతకాలంగా కనీసం ఐదారు లాకప్ డెత్‌లు జరిగాయని అన్నారు. చిత్రహింసలు పెట్టడం, బాధితులు చనిపోయిన తర్వాత డబ్బులు ఇచ్చి కాంప్రమైజ్ చేయటం సాధారణమైపోయిందన్నారు. పాత ప్రభుత్వం పోయి కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత, ప్రజాస్వామ్యం మా ఏడవ గ్యారెంటీగా ఉంటుందని ముఖ్యమంత్రి ప్రకటించారు కానీ ఆచరణలో పోలీసు ప్రవర్తనలో, వ్యవహారాల్లో ఎలాంటి మార్పు కనిపించడం లేదు అన్నారు. ముఖ్యమంత్రే స్వయంగా హోం శాఖను నిర్వహిస్తున్నందున వారి కార్యాలయం తక్షణమే కల్పించుకొని అన్యాయంగా కనకయ్యను చిత్రహింసలకు గురిచేసిన రామడుగు ఎస్ఐని, పోలీసులను సస్పెండ్ చేయాలన్నారు. బాధ్యులైన రామడుగు పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాచారాల నిరోధక చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలన్నారు. అలాగే బాధితుడైన కనకయ్యకు అట్రాసిటీ చట్టం ప్రకారం రావలసిన పరిహారం ఇప్పించి తగిన వైద్యం చేయించి, ఆయన గౌరవంగా జీవించే హక్కును కాపాడాలని కోరారు.

ధరణి కమిటీ చైర్మెన్‌ను కలిసిన కొరివి వేణుగోపాల్

నవతెలంగాణ - కరీంనగర్



ధరణి కమిటీ చైర్మెన్ కోదండరెడ్డిని ఆదివారం హైదరాబాద్‌లో ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొరివి వేణుగోపాల్ కలిశారు. ఈ సందర్భంగా ఆయన ధరణి ఆర్ఓఆర్ 2020 యాక్ట్ ద్వారా గతంలో ఉన్న ఆర్ఓఆర్ 1971 యాక్ట్‌ను రద్దు చేయడం వల్ల రెవిన్యూ వ్యవస్థ మొత్తం కుప్పకూలిపోయిందని వివరించినట్టు చెప్పారు. 22 లక్షల ఎకరాల భూమి వివాదాస్పదంగా మారడం వల్ల వేలమంది రైతులు ఎలా తమ సమస్యలు పరిష్కరించుకోవాలో తెలియక సతమతమవుతున్నారన్నారని అన్నారు. కరీంనగర్ జిల్లాలో చనిపోయిన ఖాజీపూర్ రైతు వివరాలు, కరీంనగర్ కలెక్టరేట్‌లో ఒక రైతు ఎలా ఆత్మహత్య ప్రయత్నం చేసినాడో ఆయనకు వివరించారు. అధికారులు ముఖ్యంగా కలెక్టర్ కార్యాలయం సిబ్బంది ఎలా వ్యవహరిస్తున్నరో వారి తీరును తెలియజేసినట్టు చెప్పారు. సత్వరమే ధరణి సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు మరల ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ధరణి ఆర్ఓఆర్ 2020 యాక్ట్‌ను రద్దు చేసి నూతన చట్టాన్ని ప్రజలకు, రైతులకు లాభం జరిగేలా తీసుకురావాలన్నారు. అలాగే రెవెన్యూ డిపార్ట్మెంట్ సరిగా అమలు చేసే విధంగా ఉండాలని కోరినట్టు తెలిపారు.

మత్స్య పరిశ్రమను బలోపేతం చేయాలి

కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్

నవతెలంగాణ - జమ్మికుంట

కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లేష్ అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్‌గా ఎన్నికైన పిట్టల రవీందర్‌ను బండ ప్రకాష్‌తో కలిసి కేడీసీసీ బ్యాంకు జిల్లా వైస్ చైర్మన్ పింగళి రమేష్ పూలబొకే ఇచ్చి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పింగిలి రమేష్ మాట్లాడుతూ మత్స్య శాఖ సహకార సంఘాల అన్నింటికీ జిల్లా స్థాయిలో బాధ్యత రావడం అనేది గొప్ప విషయం అని అన్నారు. జిల్లాలో ఉన్నటువంటి అన్ని మత్స్య సహకార సంఘాల బలోపేతానికి అందరం కలిసి కట్టుగా కృషి చేయాలన్నారు. మత్స్య పరిశ్రమ అభివృద్ధి పథంలో సాగే విధంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర యువత అధ్యక్షుడు పండుగ బాలు, ముదిరాజ్ మహాసభ హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు జెకే, జవ్వాజి చిరంజీవి, సురేష్ ప్రశాంత్, చరణ్, బుమేష్ పాల్గొన్నారు.

క్రికెట్ పోటీ విజేతలకు బహుమతులను ప్రదానం




నవతెలంగాణ - శంకరపట్నం

శంకరపట్నం మండలం కేశవపట్నం హైస్కూల్ మైదానంలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ 5 క్రికెట్ పోటీలు ముగిసాయి. యంగ్ ఫైటర్స్ రన్నరప్‌గా, క్లాసిక్ వారియర్స్ విజేతలుగా నిలిచారు. ఎంపీటీసీటు ఏనుగుల అనిల్ ట్రోఫీలను స్పాన్సర్ చేశారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి చేతుల మీదుగా విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువకులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో గాజుల శ్రీనివాస్, వంగోజు సంపత్, పూరెల్ల ప్రశాంత్, బొంగోని మధుకర్, బీసీ సంఘం మండల అధ్యక్షుడు బొంగోని అభిలాష్‌గౌడ్, ఆదర్శ యూత్ అధ్యక్షుడు చెరుకు శివకుమార్ ప్రాల్గొన్నారు.

ఆటోడ్రైవర్ల శ్రమదానం

నవతెలంగాణ - శంకరపట్నం



శంకరపట్నం మండల కేంద్రంలోని కేశవపట్నం ఆర్టీసీ బస్టాండ్ ఆటో యూనియన్, అంబేద్కర్ చౌరస్తా కేశవ ఆటో యూనియన్ల ఆధ్వర్యంలో ఆదివారం శ్రమదానం చేశారు. కేశవపట్నం రహదారిపై పంపు లైన్ల కోసం తవ్వి వదిలిపెట్టిన కాలువల వలన టు, త్రీ, ఫోర్ వీలర్ వాహనాలకు కలుగుతున్న ఇబ్బందితో ఆటో డ్రైవర్లు సుంకరి కిషోర్, ముజ్జు సౌజన్యంతో సిమెంటు, కంకర, ఇసుకతో రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చారు. కార్యక్రమంలో సుంకరి కిషోర్, దొమ్మటి వెంకటస్వామి, పరమేశ్వర్, గడ్డం శ్రీకాంత్, రషీద్ బస్టాండ్ యూనియన్ సభ్యుడు ముజ్జు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
18
జగిత్యాల-పెద్దపల్లి
సోమవారం | జూలై 1, 2024 | www.navatelangana.com

లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

హాజరైన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్



ఎమ్మెల్యేని సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నవతెలంగాణ-మెట్‌పల్లి

మెట్‌పల్లి లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఆదివారం పట్టణంలోని ఎస్ఏర్ఎస్‌పి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించగా ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం నూతనంగా ఎన్నికైన 16వ కార్యవర్గ సభ్యులు, అధ్యక్షుడు ఇల్లెందుల శ్రీనివాస్, కార్యదర్శి రాకేష్ , కోశాధికారి నాంపల్లి వేణుగోపాల్‌లతో ప్రమాణ స్వీకారం చేయించి శుభాకాంక్షలు తెలిపారు. లయన్స్ క్లబ్ ద్వారా చేస్తున్న సేవలను మునుముందు కొనసాగించి, పేదలకు అవసరమైన కార్యక్రమాలను చేపట్టి లయన్స్ క్లబ్‌కి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు ఆంజనేయులు,లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాల్లో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

- అసైన్డ్, అగ్రికల్చర్ భూముల్లోనూ నిర్మాణాలు
- చోద్యం చూస్తున్న అధికారులు

నవతెలంగాణ-రాయికల్

మండలంలోని పలు గ్రామాల్లో అక్రమ కట్టడాలు, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుంది. పలుసార్లు అక్రమ కట్టడాలపై దృష్టి పెట్టాలని, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన వారిపై కఠినంగా వ్యవహరించాలని చెబుతున్న ఉన్నతాధికారుల మాటలు వట్టి మాటలుగానే కొట్టి పడేస్తున్నారు. గ్రామస్థాయి అధికారులు, మండలంలోని చింతలూరు గ్రామ శివారులోని ఓ వ్యవసాయ భూమిలో కమర్షియల్ భవన నిర్మాణం జరుగుతున్న అధికారుల చూపు మాత్రం ఆ వైపు పడటం లేదు. నాలా కన్వర్షన్ లేకుండా, పంచాయతీ అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణం జరుగుతున్న స్థానిక అధికారులు ఎలాంటి నోటీసులు జారీ చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఒడ్డె లింగాపూర్ గ్రామ శివారులో ఓ అక్రమ నిర్మాణానికి


చింతలూరు గ్రామ శివారులో వ్యవసాయ భూమిలోని కమర్షియల్ భవనం

పంచాయతీ కార్యదర్శి నోటీసులు జారీ చేసినప్పటికీ అనుమతులు తీసుకోకుండానే భవన నిర్మాణం చేయడం, భూపతిపూర్ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 58 లో అసైన్డ్ ల్యాండ్ లో సైతం పక్కాగా ఎలాంటి అనుమతులు లేకుండా కమర్షియల్ భవన నిర్మాణం జరిగిన అధికారులు పట్టించు కోకపోవడంపై ముడుపులు చెల్లిస్తే ఎక్కడైనా అనుమతులు లేకుండానే నిర్మాణాలు చేసుకోవచ్చు అనే చర్చ ఆయా గ్రామాల్లో జోరుగా వినిపిస్తుంది.

చింతలూరు శివారులో గల వ్యవసాయ భూమిలోని


భూపతిపూర్ గ్రామ పరిధిలో అసైన్డ్ భూమిలోని భవన నిర్మాణం

అక్రమ నిర్మాణం గురించి నవతెలంగాణ పంచాయతీ కార్యదర్శి వినోద్‌ను వివరణ కోరగా గ్రామ పంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు లేవని,నాలా కన్వర్షన్ కోసం సంబంధిత రైతు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఒడ్డెలింగాపూర్ శివారులో గల నిర్మాణం గురించి పంచాయతీ కార్యదర్శి కవితను వివరణ కోరగా నోటీసులు జారీ చేశామని తెలిపారు.భూపతిపూర్ గ్రామ శివారులోని అసైన్డ్ భూమిలో గల నిర్మాణం గురించి పంచాయతీ కార్యదర్శి హరి కృష్ణను వివరణ కోరగా నోటీసులు జారీ చేశామని,అసైన్డ్ భూమి రెవెన్యూ పరిధిలో ఉంటుందని గ్రామ సరిహద్దులు నిర్ణయించక పోవడంతో అట్టి నిర్మాణం, సర్వే నెంబర్ ఏ గ్రామానికి చెందినదనే విషయంపై రెవెన్యూ అధికారులను సంప్రదించాలని తెలిపారు.

ప్రభుత్వం ఆన్‌లైన్ విధానాన్ని ప్రవేశపెట్టినా క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే అధికారులు చేతివాటం ప్రదర్శిస్తూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులు పరిశీలించి చర్యలు తీసుకోకపోవడంతో నిబంధనలు పాటించకుండా గ్రామాల్లో ఎక్కడ పడితే అక్కడ భవన నిర్మాణాలు యథేచ్ఛగా నిర్మించారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్ని చోట్ల మాజీ ప్రజా ప్రతినిధులు అక్రమ కట్టడాలను ప్రోత్స హిస్తున్నారనే ఆరోపణలున్నాయి.ఇప్పటికైనా టాస్క్‌ఫోర్స్, సంబంధిత అధికారులు స్పందించి గ్రామాల్లోని అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేసి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఎంపీ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా


వినతి పత్రం ఇస్తున్న సభ్యులు

నవతెలంగాణ-మల్లాపూర్

గ్రామాలలోని సమస్యలను నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ముత్యంపేట గ్రామంలో పర్యటించగా రజక సంఘం సభ్యులు మడి ఎల్లయ్య గుడికి వెళ్లేందుకు సీసీ రోడ్డు కావాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామాలలోని సమస్యలను ఎంపీ అరవింద్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వాకిటి తిరుపతిరెడ్డి, బిజెపి ముత్యంపేట గ్రామ శాఖ అధ్యక్షుడు మరి పెల్లి శ్రీనివాస్, తెడ్డు వినోద్ పాల్గొన్నారు.

రైతుభరోసాపై అభిప్రాయ సేకరణ

జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి



మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి

నవతెలంగాణ-జూలపల్లి/ఎలిగేడు

ఎలిగేడు మండలం ధూళికట్ట రైతు వేదికలో రైతు భరోసాపై రైతుల అభిప్రాయ సేకరణ చేశారు. కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, దులికట్ట సహకార సంఘం చైర్మన్ పుల్లూరు వేణుగోపాలరావు హాజరై మాట్లాడారు. పెద్దపల్లి జిల్లాలో 20 సహకార సంఘాలు ఉన్నాయన్నారు. లక్ష పదివేల సన్న వరి సాగు అవుతుందన్నారు. రైతుబంధు ప్రభుత్వం మార్పుతో రైతు భరోసాగా మారుతుందని తెలిపారు. పది ఎకరాల వరకు రైతులకు రైతుబంధు అందించాలన్నారు. రూ.500 బోనస్ అన్ని వడ్లకు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘ చైర్మన్ పుల్లూరి వేణుగోపాలరావు, మానిటరింగ్ ఆఫీసర్ ఎండి ఇమ్రాన్, ఏఈఓ పద్మ, డైరెక్టర్లు పుల్లారావు, కాల్వ ఐలయ్య, భూసారపు రాజయ్య, కొమ్మ భూమయ్య, రేవెల్లి సమ్మయ్య, సీఈఓ రవీందర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ పదవి బీసీలకు కేటాయించాలి

నవతెలంగాణ-కోరుట్ల

కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి జనరల్ కోట నుంచి బీసీకి కేటాయించాలని యాదవ సంఘ నాయకులు కోరారు. కాంగ్రెస్ బడుగు బలహీన వర్గాలకు మేలు చేస్తుందని, తెలంగాణ వచ్చాక రాష్ట్రంలో మొదటి సారి ప్రభుత్వం లోకి వచ్చిన సందర్భంగా బీసీలకు అవకాశం కల్పించాలని కోరారు.

గ్రామీణ వైద్యుడికి అవార్డు ప్రదానం


అవార్డు అందజేస్తున్న సభ్యులు

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ప్రజలకు వైద్యం అందించడంతో పాటు కరోనా టైంలో ప్రజలకు అండగా నిలిచినందుకు ఆదివారం మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గారి జయంతి ఉత్సవాలు 2024 సందర్భంగా జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తెలుగు వెలుగు సాహితీ వేదికపై వేములకుర్తి గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు పెంట లింబాద్రి అరుదైన అవార్డు అందుకున్నాడు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఫిలిం భవనంలో బుద్ధపూర్ణ అవార్డును ప్రదానం చేసి సత్కరించారు.

భాస్కర్‌రావు 33వ వర్ధంతి సభ



నివాళి అర్పిస్తున్న ఏఐటీయుసి, సిపిఐ నాయకులు

నవతెలంగాణ-గోదావరిఖని

నల్ల నేలపై ఎర్రని సూర్యుడు భాస్కర్ రావు అని, కార్మికుల హక్కుల కోసం నిరంతర పోరాట యోధుడని ఏఐటీయుసి, సిపిఐ నాయకులు కొనియాడారు. ఆదివారం గోదావరిఖని భాస్కర్‌రావు భవన్‌లో ఏఐటీయుసి నేత అమరజీవి మాదిరెడ్డి భాస్కర్ రావు 33వ వర్ధంతి నిర్వహించారు. జరిగిన సభలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసి) ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, సిపిఐ నగర కార్యదర్శి కే.కనకరాజులు పాల్గొని మాట్లాడుతూ.. గోదావరిఖని ప్రాంతంలో సింగరేణి బొగ్గు గనులు ఏర్పడిన తర్వాత కార్మిక వర్గానికి సేవ చేయడానికి 1963లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా ఉన్న బి.విటల్ రావు భాస్కర్ రావును కొత్తగూడెం నుంచి ఒక టైపు మిషన్ ఇచ్చి గోదావరిఖనికి పంపించడం జరిగిందని, భాస్కర్ రావు గోదావరిఖని రాంనగర్‌లో ఒక గుడిసెలో నివాసం ఉంటూ, సూపర్ బజార్ దగ్గరలో యూనియన్ ఆఫీసును ఏర్పాటు చేసి, కార్మికుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమం కోసం కృషి చేస్తూ సేవలందించిన మహానేత భాస్కర్ రావు అని వారు కొనియాడారు. సభకు ముందు జీఎం ఆఫీస్ చౌరస్తా వద్ద ఉన్న భాస్కర్ రావు విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఐ, ఏఐటీయుసి నాయకులు వేల్పుల నారాయణ, ఎం.శేష్ కుమార్, ఎం.శ్రీధర్, బి.కనకయ్య, మద్దెల దినేష్, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్‌తో పాటు ఆయా గనుల ఫిట్ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్‌కు వినతి


వినతి పత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-బుగ్గారం

బుగ్గారం మండలంలోని గంగాపూర్ గ్రామంలో వడ్ల కొనుగోలు స్థలం చదును చేయించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల సుభాష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులతో విప్ మాట్లాడుతూ.. వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుభాష్,రెంటం శ్రీధర్, ఒరుపుల లచ్చన్న, శిరవేణి పెద్ద నరసయ్య, మామిడల శ్రీనివాస్,గుర్రపు రమేష్, రెంటం శేఖర్, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదవాలి

- మునూరు కాపు సంఘం
- జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఓడ్నాల రాజశేఖర్

నవతెలంగాణ-మల్లాపూర్

విద్యార్థులు పదో తరగతి నుంచి ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని విద్యను అభ్యసించాలని మున్నూరు కాపు సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఓడ్నాల రాజశేఖర్ అన్నారు. ఆదివారం మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన విద్యార్థులు ఇటీవల వెలువడిన పదో తరగతి పరీక్ష ఫలితాలతో పాటు ఎన్ఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన సందర్భంగా గుజ్జుల లక్ష్మీనరసయ్య, బొక్కల చరణ్య, సెవ్వ రిశాంత్, పెరిక కృష్ణప్రియను సన్మానించారు. అనంతరం పుస్తకాలను పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అందిపుచ్చుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. అలాగే భవిషత్‌లో జిల్లాలో ఉత్సహవంతులైన పేద విద్యార్థులకు ఉన్నత స్థాయిలో ఉద్యోగంలో స్థిరపడడానికి మున్నూరు కాపు జిల్లా సంఘం తరుపున ఎల్లపుడు సహాయ సహకారాలు అందిస్తూ ప్రోత్సహిస్తామని తెలిపారు. ఈ


సన్మానిస్తున్న జిల్లా అధ్యక్షుడు

కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముత్యాల శంకర్, జనరల్ సెక్రెటరీ సరికేల మహిపాల్, జిల్లా సెక్రెటరీ పుప్పాల మహేష్, జిల్లా సభ్యులు సమిండ్ల చిరంజీవి, ఆరే శ్రీనివాస్, ముత్యాల చంద్రశేఖర్, కనుక సంజీవ్, బొక్కల నాగరాజు, మార్గం నరేష్, ముత్యాల రమేష్, కాసారం భూమారెడ్డి, మొరపు జలపతి, కోల రాజేందర్, సిహెచ్ రమేష్, రాజేందర్, పేపర్ భూమేశ్వర్ పాల్గొన్నారు.

టీ20లో భారత్ గెలుపు పట్ల సంబరాలు


టపాకాయలు కాలుస్తున్న యువకులు

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

ఉత్కంఠ భరితంగా కొనసాగిన క్రికెట్ టి20లో భారత్ గెలుపు పట్ల ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో ఆదివారం ఉదయం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా యువకులు టపాకాయలు కాల్చి మిఠాయిలను పంపిణీ చేసుకొని భారత్ గెలుపు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో యువకులు అరె నరేందర్, బర్మా నాగేష్, రాధారపు జాన్సన్, మొగిలి బన్నీ, అన్నారపు రాకేష్, శ్రీకాంత్, సజన్ తదితరులు పాల్గొన్నారు

మున్నూరు కాపు సంఘం గ్రామ కమిటీ ఎన్నిక


నూతనంగా ఎన్నికైన సభ్యులు

నవతెలంగాణ-జూలపల్లి

మండలంలో మున్నూరు కాపు సంఘం కమిటీని కొప్పుల మహేష్, మండలాధ్యక్షుడు నాడం మల్లయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా గుమ్మడి శంకరయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడిగా నాడెం శ్రీధర్, ఉపాధ్యక్షులుగా బండి రాజయ్య, కటకం నరసయ్య, ప్రధాన కార్యదర్శి కటకం మల్లయ్య, బండి స్వామి, సహాయ కార్యదర్శి, వంగపల్లి వెంకటరమణ, కార్యవర్గ సభ్యులు సతీష్, రాజయ్య, లచ్చయ్య, నరసయ్య, మల్లయ్య, సలహాదారుడిగా జలపతి, లక్ష్మయ్య, తిరుపతిలను ఎన్నుకున్నారు.

గ్రామీణ ప్రాంతాలలో లయన్స్ క్లబ్ సేవలను విస్తృతం చేయాలి

- లయన్స్ క్లబ్ ఉప గవర్నర్ మోర భద్రేశం
- మల్లాపూర్ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-మల్లాపూర్

గ్రామీణ ప్రాంతాలల్లో లయన్స్ క్లబ్ సేవలను విస్తృతం చేయాలని లయన్స్ క్లబ్ ఉప గవర్నర్ మోర బద్రేశం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ వాసవి మాత ఆలయ ఆవరణలో నూతనంగా ఎన్నికైన కార్యవర్గం ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మల్లాపూర్ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని, గత ఎనిమిదేళ్లుగా మల్లాపూర్ మండల వ్యాప్తంగా ప్రజలకు సేవలను అందిస్తున్నారన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కంటి వైద్య శిబిరాలను అధిక సంఖ్యలో నిర్వహించి సుమారు 700 మంది రోగులకు ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వ హించినట్లు తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా తోట రాజారామ్, కార్యదర్శిగా సుతారి రాజేందర్, కోశాధికారిగా మార్గం రాజేశ్వర్‌లతో


నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న ఉప గవర్నర్

ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్లు శివ శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, జోనల్ చైర్మన్ గడ్డం శంకర్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు దేవ మల్లయ్య, రుద్ర రాంప్రసాద్, స్వామి, కనుక సంజీవ్, సభ్యులు తోట రాజరెడ్డి, ఇర్రి జైపాల్ రెడ్డి, ముత్యాల రమేష్, దారిశెట్టి చిన్నారెడ్డి, క్యాతం సురేష్ రెడ్డి, కొమ్ముల చిన్నారెడ్డి, తదితరులు, పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం


పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 2002-2003 పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలోని ధర్మారం స్వామి ఫంక్షన్ హాల్‌లో కలుసుకొని పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. 150 మంది పూర్వ విద్యార్థులు 15 మంది ఉపాధ్యాయులతో కలు సుకొని ఆటపాటలతో సంతోషంగా గడిపారు. చదువుకున్న రోజులలో చేసిన అల్లర్లు గుర్తుచేసుకొని సంతోషభరతులయ్యారు.

ఓదెల మల్లన్న ఆలయంలో భక్తుల రద్దీ


మల్లన్న ఆలయంలో పట్నాలు, బోనాలు సమర్పించుకుంటున్న భక్తులు

నవతెలంగాణ-ఓదెల

పెద్దపల్లి జిల్లాలోనే అతి పెద్ద శైవ క్షేత్రమయిన శ్రీ ఓదెల భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ రాష్ట్రాల, జిల్లాల,గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి పట్నాలు, బోనాలు సమర్పించుకొని స్వామి వారికి తనీలాలు సమర్పించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో సదయ్య, సిబ్బంది అన్ని సౌకర్యాలు కల్పించారు.

ఆర్మీ సోల్జర్ సాగర్‌కు సన్మానం


సన్మానించిన సేవాభారతి సభ్యులు

నవతెలంగాణ - మెట్‌పల్లి

మెట్‌పల్లి మండలం వెంపేట గ్రామానికి చెందిన పాటుకూరి సాగర్ హిమాచల్ ప్రదేశ్‌లో ఆర్మీ సోల్జర్‌గా ఎంపిక కాగా అతడిని సేవాభారతి స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఆదివారం సాగర్‌నీ ఘనంగా సన్మానించారు. వేంపేట గ్రామానికి చెందిన యువకుడు దేశ సేవ కోసం ఆర్మీకి ఎంపిక కావడం శుభపరి మానమన్నారు. దేశ సేవకోసం ఈనాటి యువత ముందుకురావడం అభినంద నీయమన్నారు. ఈ కార్యక్రమంలో గాజంగి జయకృష్ణ, బైరి దినేష్, గాజంగి రామస్వామి, అంబల్ల ధర్మరాజు, వివేక్, వినోద్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి స్థలాన్ని కబ్జా చేసిన సాయి లీల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

రామగుండం ఎమ్మెల్యేకు ఏఐవైఎఫ్ వినతి

నవతెలంగాణ-గోదావరిఖని



రామగుండం మండలం మల్యాపూర్ శివారు సర్వే నెంబర్ 83లో సింగరేణి స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్న సాయిలీలా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య డిమాండ్ చేశారు. ఆదివారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య మాట్లాడుతూ.. రామగుండం మండలం మల్యాపూర్ శివారు సర్వే నెంబర్ 83లో గల సింగరేణి స్థలం సాయి లీల బార్ అండ్ రెస్టారెంట్‌కు ఆనుకొని ఉండడం వల్ల ఆ స్థలం కనబడకుండా చుట్టూ చెట్లు నాటి సాయిలీల యాజమాన్యం దానిని పార్కింగ్ స్థలంగా వాడుకుంటుందన్నారు. సింగరేణి స్థలాన్ని వారు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని, దాదాపు 8 నుండి 10 గుంటల భూమి సుమారు రెండు కోట్లు విలువ చేసే స్థలాన్ని కాపాడడానికి సింగరేణి వెంటనే స్పందించి ఆ స్థలం చుట్టూ ప్రహరీ నిర్మాణం చేయాలని కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఆర్జీ-1 జీఎంకు ఫోన్ చేసిన వెంటనే సింగరేణి స్థలాన్ని కాపాడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లపెల్లి సురేందర్, రాణవేని సుధీర్ కుమార్, పోతరాజు నాగరాజు, తొట్ల సురేష్ పాల్గొన్నారు.


సన్మానం అనంతరం మండలి సభ్యులు

నాటక కళామండలి సభ్యులకు సన్మానం

నవతెలంగాణ-మల్యాల

తెలుగు వెలుగు సాహితి వేదిక మహానంది జాతీయ పురస్కారానికి మల్యాల శ్రీభక్త మార్కండేయ నాటక కళా మండలి సభ్యులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బండారి అశోక్, కుసుమ గణేశం, రాగుల రవీందర్, పన్నాటి సంతోష్, భోగ పురుషోత్తం, కొక్కుల సుధాకర్, బోద్దుల మహేందర్, దాసరి గంగారాం, గుమ్మడి మల్లేశం, బాలే శ్రీనివాస్, రాగుల సురేష్, గుర్రం మనశ్విను కరీంనగర్‌లో జరిగిన కార్యక్రమంలో తెలుగు వెలుగు సాహితి వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ జాతీయ చైర్మెన్ పోలోజు రాజ్ కుమార్ సన్మానించారు.

ఎస్సెంసుయల్ హెయిర్ డ్రెస్సింగ్ స్టూడిమో ప్రారంభం


ప్రారంభిస్తున్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

నవతెలంగాణ-గోదావరిఖని

ఎన్టీపీసీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్సెంసుయల్ హెయిర్ డ్రెస్సింగ్ స్టూడియోను ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, ఆయన సతీమణి మనాలీ ఠాకూర్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సెంసుయల్ హెయిర్ డ్రెస్సింగ్ స్టూడియో సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్‌తోపాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్వేంద్రియానాం.. నయనం ప్రధానం

- కండ్లు ఆరోగ్యంగా ఉంటే మనం ఆరోగ్యంగా ఉన్నట్లే
- నేత్ర వైద్యుడు డాక్టర్ మురళి కృష్ణ

సర్వేంద్రియానాం.. నయనం ప్రధానం.. అన్నారు. పెద్దలు. కండ్లు దేవుడు ఇచ్చిన అపురూపమైన వరం లాంటివి. అలాంటి కళ్లను మనం జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. మనం ఏ వస్తువును చూడాలన్నా, కళ్లు చాలా అవసరమని తెలిసినా చాలామంది కళ్ల విషయంలో అజాగ్రత్తగా ఉంటారు. కంటి నుంచి నీరుకారినప్పుడో, తలనొప్పిగా ఉన్నప్పుడో మామూలు అద్దాల దుకాణానికి వెళ్లి పరీక్షలు చేయించుకోకుండానే కంటి అద్దాలు తీసుకుంటారు. కానీ కళ్లను మనం జాగ్రత్తగా చూడకపోతే భవిష్యత్‌లో చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని తరుచు కంటి పరీక్షలు చేసుకోవాలని కంటి వైద్యులు సూచిస్తున్నారు. పిల్లలు, పెద్దవారిలో కనిపించే కంటి వ్యాధులు, నివారణ కు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై డాక్టర్ మురళీధర్ తో ముఖాముఖి..

– నవతెలంగాణ, సిరిసిల్ల టౌన్



కంటి చూపు తగ్గడానికి కారణాలు ఏమిటి ?

వయసు పెరిగే కొద్దీ దృష్టి సమస్యలు పెరుగుతాయి. వయస్సుతో పాటు కంటి చూపు తగ్గడానికి అత్యంత సాధారణ కారణాలు కంటిశుక్లం, గ్లాకోమా, డయాబెటిక్ రెటినోపతి, వయస్సు-సంబంధిత తదితర కారణాలు ఉన్నాయి.

గ్లాకోమా అంటే ఏమిటి?

ఇది కంటి లోపల ఒత్తిడి పెరగడం వల్ల వచ్చే కంటి వ్యాధిని ఇంట్రాకోక్యులర్ ప్రెజర్ అని కూడా అంటారు. కంటి ఒత్తిడి పెరగడం వల్ల ఆప్టిక్ నరాల దెబ్బతింటుంది. ఈ పరిస్థితి 50 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న రోగులలో చాలా సాధారణం, ప్రత్యేకించి కుటుంబ చరిత్రలో గ్లాకోమా ఉంటే . సకాలంలో చికిత్స చేయకపోతే, ఇది శాశ్వత దృష్టి నష్టానికి దారి తీస్తుంది.

సెల్ ఫోన్ వల్ల వచ్చే సమస్యలు ఏవి?

ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా అన్ని వయస్సుల వారికి మొబైల్ ఫోన్ వాడకంతోనే కంటి సమస్యలు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా చిన్న పిల్లల్లో వచ్చే కంటిసమస్యలు డ్రై ఐ, దీని వల్ల కంటిలోని నల్ల పాప పై ఉండే తడి ఆరిపోవడం తద్వారా కండ్ల మంట, ఎక్కువ సార్లు రెప్ప వేయడం, కండ్లు నలపడం, ఎర్ర బడటం, కంటిలో ఏదో కుచ్చుకున్నట్లు అవడం అనే లక్షణాలు ఉంటాయి. దూర దృష్టి లోపం, రెటీనా దెబ్బ తింటాయి.

కంటి రక్షణకు ఎలాంటి జాగ్రతలు తీసుకోవాలి?

కంటి చూపునకు ఆకు కూరలు, పండ్లు వంటివి తీసుకోవాలి. వేసవి రోజులలో చలువ కళ్లద్దాలు ధరించాలి. డిజిటల్ పరికరాల నుండి హానికరమైన కిరణాలను నిరోధించడానికి యువీ రక్షణ గ్లాసెస్ ఉపయోగించాలి. సంవత్సరం ఒకసారి అయినా నేత్ర విద్యుడిని సంప్రదించాలి.

మైనర్లు వాహనాలు నడిపితే క్రిమినల్ కేసులే..

డీఎస్పీ నాగేంద్ర చారి..



నవతెలంగాణ - వేములవాడ

"మైనర్లు వాహనాలు నడిపితే క్రిమినల్ కేసులే.. మైనర్ వాహనాలు నడపకుండా వారిని చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైనే ఉంది.." అని వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి అన్నారు. నెంబర్ ప్లేట్ ట్యాపరింగ్ చేసిన, సగం నెంబర్ ప్లేట్ కలిగి ఉన్న వాహనదారులపై క్రిమినల్ కేసులే, మద్యం తాగి వాహనాలు నడిపితే, మీ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడతాయి హెచ్చరించారు. ఈ సందర్భంగా వేములవాడ డి.ఎస్.పి నాగేంద్ర చారి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు వేములవాడ సబ్ డివిజన్ పరిధిలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో మైనర్ డ్రైవింగ్ 102, విత్ ఔట్ డ్రైవింగ్ లైసెన్స్ 194, సెల్ ఫోన్ డ్రైవ్ 156, విత్ ఔట్ నెంబర్ ప్లేట్241, డ్రంకెన్ డ్రైవ్ 126, ఓపెన్ డ్రింకింగ్ 124విత్ ఔట్ హెల్మెట్ 280, మొత్తం 1223కేసులు చేసినట్లు డీఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. పిల్లలు వాహనాలు నడిపితే ఇకపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, వారి భద్రత తల్లిదండ్రుల బాధ్యతే అని, మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే ఇక నుండి నడిపినవారితో పాటు వాహన యాజమానులపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు పేర్కొన్నారు. డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడపడం, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకపోవడం, నెంబర్ ప్లేట్ ట్యాంపరింగ్ చేయడం, సగం సగం నెంబర్ ప్లేట్లు కలిగి ఉండటం మద్యం తాగి వాహనాలు నడిపితే మీ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలు ప్రమాదంలో పడతాయని హెచ్చరించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం చట్టరీత్యా నేరమని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని అన్నారు.

ముందు జాగ్రత్తలతో సీజనల్‌కు వ్యాధులకు చెక్

- స్ట్రీట్ ఫుడ్‌కు దూరంగా ఉండాలి
- దోమలు పెరగకుండా చూడాలి
- పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సరేంద్రబాబు



నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్ :

నేడు డాక్టర్స్ డే పురస్కరించుకొని సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు వివరిస్తూ అమృత చిల్డ్రన్స్ హాస్పిటల్ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ గుండ్లూరు సురేంద్రబాబుతో నవతెలంగాణ ప్రత్యేక ఇంటర్వ్యూ..

సీజనల్ వ్యాధుల ప్రభావం ఎలా ఉంది..?

వాతావరణం మారడంతో సీజనల్ వ్యాధులు కూడా అంతే వేగంగా వ్యాపిస్తున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో కూడా ఇప్పటికే చాలా మంది సీజనల్ జ్వరాలతో మంచం ఎక్కారు. దగ్గు, జలుబు, గొంతు నొప్పి , జ్వరం, కడుపు నొప్పి, వాంతులు, విరోచనాలు, శ్వాసకోశ సమస్యలు, తిన్న ఆహారం జీర్ణం కాకపోవడం వంటివి సీజనల్ వ్యాధులుగా చెప్పుకోవచ్చు. అంతేకాకుండా వర్షాకాలంలో వచ్చే మరికొన్ని వ్యాధులు ఇన్ఫ్లూంజా, మలేరియా, డెంగ్యూ జ్వరం, టైఫాయిడ్, జ్వరంతోపాటు, హైపటైటిస్-ఎ, వ్యాధులు ప్రధానంగా వెలుగు చూస్తుంటాయి. ఇండ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం,

సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటీ?

చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. ఇలా చేయడం వల్ల అతి సార వ్యాధిని, ఇతర సీజనల్ వ్యాధులను కూడా దూరం చేయవచ్చు. తీసుకునే ఆహారం, నీటిని దూరంగా ఉంచడం వల్ల డయేరియా, టైఫాయిడ్ జ్వరం నుంచి రక్షణ పొందవచ్చు. డెంగ్యూ, మలేరియా జ్వరాలు సోకకుండా ఉండాలంటే దోమలు కుట్టకుండా దోమతెరలు, రిపల్లెటంట్లు ఉపయోగించాలి. మాస్క్ ధరించడం వల్ల సాధారణ జలుబు, ఫ్లూ వంటి శ్వాసకోశ వ్యాధుల నుంచి దూరంగా ఉండడమే కాకుండా.. కోవిడ్, మంకీ పాక్స్ రాకుండా జాగ్రత్తలు వహించవచ్చు. పానీ పూరి, పండ్ల రసాలు, ఇతర జంక్ ఫుడ్ దూరంగా ఉండాలి. కానీ వాటి బదులు ముందు నుంచే ఇంట్లో ఉపయోగించే చిట్కాలను ట్రై చేస్తే.. అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టొచ్చు. ముఖ్యంగా ఇప్పుడు చాలామందికి జలుబు చేస్తోంది. వారమైనా ఈ జలుబు తగ్గదు.. జలుబుతో దగ్గు, జ్వరం కూడా ఎటాక్ చేస్తాయి. వీటన్నింటినీ ఎదుర్కోవాలంటే శరీరం సిద్ధంగా ఉండాలి.

గృహవైద్యం ఎలా పనిచస్తుంది.. రెమెడీస్ ఎమిటీ?

సుగంధ ద్రవ్యాలు : సుగంధ ద్రవ్యాలు తీసుకోవడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. సుగంధ ద్రవ్యాల్లో యాంటీ ఇన్ఫమేటరీ గుణాలు, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు, యాంటీ మైక్రో బయల్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఇమ్యూనిటీ వ్యవస్థను బలపరుస్తాయి. అల్లం, పసుపు, మిరియాలు, మెంతులు, పుదీనా, తులసి, ఆకులు ఇలాంటివి.

ఉప్పు నీటి ఆవిరి : ఉప్పునీటిని పుకిలించినా, ఉప్పునీటి తో ఆవిరి పట్టించినా.. జలుబు, దగ్గు రెండు తగ్గుతాయి. ఇవి బ్యాక్టీరియా వైరస్లు పెరగకుండా చేస్తాయి.

మిరియాల పాలు : జలుబు, దగ్గు తగ్గేందుకు మిరియాల పాలు చక్కగా హెల్ప్ చేస్తాయి. గ్లాసుడు గోరువెచ్చటి పాలల్లో కొద్దిగా పసుపు, కొద్దిగా మిరియాల పొడి కలిపి తాగితే మంచి ఫలితం ఉంటుంది. జలుబు ఎక్కువగా ఉంటే రోజుకు రెండుసార్లు తాగవచ్చు.

హెర్బల్ టీలు : జలుబు, దగ్గు, జ్వరం తగ్గడానికి బాడీని హైడ్రేట్గా ఉంచాలి. నీళ్లు తాగకపోతే హెర్బల్ టీలు తాగండి. అల్లం, పసుపు, పుదీనా, జీలకర్ర, ధనియాలు, నిమ్మరసం ఇలాంటివి అలసటను కూడా తగ్గిస్తాయి.

కేటీఆర్ అనుచరుల భూ కుంభకోణాన్ని బహిర్గతం చేస్తాం..

కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కెకె మహేందర్‌రెడ్డి



నవతెలంగాణ - సిరిసిల్ల : గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ ఏమీ వదలలేదని, వారి అడుగుజాడల్లోనే సిరిసిల్ల నియోజకవర్గంలో కేటీఆర్ అనుచరులు భూ కుంభకోణాలకు పాల్పడ్డారని, ప్రభుత్వ భూములను పంచి పెట్టారని వాటిని త్వరలోనే బహిర్గతం చేస్తామని కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కెకె మహేందర్ రెడ్డి అన్నారు. సిరిసిల్లలోని ఆయన నివాసంలో ఆదివారం జరిగిన సమావేశంలో మహేందర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన కేటీఆర్ ఉత్తరాలు రాస్తున్నారని, ఎంతసేపు ఆరోపించడం కాదని, సమస్యకు పరిస్కార మార్గాలు చూపాలని హితవుపలికారు. సిరిసిల్లలో నేతన్నల చావులన్నీ ప్రభుత్వ హత్యలే అంటున్న కేటీఆర్ ఈ హత్యలకు మూలం నువ్వు కాదా? అని ప్రశ్నించాడు. సిరిసిల్లలో బతుకమ్మ చీరల పేరిట కేటీఆర్ పెట్టిన బకాయిలు 110కోట్లు చెల్లిస్తున్నామన్నారు. వైస్సార్ హయాంలో నేతన్నలకు విద్యుత్ సబ్సిడీ ఇస్తే, మీరొచ్చాకా నేతన్నలు విద్యుత్ బకాయి పడ్డారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగినన్ని ఆత్మహత్యలు, ఏ ప్రభుత్వంలో జరగలేదని, మా ప్రభుత్వం వచ్చాక పౌర హక్కులు, పత్రిక స్వేచ్ఛ వచ్చాయన్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలో కేటీఆర్ అర్హులకు కాకుండా, ఆయన అడుగులకు మడుగులొత్తే వాళ్లకు ప్రభుత్వ భూములు పంచారని తెలిపారు. బద్దెనపల్లిలో సర్వే నెంబర్ 555లో 236మందికి ఇష్టారాజ్యంగా ప్రభుత్వ భూమిని పంచిపెట్టి, అర్హులకు అన్యాయం చేశాడని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, పార్టీ మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్ కుమార్ సీనియర్ నాయకులు వైద్య శివ ప్రసాద్ గడ్డం నరసయ్య, బైరినేని రాము పాల్గొన్నారు.

పవర్ లూమ్స్‌తోనే నేతన్న బతుకులు

- తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్
- జూలై 7నుంచి పోరు యాత్రకు పిలుపు


మాట్లాడుతున్న కూరపాటి రమేష్

నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్ : పవర్ లూమ్స్‌తోనే నేతన్నల బతుకులు ముడిపడి ఉన్నాయని, వాటిపైనే నేత కుటుంబాలు ఆధారపడ్డారని తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్ అన్నారు. సిరిసిల్లలోని చేనేత వస్త్ర వ్యాపార సంఘ భవనంలో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల ఐక్యవేదిక సమావేశం తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్ హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల చేనేత, పవర్లూమ్ పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోయి వాటిపై ఆధారపడిన కార్మికులు ఉపాధి కోల్పోయి ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఓవైపు పనులు లేక తినడానికి తిండి లేక ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యల7 కు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు అధికారులకు ప్రజా ప్రతినిధులకు విన్నవించుకున్నా సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితో ఇప్పటివరకు రాష్ట్రంలో దాదాపు 10మంది నేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నట్లు తెలిపారు. ఇలాంటి దారుణ పరిస్థితులలో చేనేత, పవర్లూమ్ పరిశ్రమలలో నెలకొన్న సంక్షోభాన్ని నివారించి, నేతన్నల ఆత్మహత్యలు జరగకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తెలంగాణ చేనేత కార్మిక సంఘం, తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ - సీఐటీయూ ఆధ్వర్యంలో జూలై 7న సిరిసిల్ల నుంచి నేతన్న పోరు యాత్ర ప్రారంభమవుతుందన్నారు. ఈ యాత్ర ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా చేనేత, పవర్లూమ్ కేంద్రాలలో పర్యటించి కార్మికుల సమస్యలు తెలుసుకుంటామన్నారు. జూలై 15న చలో హైదరాబాద్ నేతన్న గర్జన సభను చేపడుతున్నట్లు తెలిపారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని నేతన్న పోరు యాత్ర విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల ఐక్యవేదిక జేఏసీ సభ్యులు గోలి వెంకటరమణ, తాటిపాముల దామోదర్, ఆడెపు భాస్కర్, మంచె శ్రీనివాస్, యెల్దండి శంకర్, కోడం రమణ, గోనె పర్శరాములు, సిరిమల్ల సత్యం, కుమ్మరి కుంట కిషన్, నక్క దేవదాస్, కట్టెకోల లక్ష్మీనారాయణ, గౌడ రాజు, కోడం అశోక్, ఏనుగుల ఎల్లయ్య, బండారి అశోక్ పాల్గొన్నారు.

సేవ చేస్తేనే ప్రజలు గుర్తిస్తారు

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



నవతెలంగాణ - చందుర్తి : ప్రజా సేవ చేసినప్పుడే ప్రజలు గుర్తిస్తారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం చందుర్తి మండల పరిషత్ చివరి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 1996నుంచి 2009వరకు ఇదే మండలంలో జెడ్పీటీసీ, ఎంపీపీగా పనిచేసిన తాను నేడు ప్రజల ఆశీర్వదంతో చట్ట సభలకు వెళ్లానని తెలిపారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యుల పదవీకాలం జులై 4తో ముగియడంతో చివరి సమావేశంను ఆయన ఉద్దేశించి మాట్లాడారు. ప్రజల్లో ఉన్నప్పుడు విమర్శలు వస్తాయి వాటిని ఎదుర్కొన్నప్పుడే ఎదుగుతామని సభ్యులకు సూచించారు. ప్రజలతో అధికారులతో ఫ్రెండ్లీగా ఉంటే సమస్యలు పరిష్కరం అవుతాయని పేర్కొన్నారు. సమావేశంలో అధికారులు ప్రగతి నివేదికలు చదివి వినిపించగా సమగ్రంగా లేకపోవడంతో అధికారులు పని తీరు మార్చు కోవాలని సూచించారు. విద్యుత్ శాఖ, ఐసీడీఎస్, ఈజీఎస్ శాఖల పనితీరుపై ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఏ ఒక్క అధికారి వద్ద సరైన జవాబు లేకపోవడంతో అధికారులు సమన్వయ లోపంతో పని చేస్తున్నారన్నారు. స్త్రీ శక్తి భవన్ ప్రారంభం కాకముందే విద్యుత్ బిల్లు ఎలా వస్తుందని సంబంధిత అధికారిని ప్రశ్నించారు. అంతకుముందు జెడ్పీచైర్‌పర్సన్ న్యాల కొండ అరుణ మాట్లాడుతూ ప్రజలతో అధికారులతో స్నేహ పూరితంగా ఉన్నప్పుడే మంచి గుర్తింపు ఉంటుందన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా మొదటి జెడ్పీప చైర్‌పర్సన్‌గా పని చేయడం ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. అనంతరం లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్, జెడ్పీటీసీ నాగం కుమార్, ప్యాక్స్ చైర్మెన్ తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

డీఎస్‌కు మున్నూరు కాపుల సంతాపం



నవతెలంగాణ - సిరిసిల్ల: మున్నూరు కాపుల ముద్దుబిడ్డ డి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో ఉమ్మడి రాష్ట్రంలోనే కీలక పాత్ర పోషించాడని, ఆయన క్రమశిక్షణ గల నాయకుడు అని మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య అన్నారు. సిరిసిల్లలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్‌లో పట్టణ అడ్‌హాక్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన డి శ్రీనివాస్ సంతాప సభలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు బొప్ప దేవయ్య మాట్లాడుతూ డి.శ్రీనివాస్ మున్నూరు కాపు సామాజిక వర్గానికి చేసిన సేవ ఎనలేనిదని సీనియర్ రాజకీయ నాయకులుగా తెలుగు ప్రజల అభిమానాన్ని చూరగొని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలకపాత్ర పోషించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్‌హక్ కమిటీ కన్వీనర్ అగ్గి రాములు , గౌరవ అధ్యక్షులు నీలి శంకర్ ఆకుల సత్యనారాయణ పల్లికొండ నర్సయ్య చొక్కి శ్రీనివాస్ లింగంపల్లి సతీష్ తోట శంకర్ దుమాల రవి నాయిని కిషన్ కోడిమ్యాల వేణు కుల్ల సత్తయ్య ఇప్పపూల రాజు కొట్టే శ్రీనివాస్ ల్యాగల బాగయ్య ఇప్పపూల లక్ష్మణ్ బత్తుల భూమేష్ కూస లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రాజన్న ఆలయ అభివృద్ధిపై సీఎం పట్టుదలతో ఉన్నారు

సీఎం ఆదేశాలతో గోశాలను పరిశీలించిన ఓఎస్డీ శ్రీనివాస్, ప్రభుత్వ విప్ ఆది..



నవతెలంగాణ - వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి కోడెల విశిష్టత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బాగా తెలుసునని, ఇప్పటివరకు జరిగిన చాలా సమావేశాల్లో కోడెల సంరక్షణపై సీఎం చాలాసార్లు ప్రస్తావించారని సీఎం ఓఎస్డీ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం తిప్పాపూర్‌లోని గోశాలను ఓఎస్డీ శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేసి, కోడెల సంరక్షణ కొరకు చేపటాల్సిన అంశాలపై అధికారులతో చర్చించారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలసి ఆలయ మీడియాతో మాట్లాడారు. రాజన్న భక్తులు ఎంతో విశ్వాసంతో చెల్లించుకునే కోడె మొక్కుల పట్ల ముఖ్యమంత్రికి పూర్తి విశ్వాసం, నమ్మకం ఉందని, కోడెల దీనస్థితిని అధ్యయనం చేసే క్రమంలో ఇప్పటికే ముఖ్యమంత్రి ఆదేశాలతో ఎండోమెంట్ కమిషనర్ గోశాలను సందర్శించడం జరిగిందని అన్నారు. అదే క్రమంలో తాను కూడా గోశాలను పరిశీలించానని అన్నారు. చిన్నగా ఉన్న గోశాల స్థలంలో 1500 కోడెల సంరక్షణ కష్టంగా ఉందని, కోడెల సంరక్షణ కొరకు ఇప్పుడు ఉన్న7 షెడ్లతో పాటు మరో రెండు షెడ్లు వేసేందుకు నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే 1.11 కోట్లతో గోశాలలో ఫ్లోరింగ్ వేసేందుకు నిధులు మంజూరయ్యాయని, గోశాల అభివృద్ధికి ఇంకెన్ని నిధులు కావాలన్నా ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కోడెలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి ఆరోగ్య స్థితిగతులను పరిశీలిస్తూ, పౌష్టికాహారం అందించడం, బలహీనంగా ఉన్న కోడెలకు వైద్యం చేయించడం కొరకు వెటర్నరీ డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. వీలైతే గోశాలకు వచ్చే కోడెలను వివిధ మఠాలకు, గుర్తింపు పొందిన గోశాలలకు, వ్యవసాయం చేసే రైతులకు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి పట్టుదలతో ఉన్నారని, గత 5నెలల క్రితమే రాజన్న ఆలయం, గోశాల అభివృద్ధి కొరకు రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో గతంలో వెనక్కి వెళ్లిన వీటీడీఏ నిధులు రూ. 20కోట్లను తిరిగి రప్పించడం జరిగిందని, మధ్యలో ఎన్నికల కోడ్ వల్ల అభివద్ధిలో కొంత ఆలస్యం జరిగిందని అన్నారు.రాజన్నకు కోడె మొక్కులు చెల్లించుకునే భక్తులు ఆరోగ్యంగా, పాలు మరచిన, నిర్ణీత వయసు నిండిన కోడెలను మాత్రమే సమర్పించాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రామకష్ణ, ఆలయ అధికారులు అర్చకులు,సిబ్బంది తోపాటు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి అరెస్ట్

- నిందితుడిపై పలు స్టేషన్లలో 21కేసులు..
- హత్య కేసులో రౌడీ షీట్

నవతెలంగాణ - సిరిసిల్ల : రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ముస్తాబాద్ మండలం నామాపూర్ తండాకు చెందిన భూక్య గురు బాబు అనే వ్యక్తి పోలీస్ కానిస్టేబుల్ విధులకు ఆటంకం కల్పిస్తూ దాడికి పాల్పడడంతో పాటు అతనిపై వివిధ పోలీస్ స్టేషన్లలో 21 కేసులు ఉండగా ఓ హత్య కేసు ఉండడంతో గురు బాబుపై రౌడీ షీట్ ఉందని దాడికి పాల్పడిన కేసులో అతన్ని జైలుకు పంపినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ.. ముస్తాబద్ మండలం నామపూర్ తండాకు చెందిన భూక్య గురు బాబు అలియాస్ బాబు అనే వ్యక్తి ఈనెల 25న రాత్రి ఇసుక దొంగ రవాణా చేసి దుబ్బాకలో అమ్ముకుందామని డ్రైవర్ ప్రశాంత్‌ను 26న రాత్రి 2.30గంటల ప్రాంతంలో రామలక్ష్మణపల్లి గ్రామ శివారులోగల మానేరు వాగుకి పంపగ అక్కడి నుంచి ఇసుక నింపుకొని దుబ్బాక వైపు వెళ్లుటకు బయలుదేరుతుండగా నామాపూర్ చెరువు కట్ట మీద పోలీసులు ఆ ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. డ్రైవర్ ప్రశాంత్ వెంటనే ట్రాక్టర్ యజమాని భూక్య గురుబాబుకు ఫోన్ చేయగా ఆయన అక్కడికి చేరుకొని మళ్లీ నా ట్రాక్టర్ పట్టుకొని సీజ్ చేస్తారా... గతంలో పలు పోలీస్ స్టేషన్‌లలో 23 కేసులలో వాహనాలు సీజ్ చేయడం జరిగిందని, మర్డర్ కెసులో కూడా నాపై రౌడీషీట్ ఉన్నదని అతను బెదిరింపులకు గురిచేశాడు. ఈసారి ఎలాగైనా పోలీస్‌ల నుండి తప్పించుకోవాలని డ్రైవరును దింపి గురుబాబు ట్రాక్టర్ ఎక్కి నా ట్రాక్టర్ పట్టుకొవద్దని, అడ్డు రావద్దని హెచ్చరిస్తూ విధులలో ఉన్న కానిస్టేబుల్ సత్యనారాయణను గాయపరిచి తన డ్రైవర్‌ను కారులో ఎక్కించుకొని పారిపోగా కేసు నమోదు చేసి ఆదివారం నామపూర్ గ్రామ శివారులో ముస్తాబద్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించారని ఎస్పీ తెలిపారు. అతనిపై ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో 14కేసులు తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్‌లో రెండు కేసులు వేములవాడ పోలీస్ స్టేషన్‌లో ఒకటి గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌లో ఒకటి సిద్దిపేట జిల్లా దుబ్బాక పోలీస్ స్టేషన్‌లో మూడు కేసులతోపాటు ఒక హత్య కేసులో రౌడీషీట్ ఓపెన్ చేసినట్లు ఎస్పీ వివరించారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం..

నవతెలంగాణ - వేములవాడ : వేములవాడ పట్టణంలో గీత విద్యాలయం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం (1998-1999ఎస్ఎస్‌సి బ్యాచ్) ఆదివారం మహదేవ్ ఫంక్షన్ హాల్‌లో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరూ కుటుంబ సభ్యులతో కలిసి ఉపాధ్యాయులను సన్మానించి సత్కరించారు. పాఠశాలలో ఆనాటి జరిగిన స్మృతులను నెమరు వేసుకుంటూ... ఒకరితో ఒకరు ఆప్యాయంగా పలకరించుకొని అందరి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనంతో పండగ వాతావరణం నెలకొంది. ముందుగా గీత విద్యా సంస్థల కరస్పాండెంట్ అయాచితుల రాంప్రసాద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. 25 ఏండ్ల తర్వాత కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆశీస్సులతో ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్,భాను ప్రకాష్,విద్యార్థులు సీఐ (ఆర్)సంపత్ కుమార్, వేములవాడ మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్, లయన్స్ క్లబ్ వేములవాడ పట్టణ అధ్యక్షుడు కట్కం శ్రీనివాస్, కీర్తి కిషోర్ కుమార్, రైకన్నపేట క్రాంతి కుమార్, మల్యాల ఉపేందర్, పండుగ తిరుపతి, పిట్టల మధు, రాజేంద్రప్రసాద్,నరేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి,కనుకయ్య బండారి అనిల్ కుమార్, దైత సతీష్ కుమార్, సుమ,సంధ్య,వరలక్ష్మి,సునీత,పూర్వ విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



బావిలో పడిన పిల్లి

రక్షించిన అగ్నిమాపక పోలీసులు

నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్


పిల్లిని కాపాడేందుకు బావిలోకి దిగుతున్న అగ్నిమాపక అధికారి

ప్రమాదవశాత్తు బావిలో పడిన పిల్లిని రక్షించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. సిరిసిల్ల అగ్నిమపక పోలీసులు. స్థానికుల వివరాల ప్రకారం సిరిసిల్ల పట్టణం స్థానిక శివాలయం దగ్గర మోహనమూర్తికి అనే వ్యక్తికి చెందిన ఇంటి బావిలో ఆదివారం ప్రమాదవశాత్తు ఓ పిల్లి పడింది. గమనించిన కుటుంబ సభ్యులు తమ పిల్లి బావిలో పడింది అని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న రెస్క్యూ టీం తాడు సాయంతో బావిలో కి పిల్లిని బయటకి తీశారు. ఈ సందర్భంగా పిల్లిని కాపాడి మానవత్వాన్ని చాటుకున్న అగ్నిమాపక సిబ్బందికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. అగ్నిమాపక అధికారి నరేందర్, సిబ్బంది మహిపాల్, షాబీర్ నవీన్ కుమార్, ఆఫీజ్ ఉన్నారు

కళాకారులకు డప్పులు ప్రదానం..

రొమాల లక్ష్మణ్ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్..



నవతెలంగాణ - వేములవాడ

వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో రొమాల లక్ష్మణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రొమాల లక్ష్మణ్ 19వ వర్ధంతి వేడుకలు, స్మారక అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమనికి ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రొమాల లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలు అర్పించారు. అనంతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూకలమర్రి గ్రామంలోని పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించి , నగదు బహుమతి అందించారు.. కళాకారులను సన్మానించి, డప్పు కళాకారులకు డప్పులను ప్రదానం చేశారు.. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రోమాల లక్ష్మణ్ పౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. తండ్రి ఆలోచనలను ముందుకు తీసుకుపోవడానికి ఫౌండేషన్ ఏర్పాటు చేసి వివిధ సేవ మార్పుల ద్వారా సేవ చేస్తున్న రోమల ప్రవీణ్ అభినందించారు. ప్రభుత్వం తరుపున ప్రజలకు సేవలు అందిస్తున్నప్పటికీ వివిధ మార్గాల ద్వారా ఫౌండేషన్ సభ్యులు సేవా కార్యక్రమాలు కొనసాగించడం పట్ల అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం ధ్యేయంగా పని చేస్తుందన్నారు. దాట్లో భాగంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం కల్పించామని,ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంచడం,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ చేసి తీరుతామన్నారు. ఈ సందర్భంగా గతం నుంచి ఈ ప్రాంతంతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. రానున్న రోజుల్లో ఫౌండేషన్ ద్వారా మరిన్ని కార్యక్రమాల ద్వారా ముందుకు పోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు వకులాభరణం శ్రీనివాస్, ఎంపీటీసీ రంగు వెంకటేష్ గౌడ్, రోమాల ప్రవీణ్ పాల్గొన్నారు.

ఆటో బోల్తాపడి మహిళ మృతి

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట



మండలంలోని రాజన్నపేట గ్రామంలో ఆదివారం వీర్నపల్లి వెళ్తున్న ఆటో రాజన్నపేట వద్ద ఆటో బోల్తాపడి బొడ్డు చంద్రవ్వ మృతి చెందింది. గ్రామస్తుల వివరాల మేరకు కొనరావుపేట మండలంలోని ధర్మారం గ్రామానికి చెంది బొడ్డు చంద్రవ్వ రాజన్నపేట గ్రామంలో ఆటోపై వెళ్తుండగా చంద్రవ్వ ఆటో బొల్తా పడడంతో అక్కడికక్కడే మృతి చెందింది.

ఎమ్మెల్యే సతీమణికి నాయకుల నివాళి

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సతీమణి రూపాదేవి దశదిన కర్మ హైదరాబాద్‌లోని శామీర్‌పేట సమీపంలో గల పుష్ప గార్డెన్స్‌లో జరగగా ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం పాల్గొని రూపాదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యాక్షులు షేక్ గౌస్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యాక్షులు మర్రి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఏలూరి రాజయ్య, బుగ్గ కృష్ణమూర్తి శర్మ, పందిళ్ళ లింగం గౌడ్, కొమిరిశెట్టి తిరుపతి, మల్లేశం, బండారి బాల్‌రెడ్డి, బొందుగుల దేవారెడ్డి, ఒగ్గు బాలరాజు, బుచ్చిలింగి సంతోష్, సూడిద రాజేందర్, బానోత్ రాజు నాయక్, భాస్కర్ జాదవ్, ఇమాం, సలీంలు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ - చొప్పదండి



చొప్పదండి పట్టణంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల 1999 - 2000 ఏడవ తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2000 - 2003 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం పట్టణంలోని ఒక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. సందర్భంగా తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేముల జనార్దన్, పూర్ణచందరావు, ప్రకాష్, లక్ష్మీనరసయ్య, విశ్వనాథం, ఊర్మిళాదేవి, అనితదేవి, మంజుల, జలజరని, మాధురి, వినోద, ఇందిర, యశోద, భారతి పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
పెద్దపల్లి-జగిత్యాల
సోమవారం | జులై 1, 2024 | www.navatelangana.com

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-మల్యాల



మాట్లాడుతున్న అయిల్నేని సాగర్ రావు

మల్యాల మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పోతారం ప్రత్యేక సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు అయిల్నేని సాగర్ రావు మాట్లాడుతూ..రెండు సంవత్సరాల్లో కనీసం ఒక్క పంట అయినా సాగు చేసి పంట పండించే రైతులకు రైతుబంధు ఇవ్వాలన్నారు. 10 ఎకరాల లోపు వ్యవసాయ భూమి కలిగి ఉండి సాగు చేసుకునే రైతులకు రైతుబంధు ఇవ్వాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం వారు అందించే రైతు బంధుకు ఇంకా కొంత మేర ఆర్థిక సహాయం జమ చేసి ఎకరానికి రూ.10వేల చొప్పున ఆర్థిక సహాయం రైతుకు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా సహకార అధికారి రాం మోహన్, అసిస్టెంట్ రిజిస్టర్ మల్లేశం, జూనియర్ అసిస్టెంట్ అశోక్ కుమార్, సంఘం పాలక వర్గ సభ్యులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణికే బొగ్గు గనులను కేటాయించాలి

- ప్రభుత్వ స్థలాల్లో ఇండ్లు నిర్మించుకున్న పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్

నవతెలంగాణ-గోదావరిఖని



మాట్లాడుతున్న ముత్యంరావు



మాట్లాడుతున్న సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్

బీజేపీ ప్రభుత్వం బొగ్గు గనుల వేలం ఆపి సింగరేణికి నేరుగా కేటాయించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ డిమాండ్ చేశారు. ఆదివారం సీపీఐ(ఎం) పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక శ్రామిక భవన్ కార్యాలయంలో ఆదివారం రాజకీయ శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. అంతకు ముందు రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎరవెళ్లి ముత్యంరావు క్లాసులకు ప్రారంభోపన్యాసం చేశారు. ఈ క్లాసులకు వేల్పుల కుమారస్వామి ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా భూపాల్ మాట్లాడుతూ.. మంచిర్యాల జిల్లాలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాకును బిజెపి ప్రభుత్వం వేలం వేస్తున్నదని, సింగరేణి కంపెనీ కూడా ప్రయివేట్ సంస్థలతో వేలంలో పోటీపడాలనే పరిస్థితికి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. శ్రావణపల్లిలో సింగరేణి సంస్థ బొగ్గు తవ్వాలని, కేంద్ర ప్రభుత్వం వేలం ద్వారా ప్రయివేట్ సంస్థలకు బొగ్గు గనులు తవ్వే అవకాశం కల్పించడం సరైంది కాదన్నారు. రాష్ట్రం నుంచి బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి హైదరాబాద్ కేంద్రంగా వేలం ప్రారంభించడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. బొగ్గు గనులన్నీ ప్రయివేట్ సంస్థలకు ఇచ్చిన తర్వాత సింగరేణికి ఇంకా ఏమి మిగులుతుందన్నారు. క్రమంగా సింగరేణి సంస్థను బలహీనపరిచి, నిర్వీర్యం చేసే ప్రయత్నం కేంద్రం చేస్తుందని అన్నారు. రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ఉండి కూడా బొగ్గు గనుల వేలాన్ని అడ్డుకోలేకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రస్తుతం సింగరేణిలో 40 వేల మంది పర్మినెంట్ కార్మికులు ఉంటే మరో 30 నుండి 35 వేల మంది కాంట్రాక్టు కార్మికులకు ఉపాధి కల్పిస్తున్నదని అన్నారు. రికార్డు స్థాయిలో అతి తక్కువ ధరకే నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేస్తున్న ఘనత సింగరేణి సంస్థకే చెందుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వల్ల తెలంగాణ ప్రజానీకానికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. శ్రావణపల్లి బ్లాకుతో పాటు మిగతా బ్లాకలను కూడా తక్షణమే సింగరేణికి అప్పగించాలన్నారు. రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకొని శాసనసభ తీర్మానం చేయాలని లేని పక్షంలో ప్రజానీకాన్ని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చూడుతామని హెచ్చరించారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సుమారు 6 వందల మంది ప్రభుత్వ స్థలాల్లో ఇండ్లు నిర్మించుకుని సంవత్సరంన్నర నుండి అక్కడే నివాసం ఉంటున్నారు. వీరికి అసెంబ్లీ ఎన్నికలకు ముందే పట్టాలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పడి 6 నెలలు గడిచింది అయినప్పటికీ ఇంతవరకూ హామీని అమలు చేయలేదని అన్నారు. పైగా పేదలు వేసుకున్న గుడిసెలు తొలగించే కార్యక్రమం చేస్తున్నారని అన్నారు. ఇది సరైన నిర్ణయం కాదని అలాంటి నిర్ణయాలను వెంటనే విడనాడాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది కార్మికులు కనీస వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారికి కనీస వేతనాలు 26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికులను, ప్రజలను ఏకం చేసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏ.మహేశ్వరి, ఎం.రామాచారి, జిల్లా కమిటీ సభ్యులు జి.జ్యోతి, ఎస్.శంకర్, బి.గణేష్, ఎం.శ్రీనివాస్, ఎస్.రవీందర్, నాయకులు, కార్యకర్తలు ఎస్.నర్సయ్య, ఎన్.బిక్షపతి, ఓదెలు, జి.లక్ష్మారెడ్డి, వి.నాగమణి, రాజమౌళి, సురేష్, కె.శివ కుమార్, ప్రశాంత్, సందీప్, భాగ్య, దీప, జమున, హమీద, సజన, క్రాంతి, రాము, రాజయ్య, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

మోడీ మన్‌కి బాత్

నవతెలంగాణ-గోదావరిఖని:

ప్రధాని మోడీ నిర్వహించిన మన్‌కి బాత్ కార్యక్రమాన్ని బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో పలు బీజేపీ నాయకులు కలిసి వీక్షించారు. ప్రధాని మోడీ దేశ, అంతర్జాతీయంగా పలు విషయాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బరుపటి నారాయణ,కందుల సంతోష్, తిప్పని హరీష్, మెంత్రి సురేష్, ఆర్యూటి హరీష్, మెండె వెంకటేష్, ఎండి రహీం, తిప్పని స్వామి, తోట సాగర్, నిరోష, గుండు రమ, ఆకాంక్ష, భాగ్య, పద్మ పాల్గొన్నారు.

కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇన్‌చార్జి పరామర్శ

నవతెలంగాణ-మేడిపల్లి

నిరుద్యోగుల సమస్యలపై ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న విద్యార్థి నాయకుడు మోతిలాల్ నాయక్‌ను గాంధీ హాస్పిటల్‌లో కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు పరామర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ప్రకటనపై సానుకులంగా ఉందని, ప్రభుత్వంతో మాట్లాడి నిరుద్యోగులకు న్యాయం చేస్తానని దీక్షను విరమించాలని వెలిచాల రాజేందర్‌రావు కోరారు. వారి వెంట ఆలిండియా ట్రైబల్ జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్ భూక్య భాస్కర్ నాయక్ ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే సుంకె జన్మదిన వేడుకలు



తీర్థ ప్రసాదాలు అందిస్తున్న అర్చకులు

నవతెలంగాణ-మల్యాల

చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ జన్మదినం సందర్భంగా కొండగట్టులో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జనగం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి సిఎండి బలరామ్‌కు ట్రీ మ్యాన్ ఆఫ్ తెలంగాణ అవార్డు

- 6 జిల్లాల్లో 35 చిన్న అడవులను సృష్టించినందుకు గుర్తింపు
- హైదరాబాద్‌లో ప్రదానం చేసిన ప్రముఖ గ్రీన్ మ్యాపుల్ సంస్థ

నవతెలంగాణ-గోదావరిఖని:

సింగరేణి సంస్థను పర్యావరణ హిత సంస్థగా మార్చడమే కాకుండా అందరిలోనూ పర్యావరణ స్ఫూర్తిని పెంచేందుకు తానే స్వయంగా 18 వేలకు పైగా మొక్కలు నాటి, తెలంగాణలోని 6 జిల్లాల్లో 35 చిన్న అడవులను (మినీ ఫారెస్ట్) సష్టించినందుకు గుర్తింపుగా సింగరేణి సంస్థ చైర్మన్ ఎండీ ఎన్.బలరామ్‌కు గ్రీన్ మ్యాపుల్ ఫౌండేషన్ వారు ట్రీ మాన్ ఆఫ్ తెలంగాణ అనే ప్రతిష్టాత్మక అవార్డును ప్రదానం చేశారు. శనివారం రాత్రి హైదరాబాద్‌లో నిర్వహించిన గ్రీన్ మ్యాపుల్ ఫౌండేషన్ -2024 అవార్డుల ప్రదానోత్సవంలో ఆ సంస్థ ఎండీ అశుతోష్ వర్మ, ఎన్టీపీసీ, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ఉన్నతాధికారులు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్‌కు ఈ అవార్డును అందజేశారు.

కంపుకొడుతున్న 'ఖమ్మంపల్లి'

- గ్రామంలో అస్తవ్యస్తంగా పారిశుధ్య నిర్వహణ
- రోగాల బారిన పడుతున్న ప్రజలు



కాలువలో చెత్తా చెదారం, పెరిగిన పిచ్చి మొక్కలు

నవతెలంగాణ-ముత్తారం

ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో పారిశుధ్య లోపించి దుర్గంధం వెదజల్లుతోంది. సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసిన తరువాత ప్రత్యేకాధికారి పాలనలో ఖమ్మంపల్లి గ్రామంలో అస్తవ్యస్తంగా మారింది. మండల అధికారులకు ప్రత్యేకాధికారులుగా అదనపు బాధ్యతలు అప్పగించడంతో అటు విధులు ఇటు అదనపు బాధ్యతలను నిర్వహించడంలో వారు విఫలమవుతున్నారు. దీంతో గ్రామాల్లో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయి. గ్రామంలోని డ్రెయినేజీల్లో చెత్తాచెదారం పేరుకుపోయి, పిచ్చి మొక్కలు పెరిగిన మురుగు నీరు ముందుకు పోవడం లేదు. అంతేగాకుండా మురుగు నీరు రోడ్లపైకి చేరింది. ఈగలు, దోమలు వృద్ధి చెందుతున్నాయి. అసలే వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రత్యే కాధికారి స్పందించి పారిశుధ్య పనులు చేపట్టాలని కోరుతున్నారు.

ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ప్రజా చైతన్యంతో పోరును తీవ్రతరం చేద్దాం

సిపిఐఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు నందిరామయ్య పిలుపు

నవతెలంగాణ-గోదావరిఖని:



జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ప్రజా చైతన్యంతో పోరును తీవ్రతరం చేద్దామని సిపిఐఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు నందిరామయ్య పిలుపునిచ్చారు. గోదావరిఖనిలో సిపిఐఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జనరల్ బాడీ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో పెద్దంపేట గ్రామానికి చెందిన యువ నాయకుడు బండి అశోక్ నాయకత్వంలో యువకులు సిపిఐఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం సిపిఐఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు నంది రామయ్య మాట్లాడారు. దేశంలో సమసమానత్వం రావాలంటే, ప్రజల మధ్య నెలకొన్న అంతరాలు పోవాలంటే ప్రజా చైతన్యం కావాలన్నారు. ప్రజా పోరాటాలు నిర్మించాలని, ఈ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా పోరును తీవ్రతరం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మోడీ ప్రభుత్వం మూడోసారి గద్దెనెక్కిన తర్వాత ప్రశ్నించే ఉపాను తలదన్నే విధంగా కొత్త చట్టాన్ని తెచ్చి ప్రశ్నించే గొంతులను అణగదొక్కాలని మోడీ ప్రభుత్వం చూస్తోందని అన్నారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టాలని చూస్తున్న మోడీ ప్రభుత్వ చర్యలను అడ్డుకోవాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. దీనికి భారతదేశంలో విప్లవోద్యమ నిర్మాణం జరగాలని అన్నారు. విప్లవోద్యమ సైన్యాన్ని నిర్మించాలని, ప్రజలను చైతన్యవంతం చేసి విప్లవోద్యమ నిర్మాణంలో భాగస్వామ్యం చేయాలని, అప్పుడే మోడీ ప్రభుత్వ విధానాలను అడ్డుకోగలమని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజా పోరును మరింతగా తీవ్రతరం చేయాలని, దానిలో యువత ప్రధాన పాత్రను పోషించాలని, ఆ దిశగా సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా ప్రజా పోరాటాలను నిర్మిస్తున్నదని అన్నారు. ప్రజలంతా దానిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్, అంతర్గాం మండల కార్యదర్శి గుమ్మడి వెంకన్న, పిఓడబ్ల్యు రాష్ట్ర నాయకురాలు కోడిపుంజుల లక్ష్మి, పివైఎల్ రాష్ట్ర నాయకులు పెండ్యాల రమేష్, సిపిఐఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా నాయకులు ఆడెపు శంకర్, మార్త రాములు పాల్గొన్నారు.

డాక్టర్ మీద నమ్మకం ఉంచాలి

- పెషెంట్‌ను కాపాండేందుకే ప్రతీ వైద్యుడి కృషి
- డాక్టర్ అంటే సొసైటీలో ఓ రోల్ మోడల్
- కావాలని ఎవరూ తప్పులు చేయరు
- ప్రజల్లో వైద్య సేవలపై అవగాహన పెరగాలి
- ఐఎంఏ రామగుండం ఏరియా అధ్యక్షుడు డాక్టర్ అనిల్‌కుమార్



నవతెలంగాణ- రామగుండం

వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనది. ఈ సమాజంలో డాక్టర్‌కు చాలా గౌరవం ఉంది. ప్రతీ ఒక్కరు డాక్టర్‌కు ఇచ్చే గౌరవ మర్యాదల్లోనే దాని విలువ మనకు అర్థమవుతోంది వైద్య వృత్తికి ఎంత ప్రాముఖ్యత ఉందో. డాక్టర్ వద్దకు వచ్చే ప్రతీ పేషెంట్ ఆ డాక్టర్‌పై నమ్మకం ఉంచాలి. అప్పుడే చికిత్సకు ఉన్న విలువ తెలుస్తుంది. నమ్మకం లేకపోతే ఎంత నాణ్యమైన సేవలు అందించినా పేషెంట్ కు సంతృప్తి ఉండదు. అని అంటున్నారు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రామగుండం ప్రాంత అధ్యక్షుడు, జనరల్ మాస్టర్ సర్జన్ డాక్టర్ అనిల్‌కుమార్. డాక్టర్స్ డే సందర్భంగా వైద్యం, వైద్యుల ప్రాముఖ్యతను తెలిపేందుకు డాక్టర్ అనిల్‌కుమార్‌తో నవతెలంగాణ ముఖాముఖి నిర్వహించింది.

నవతెలంగాణ: వైద్య పరంగా నివారణ కంటే నిరోధన ఉత్తమం అని ఎందుకు అంటారు ?

డాక్టర్ : ఒకరు ఏదైనా వ్యాధి బారిన పడినప్పుడు చికిత్స చేయించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కంటే ఆ రోగం మనకు సోకకుండా కాపాడుకోవడం చాలా ఉత్తమమైనది. దానిని నిరోధన అంటాం. మనం ఉదయం లేవగానే బ్రష్ చేసుకుంటాం దాని వల్ల దంత సమస్యలు, నోటి దుర్వాసనలు, ఇతర వ్యాధులు దరిచేరకుండా కాపాడుకోవచ్చు. స్నానం చేయడం వల్ల చర్మసమస్యలు, చర్మ కేన్సర్, ఫంగల్ ఇన్‌ఫెక్షనలు రాకుండా కాపాడుకోవచ్చు. ఇలా ముందస్తు చర్యగా మనం పరిశుభ్రత పాటించడం, వ్యాయమం చేయడం, సమతుల ఆహారం, నిర్ణీత భోజన సమయాన్ని పాటించడం లాంటి నిరోధన చర్యలు అవలంభించడం ఉత్తమమైనది.

నవతెలంగాణ: దేశంలో ఎంతమంది ప్రజలకు ఒక డాక్టర్ ఉండాలి ?

డాక్టర్ : భారతదేశంలో ప్రస్తుత డాక్టర్-జనాభా నిష్పత్తి 1:834, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌వో) 2022లో జారీ చేసిన నివేదిక కంటే ఈ శాతం మెరుగైంది. 2014 నుంచి ఎక్కువ వైద్య కళాశాలలు, పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్లతో భారతదేశంలో వైద్యుల సంఖ్య పెరిగింది. జనాభాకు అనుగుణంగా మరింత మెరుగు పడాల్సిఉంది. నాణ్యమైన వైద్య ప్రమాణాలు పెరగడంతో మనుషుల సగటు జీవిత కాలం పెరుగుతోంది. ఒకప్పుడు 50 సంవత్సరాల వరకు మధ్య వయస్సుగా పరిగణిస్తే ఇటీవల జారీ చేసిన ఆరోగ్య సూత్రాల మేరకు మధ్య వయస్సును 60 ఏళ్ల వరకు పరిగణిస్తున్నట్లు పేర్కొన్నారు. నాణ్యమైన వైద్యం అందుబాటులోకి వచ్చినప్పటి నుంచి ప్రజలు ప్రాణాంతక వ్యాధుల బారి నుంచి బయటపడుతున్నారు.

నవతెలంగాణ: ప్రజలు రోగాల బారిన పడకుండా ఎలా కాపాడుకోవచ్చు?

డాక్టర్: తప్పకుండా ఉదయం కనీసం అరగంట వ్యాయమం చేయాలి. దీంతో ఫిజికల్ హెల్త్‌తో పాటు మెంటల్ హెల్త్ బాగుం టుంది. మంచి దేహదారుఢ్యం ఉంటుంది. శరీర బరువు అదుపులో ఉంటుంది. ఎక్సర్‌సైజ్‌తో శరీరంలో పాజిటివ్ హార్మోన్లు విడుదలై ఆరోగ్యంగా ఉండేందుకు దోహదం చేస్తాయి. కేన్సర్లు, డయాబెటిక్ వంటి ప్రమాదకర రోగాలనుంచి కాపాడుకోవచ్చు. ఇప్పుడు చాలా మందిలో విటమిన్- డీ లోపం అతిపెద్ద సమస్యగా మారింది. ప్రతీ ఒక్కరిలో ఈ స్కేలు 20-100 వరకు ఉండాలి. కానీ చాలా మందికి అది 20లోపే ఉంటోంది. దీంతో ఎముకలు పలుచబడి ఇరిగిపోవడం, నిద్రపట్టక పోవడం, కేన్సర్‌కు దారితీసే ప్రమాదం ఉంది. ఆధునిక జీవనంలో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రాకపోవడం, ఆటలు, శారీరక శ్రమ లేకపోవడం, ఎండ, సుర్యరశ్మి ఒంటి మీద పడకపోవడంతో చర్మం వెనుకాల ఉన్న ఫ్యాట్ విటమిన్ డీ ని ఉత్పత్తి చేయడం లేదు. ఫలితంగా అనేక జబ్బులు మనిషి దరిచేరుతున్నాయి.

నవతెలంగాణ : సామాజిక బాధ్యతగా ఐఎంఏ నుంచి ఎలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారు ?

డాక్టర్ : గతంలో ఐఎంఏ ఆధ్వర్యంలో కొన్ని హెల్త్ క్యాంపులు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు చేపట్టాము. కొంతమందికి హెల్త్ కార్డులు ఇచ్చాం వాటిని తిరిగి పునరద్దరించి వాటి సంఖ్యను పెంచాలని భావిస్తున్నాం. గోదావరిఖని లాంటి ప్రాంతంలో ప్రధానంగా యువత స్మోకింగ్, గంజాయి, డ్రగ్స్ బారిన పడుతున్నారు. సినిమా నటులను అనుకరిస్తూ కొన్ని దురాలవాట్లకు లోనవుతూ గొడవలు కేసుల్లో ఇరుక్కుంటున్నారు. ప్రధానంగా ఈ ప్రాంతంలో నిరుద్యోగం, నాణ్యమైన విద్య లేకపోవడం, ఉపాధి అవకాశాలు తక్కువ ఉండడంతో యువత ఏం తోచక పలు వ్యసనాలకు బానిస అవుతున్నారు. జర్నలిస్టులు, పోలీసులు, లాయర్ల సహకారంతో యువత స్ఫూర్తిదాయక బాటలో నడిచేలా విద్యార్థులు, యువతకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని భావిస్తున్నాం. అందరి సహకారంతో సమాజిక బాధ్యతతో ముందుకెళ్తాం.

నవతెలంగాణ : డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు ఏం సందేశం ఇస్తారు.?

డాక్టర్: వైద్యులు అంటే ఈ సమాజంలో ఒక రోల్‌మోడల్. సమాజం వైద్యులకు ఒక ప్రత్యేక సముచిత గుర్తింపు ఇచ్చింది. దానిని కాపాడుకునేందుకు ప్రతీ డాక్టర్ కృషి చేయాలి. వైద్యులు డీసెంట్, డిగ్నిఫైడ్, డిసిప్లేన్‌గా ఉండాలి. చాలా మంది డాక్టర్లను అనుకరించేందుకు ప్రయత్నిస్తారు. మనం ఏ చిన్న తప్పు చేసినా మిగితా వారు అనుకరించే ప్రమాదం ఉంది. సిగరెట్లు, మద్యం ఇతర వ్యసనాలు దూరంగా ఉండాలి. లేకపోతే మిగితా సమాజం డాక్టర్‌ను చూసి అనుకరించే ప్రమాదం ఉంది. క్రమశిక్షణే డాక్టర్ల విజయరహస్యం అని గుర్తించాలి. కొంతమందికి చదువు, సామాజిక అవగాహన లేక దురుసుగా డాక్టర్ల పట్ల దురుసుగా ప్రవర్తించినా వారిని వైద్యం అనే కోణంలో తప్పితే వ్యక్తిగతంగా చూడవద్దు. ఏదైనా వ్యక్తి గతంగా తీసుకుంటే అది వైద్య వృత్తికి, మన ప్రవర్తనపై మచ్చ పడుతుంది. నాతో పనిచేస్తున్న సీనియర్, జూనియర్ ఇతర వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు

పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ముదిరాజ్‌లు

నవతెలంగాణ-పెద్దపల్లి

పెద్దపల్లి పట్టణంలోని పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవ కార్యక్రమంలో ఆదివారం పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పాల్గొని పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముదిరాజ్ సంఘం సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మధుమేహ పరీక్షలు నిర్వహించి రికార్డు సృష్టించిన లయన్స్ క్లబ్



లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చేస్తున్న పరీక్షలు

నవతెలంగాణ-పెద్దపల్లి

లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో 366 రోజులు డయబేటిక్ టెస్టింగ్ క్యాంపు నిర్వహించి చరిత్ర సృష్టించామని క్లబ్ అధ్యక్షుడు లయన్ సాదుల వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం పట్టణంలోని సుభాష్‌నగర్ చౌరస్తాలో 366వ రోజు నిర్వహించిన క్యాంపులో 110 మందికి షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి అధ్యక్షుడు లు లయన్ సాదుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. 1వ జులై 2023 నాడు ప్రారంభించిన ఈ సేవలు నేటితో 366 రోజులు పూర్తి చేసుకుందని అన్నారు. ప్రపంచంలో డయబెటీస్ వ్యాధి వేగంగా విస్తరిస్తుందని, చిన్న పెద్ద అనే వయస్సుతో సంబంధం లేకుండా అన్ని వర్గాల వారికి వస్తుందన్నారు. లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో జూలై 1వ తేదీ నుండి నిరంతరాయంగా ప్రతీ రోజు పరీక్షలు నిర్వహిస్తూ 366 రోజుల్లో పెద్దపల్లి, చుట్టు పక్కల గ్రామాల్లో ఇప్పటివరకు 25,000 పైగా ప్రజలకు ఉచితంగా పరీక్షలు జరిపామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి అధ్యక్షుడు లయన్ సాదుల వెంకటేశ్వర్లు, సెక్రటరీ లయన్ వేల్పుల రమేష్, డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ లయన్ బెల్లంకొండ జయపాల్ రెడ్డి, క్లబ్ డయబెటీస్ క్యాంప్స్ కో ఆర్డినేటర్ లయన్ డాక్టర్ గంప రోహిత్, ఉపాధ్యక్షులు లయన్ మీసాల సత్యనారాయణ, సీనియర్ సభ్యులు లయన్ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలు ప్రారంభం



అథ్లెటిక్స్ పోటీలో పాల్గొన్న విద్యార్థులు

నవతెలంగాణ- మెట్‌పల్లి

జగిత్యాల జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలను ఆదివారం మెట్‌పల్లి అంబేద్కర్ స్టేడియంలో జిల్లా అధ్యక్షుడు వివి మహర్షి ప్రారంభించారు. జిల్లాలోని విద్యార్థుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీసి వారిని క్రీడల్లో రాణించేలా మెలకువలు నేర్పి ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్ది లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతిరోజు వ్యాయామం చేయడం వలన ఆటల్లో రాణిస్తారన్నారు. మారుమూల గ్రామాల క్రీడాకారులను వెలికి తీయాలని ఉద్దేశంతో ఈ క్రీడాలను జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్యరెడ్డి అన్నారు. ఈ క్రీడా పోటీల్లో 260 మంది విద్యార్థులు పాల్గొనగా 50 మీటర్ల, 300 మీటర్లు రన్నింగ్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 100, 400, 600 మీటర్లు రన్నింగ్, లాంగ్ జంప్‌లో విద్యార్థులను ప్రతిభ ఆధారంగా 15 మంది విద్యార్థులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జులై 7న హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బైక్ యేని కొమరయ్య, ఉపాధ్యక్షులు గజల్లి రాందాస్, ఎడ్లపురం అంజయ్య, కార్తీక్, శంకర్ ,క్రీడా ఉపాధ్యాయులు రాజశేఖర్ భవాని ప్రశాంత్ కొమురయ్య శ్రీలత సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ గంగాధర్ పాల్గొన్నారు .

మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ముత్తారం:

ముత్తారం మండలం కేశనపల్లి గ్రామం వద్ద రెండు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సిరవేన అజయ్ కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. ఈ మేరకు పార్థివ దేహాన్ని ముత్తారం యువజన కాంగ్రెస్ నాయకులు సందర్శించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బియ్యని శివకుమార్ ఉన్నారు.

దంతాలను శుభ్రంగా ఉంచుకోవాలి

డాక్టర్ బి.రామ్ మూర్తి, రామ్ డెంటల్ హాస్పిటల్, పెద్దపల్లి



ప్రతి ఒక్కరూ సరైన టూత్ పేస్ట్ ఎంచుకొని రోజు రెండుసార్లు పళ్ళు శుభ్రంగా తోముకోవాలి. టూత్ బ్రష్‌తో 45 డిగ్రీల కోణంలో సున్నితమైన వృత్తాకార కదలికలలో బ్రష్ చేయండి. మీ బ్రషింగ్ 4 నిమిషాల కంటే ఎక్కువసేపు ఉండ కూడదు లేదా మీ ఎనామెల్ దెబ్బతినకూడదు. మృదువైన ముళ్ళతో కూడిన బ్రష్‌ను ఉపయోగించడం గుర్తుంచుకోండి. మీ బ్రష్‌లో చిరిగిన ముళ్ళను చూసినప్పుడు టూత్ బ్రష్‌ను మార్చండి.చాలా మంది ప్రజలు తమ దంతాలను ఫ్లాస్ చేయరు. ఫ్లాస్ అనేది చాలా సన్నని తాడు, మీరు రెండు దంతాల మధ్య చిక్కుకున్న ఆహార కణాలను లేదా ఫలకాన్ని తొలగించడానికి ఉపయోగించవచ్చు. మీరు ఫ్లాస్ చేయకపోతే, దంతాల మధ్య ఆహార నిల్వలు కావిటీలకు దారితీయవచ్చు.ప్రతి భోజనం, స్నాక్స్ తర్వాత కూడా మీ నోటిని బాగా కడగాలి. ఇది మీ దంతాలలో చిక్కుకున్న ఏవైనా ఆహార కణాలను ఫ్లష్ చేయడానికి సహాయపడుతుంది. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ మౌత్ వాష్ ఉపయోగించాల్సిన అవసరం లేదు. దంతవైద్యుడు సలహా ఇచ్చినప్పుడు దీనిని ఉపయోగించవచ్చు.తరచుగా నీరు త్రాగడం వల్ల మీ దంతాలకు హాని కలిగించే బ్యాక్టీరియాను మీరు కడుగుతారు. యాసిడ్ ప్రభావాన్ని తిరస్కరించడానికి మీ భోజనం తర్వాత నీరు తాగాలి.

గవర్నర్‌కు తెలంగాణ సర్పంచ్ సంఘం వినతి

నవతెలంగాణ-ముత్తారం

రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలలో పెండింగ్‌లో ఉన్న బిల్లుల చెల్లించేలా చొరవ తీసుకోవాలని గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ రాజ్ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కలిసి వినతి పత్రం సమర్పించారు. రాష్ట్రంలో 2019-2024 కాలవ్యవధిలో సర్పంచులుగా కొనసాగి రాష్ట్రవ్యాప్తంగా సొంత గ్రామ పంచాయతీ పరిధిలో అప్పటి ప్రభుత్వ సూచనలు, ఆదేశాల మేరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. పెండింగ్ బిల్లులు మొత్తం వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు గవర్నర్‌ను కోరగా, దానికి సాను కూలంగా స్పందించినట్లు తెలిపారు. వినతి అందించిన వారిలో సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహారెడ్డి, సుర్వి యాదయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, సుభాష్, అరుట్ల లక్ష్మీ ప్రసన్న రెడ్డి, గణేష్, రాజేందర్, సముద్రాల రమేష్ తదితరులున్నారు.